22804



రచన: ముళ్ళపూడి వెంకటరమణ సంగీతం: కె.వి.మహదేవన్ కెమెరా: కె.ఎస్.ప్రసాద్

స్పెషల్ ఎఫెక్ట్స్ రవికాంత్ నగాయిచ్ కళ కుదరవల్లి నాగేశ్వరరావు ఎడిటింగ్ కందస్వామి

దర్శకత్వం: **బాపు** నిర్మాత: **పింజల ఆనందరావు**

జూలై 1976

సంపుటి: 14
సంచిక: 6

సచిత్ర మాసపత్రిక

సంస్థాపకులు :
కీ. శే. వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్ :
శ్రీమతి వి. లీలావతి రాఘవయ్య


సహకార సంపాదకుడు : వేమూరి సత్యనారాయణ

విషయసూచిక

నవలానుబంధం

కృష్ణప్రియ — చిట్టారెడ్డి సూర్యకుమారి

శ్రీలక్ష్మి ప్రొడక్షన్స్ వారి 'రాజు వెడలె'లో శోభన్ బాబు వసుధ


అందరిని ఆహ్లాదపరిచే
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్
అల్లుడొచ్చాడు
నిర్మాత
ఎ.వి. సుబ్బారావు
దర్శకత్వం
కె. ప్రత్యగాత్మ
నవయుగ

తొలిమాట

మనస్తత్వ విశ్లేషణం జరుపుతూ రాయబడ్డ కథ 'జ్ఞాపకాల క్రీనీడలు'. చిన్ననాటి జ్ఞాపకాలు రేకెత్తించే భావాలకూ, ఈ నాటి వాస్తవికతకూ పొత్తు కుదరక కొంత సమయం అయోమయావస్థలోపడిన ఒక వయసొచ్చిన ఆడ పిల్ల మనసుకు దర్పణం పట్టిన యీ కథ కన్నడ భాషనుంచి అనువదించబడినది. కథ మంచిదైనపుడు అది ఏ భాషలో 'పుట్టి'నా మా పాఠకులకు అందించేందుకు సంకోచించము. జ్యోతి సంపాదక శాఖ మంచి కథలకు అనువాదాలను ఆహ్వానిస్తుంది.

* * *

పెళ్ళికి ఒప్పుకొనే యువకుడు తారసపడేవరకూ ప్రేమిస్తూనే ఉంటాననంటోంది సెక్షన్ జీలో పనిచేసే ఓ యువతి. తాడిమళ్ల రామకృష్ణ రచించిన యీ కథ 34 పేజీలో ఉంది.

* * *

మధ్యతరగతి ఆర్థిక పరిస్థితులు రోజురోజుకీ క్లిష్టతరమైపోతున్న ఇప్పటి రోజుల్లో ఇంటికొచ్చి చుట్టం 'దెయ్యం'లా అనిపించే సందర్భాలూ ఉంటాయి. అయితే అనుకోకుండా వచ్చి ఇంటి యజమానులకు మేలు చేసిపోయే చుట్టం దేవుళ్ళూ వున్నారట! చూ॥ పే॥

* * *

మహాకవి శ్రీశ్రీ రచనలు వచ్చే సంచికనుండీ చదవగలరు.

వె. [illegible]

మహాకవి

శ్రీశ్రీ

రచనల ప్రత్యేక శీర్షిక

నవరసాల శ్రీశ్రీ

వచ్చే సంచికనుంచే!

ప్రముఖ రచయిత

కాళీపట్నం రామారావుతో

ఇంటర్వ్యూ

వచ్చే సంచికలో చదవండి.

REGD·169505 ESTD:1948

త్రివేణి

వక్కపొడి

గంగ, యమున, సరస్వతుల సంగమం

త్రివేణి

రుచి, సువాసన, పరిమళాల సమ్మేళనం

త్రివేణి వక్కపొడి



PhONE: 270

TRIVENI NUT POWDER MFG.CO.


·CIRCLEPET,

MACHILIPATNAM (A.P.)

Mg. PARTNER: DESU VENKATA SUBBA RAO



యస్.ఎ. మూవీస్
కొల్లేటికాపురం
కలర్
దర్శకత్వం తిలక్
నిర్మాతలు:
గుమ్మడి శ్రీమన్నారాయణ, కొల్లిపర కృష్ణారావు



సాధారణంగా నేను ఊహిస్తూండే స్వాప్నిక జగత్తులో (యుటోపియా లాటి దనుకోండి) బేరాలూ, సారాలూ ఉండవు. ఇంచక్కా అంతా ఫిక్సెడ్ రేట్లే (నిఝంగా ఫిక్సెడ్ రేట్లు, బోర్డులో మాత్రమే కాదు). 'బోర్డులో మాత్రమే' అని ఎందుకంటున్నానంటే, చాలాచోట్ల 'ఫిక్సెడ్ రేట్' అని బోర్డు వుంటుంది. మనం అది నమ్మేసి వస్తువు కొనుక్కొచ్చేసింతర్వాత, మన యింటి పక్కాయన అదే కొట్లో, అదే వస్తువు సగం రేటులో కొనేసి మన ప్రాణం తీయిస్తాడు—ఇంట్లో వాళ్ళచేత.

అలా అని మనమే కొట్లో "ఇంకా తక్కువ ధర కిస్తావా?" అని అడిగితే, "బేరాలుండవండీ ఇక్కడ!" అంటాడు ముక్కు గుద్దినట్లు ('ఈ మాత్రం తెలీదా' అనే వెటకారం ధ్వనిస్తుందికూడా). ఈ టాకీవాళ్ళే నయం. కొంతమంది మూకీ వాళ్ళు 'ఆఁ వీడికి చెప్పేదేమిటన్నట్లు' 'ఫిక్సెడ్ రేట్' - అన్న బోర్డుకేసి చెయ్యి చూపించి, కనుబొమ్మ లెగరేసి వూరుకొంటారు. మనం ఏం చెయ్యాలో తోచక, "ఆ బోర్డుదేముంది లెండి, బోర్డు దారి బోర్డుదే, బేరం దారి బేరందే" అని ఓ వెర్రినవ్వు నవ్వేస్తాం.

అసలు వాళ్ళు బేరం చెప్పడమే గమ్మత్తుగా వుంటుంది. ఓ రెండు అరటి పళ్ళు తినిపోదామని, బండివాడి దగ్గరకి వెళ్ళి అడిగితే వాడు డజన్ ఖరీదు చెప్తాడు— అదీ హిందీలో. దాన్ని హిందీలోంచి తెలుగులోకి తర్జుమాచేసి (నాకసలే ఢేఢ్‌కీ, ఢాఈకీ మా చెడ్డ కన్‌ఫ్యూజన్) దాన్ని పన్నెండుచేత భాగించి, రెండుచేత హెచ్చవేసి లెక్కచేసే లోపల, అప్పటికే బండివాడు "కిత్‌నా దేనా సాబ్?" అంటూనే కత్తి పళ్ళమీద పెట్టి (మన పీకమీద పెట్టినట్టే అనిపిస్తుంది) అడుగుతూంటాడు. మనం తబ్బిబ్బుపడి, లెక్కతప్పి, ఏదో రేటుకి(శ్రీ420లో రాజకపూర్లా) 'ఇస్తావా?' అంటాం; వాడు తక్షణం పళ్ళిచ్చేస్తాడు. అవి తింటూ, తీరిగ్గా లెక్కేసి చూసుకొంటే వాడు చెప్పినదానికంటె ఎక్కువరేటుపెట్టి కొన్నట్టు తేలి, అరటిపండుకూడా సయించదు.

బేరం ఆడ్డంకూడా నికార్సైన కళే. అవతలవాడు బేరం చెప్పగానే ఇవతలి వాళ్ళు రెండో ఎక్కం వచ్చినవాళ్ళైతే సగానికీ, మూడో ఎక్కం వచ్చినవాళ్ళయితే మూడోవంతు రేటుకీ అడుగుతారు. ఈ ఫార్ములాకూడా చేతకానివాళ్ళ చేతిలో పనిచెయ్యదు. మా ఫ్రెండొకడు చెప్పాలి



వాడు 16 రూ చెబితే, సరిగ్గా 8 రూల కడిగేడు; వా'డొక' చెప్పు చేతికిచ్చి పొమ్మన్నాడు. ఆడవాళ్ళే ఈ విషయంలో నయం. "మా ఆడపడుచు ఆ రేటుకేగా కొన్నదీ" అంటూ డబాయిస్తారు. కాని ఇటువంటి వాళ్ళు కాస్త గట్టిచర్మం మనుషులయ్యుండాలి, "ఆఁ కొన్నావులేమ్మా" అని కొట్టువాడు విదిలించేస్తున్నా వీళ్ళు బేరం సాగిస్తూనే వుండాలి.

నాకు మా ఆవిడతో షాపింగ్ కెళ్ళడం మహా భయం. పక్కనుంచి "ఇంకా తక్కువ కడగండీ, బేరం చెయ్యకపోతే వాడు టోపీ వేసేస్తాడు" అంటూ సతాయిస్తూంటుంది. నాది గట్టిచర్మం కాకపోవడం వల్ల వాడేమైనా అని పోతాడేమో నన్న భయంచేత, "మీరు ధర ఏమైనా తగ్గేందుకు అవకాశమేదైనా ఉన్నదేమో పరిశీలిస్తే మంచిదేమో" నన్న సలహా వాడి కంద జేస్తాను—వాడు దాన్ని మామూలు ధోరణి లోనే రిసీవ్ చేసుకొంటాడు.

బేరం చేసేవాళ్ళు మతిమరుపు మనుష లయ్యుండకూడదు, ఓసారి మా అక్కయ్య పాతపేపర్లు కొనేవాడితో బేరమాడుతూ "వీశెలాగయ్యా?" అంది; వాడు "రూపాయి పావలా" అంటే "అంత ఎక్కువేమిటయ్యా కాస్త తగ్గించు" అంది.

రిక్షావాళ్ళతోటీ, ఆటోవాళ్ళతోటీ బేరం సరేసరి! వాళ్ళు చేరవలసిన చోటుకి సరిగ్గా రెండు ఫర్లాంగుల ముందు లెక్కెట్టుకొని అక్కణ్నుంచి సణుగుడు మొదలెడతారు. ఒకటిన్నర ఫర్లాంగు దూరంలో కోపం, ఫర్లాంగు దూరంలో బెదిరింపు, దిగేచోట కొచ్చేసరికి బేరమాడిన దానికి ఒకటిన్నర రెట్లు గుంజుకు పోతాడు.

బేరమాడ్డం జీవితంలో నిత్యావసరమై పోయింది. కూరగాయల దగ్గర్నుంచీ కట్నాలదాకా బేరం లేని చోటు లేదు. బేరమాడేటప్పుడు అబద్ధాలాడడానికి వెను దీయకూడదు. "అదేమిటోయ్! నిన్న నేగా అయిదురూపాయలు తక్కువకితీసుకొందీ" (బట్టలు గిన్నెల విషయంలో) "కొత్త వాళ్ళకి చెప్తున్నట్లు, చెప్తున్నావే! మాదీ వూరే", "వచ్చేటప్పుడు ముప్పావలాకేగా వచ్చిందీ" (రిక్షావాళ్ళతో) లాటి అబద్ధాలు విరివిగా, ఇతోధికంగా ఆడాలి. అప్పుడే "పూజకొద్దీ పురుషుడు ..." అన్నట్లు "బేరంకొద్దీ లాభం."


అసలు 'బేరసారాలు' అన్నమాట ఎలా వచ్చిందో! బేరమాడే కెపాసిటీని బట్టి మనిషి సారం తెలిసిపోతుందనా? — కావచ్చు ... అందుకనే పెళ్ళి చూపుల టైములో అమ్మాయిని "వంటొచ్చా? తినడం వచ్చా?....." లాటి ప్రశ్న లడిగేటప్పుడు, అబ్బాయినికూడా "బేరాలాడ్డం వచ్చా? ఎంత మార్జినల్‌లో కొనగలవ్? లాటి వైవా (ఓరల్‌గా ప్రశ్నలు) వేసి, ప్రాక్టికల్‌గా ఏ కొత్తిమీరి అమ్మినో పిలిచి పది పైసలకు ఎన్ని కొత్తిమీర రెబ్బలు తీసుకు రాగలవో చూద్దాం" లాటి పరీక్షలుపెట్టాలి, లేకపోతే ఎంత ప్రొఫెసర్ అయి, ఎంత



జీతం తెస్తే మాత్రం ఏం లాభం?—బేర మాడ్డం రాకపోయాక!


హైద్రాబాద్‌లో వున్నవాళ్ళకి ఇంకొక 'ఏడెడ్ (ఎట్రాక్షన్‌లా) ట్రబుల్' ఆంధ్ర ప్రాంతంనుండి బంధువులు వచ్చి హైదరాబాదుసే కొనేసి పట్టుకుపోయేట్లు వచ్చి మన్ని బజారుకు రమ్మని పీక్కుతింటారు. వాడిచేత దుకాణమంతా తిరగేయించి, బోర్లేయించి "నాకా దిక్కుమాలిన హిందీవచ్చి చావదుకాని, ఆ పచ్చచీర పాతిక రూపాయల కిస్తాడేమో అడుగు" అంటారు! ఆ రేటు చెప్తే కొట్టువాడు తంతాడేమోనని మన భయం. చివరికి చెప్పుల్లో కాళ్ళుపెట్టుకొని, కొట్టు బయటనుంచోని ఆ మాట అనేసి పరిగెత్తుకొని వచ్చేయడం శ్రేయస్కరం.

అసలు ఈ దుకాణం వాళ్ళనే అనాలి. వాళ్ళే రోడ్డుమీద వెళ్తుంటే, లాక్కుపోయి వద్దు మొర్రో అంటూంటే చూపించి, రేటు అడగమని ప్రోత్సహిస్తారు. వాడు చెప్పిన రేటుకి అంత తక్కువగా మనం అడిగితే బావుండదేమోనని సంశయిస్తూంటే," పూఛియేసాబ్! పూఛ్‌నా జుర్మ్ హైక్యా?" అంటూ మభ్యపెడ్తారు. అదిగిందాకా వుండి, "ఎప్పుడైనా బట్టలు కొన్నారా? ఎవళ్ళైనా పెడితే పుచ్చుకోవడమేనా?" అంటారు.—ఇదీ వరస! ★



పై కార్టూనుకు మా వ్యాఖ్య: తన పత్రిక నెవరో కాపీ కొడుతున్నారని ఒహా డే గోల పెట్టేస్తున్నాడు పాపం!! —సం.

పండిట్ నెహ్రూ 12వ వర్ధంతి (మే 27) సందర్భంగా ఆయన సమాధిపై పుష్పగుచ్ఛా న్నుంచుతున్న భారత ప్రధాని ఇందిరాగాంధీ.



సామెతల కథలు

యామిజాల పద్మనాభస్వామి

ముగ్గుర్ని కూర్చాడు

ఒక కుటుంబంలోగాని, ఒక సంఘములో గాని విచిత్రవ్యక్తులు కొందరుంటారు. ఎందుకుంటారు? అనే ప్రశ్న వెయ్యడానికి అవకాశం ఉండదు. ఆ విధంగా ఉండడానికి మనం ఒప్పుకోవలసిందే. ఒక కుటుంబాన్ని తీసుకుందాం. ఒకడు మంచి చురుకైనవాడుంటాడు. మరొకడు పరమానందయ్య శిష్యుడులా గుంటాడు. వేరొకడు మధ్య రకంగా ఉంటాడు, వినయ విధేయతలు కలవాడొకడైతే, క్రిందనుంటే పంటా, మీదనుంటే వానలూ ఉండని వాడొకడుంటాడు. అలాగే చదువు సందెలు గలవాడొకడైతే నిద్దురమొగం వాడొకడు. ఒకడు అర్భకుడైతే ఇంకొకడు తిండికి పోతరాజు, పనికి తిమ్మరాజు అవుతూ ఉంటాడు. దీనినే ఇంకొక విధంగా చెప్పవచ్చు. చెప్పవచ్చేమిటి చెప్తూ ఉండడం కద్దు. 'తిండికి తిమ్మరాజు, పనికి పోతరాజు' అని ముఖే ముఖే సరస్వతిగా ఈలాటివి అవతరిస్తూ ఉంటాయి. వాటిని మనం ఒప్పుకోవలసిందే. సమాజములో కలసి తిరుగుతూ జీవించేవాళ్ళం కనక సమాజాన్ని ధిక్కరించి ఒంటిపులిరాకసిలాగా బ్రతకలేము. చూడండి ఉదాహరణకి—


'రాముడికి సీత ఏమవుతుంది?'— అని ఎవడో ఒక 'ప్రబుద్ధుడు' రామాయణమంతా శ్రద్ధగా విని చివరి రోజున వచ్చి భార్యను 'అడిగాడట!' మీకు నేనేమవుతానో రాముడికి సీతా అలాగే అవుతుంది. అని ఆ యిల్లాలు (ఉత్తమ యిల్లాలు కనుక) వ్యంగ్యంగా జవాబిచ్చిందట!— 'నువ్వు నాకేమవుతావు' అని అడిగాడట ఆ బుద్ధిమంతుడు. ఆ ప్రశ్నకి ఆ యిల్లాలు చిరునవ్వుతో 'భార్యనవుతాను' అని సన్నగా అన్నదట! అలాగా? అని వెకిలిగా నోరు విప్పి వింతగా ఆమెను చూస్తూ అన్నాడట ఆ వెర్రి మగడు. ఈలాటి దద్దమ్మ మొగుడు ఉంటాడు. మరి సంఘము కదా! అన్ని రకాల వ్యక్తులూ ఉంటారు సంఘమన్నాక. ఒక పళ్ళతోటలోకి వెళ్ళామంటే అక్కడ కాలకూటం లాంటి పళ్ళూ ఉంటాయి. కొత్త చింతపండువంటివీ అమృతానికి అన్నదమ్ములలాంటివీ ..ఇలా ఉంటాయి ... ఆలాగే సంఘజీవులున్నూ. పశువుల

మందలో చూడండీ. ముందుకి వెళ్ళితే బుసకొట్టి అంతలేసి కళ్ళతో చూస్తూ కొమ్ములొడ్డి కరవడానికి వస్తాయి కొన్ని పశువులు. వెనుకకు వెళ్లితే రెండు కాళ్లూ మీదికెత్తి ఫెడేల్న తన్నేవి కొన్ని ఉంటాయి. కొన్ని గోముగా దగ్గరగా వచ్చి మోరమీదికెత్తి నిల్చుంటాయిగోకమని....

పైన చెప్పిన 'దద్దమ్మ' మొగుణ్ణి చూసి అతని గడసరి పెళ్లాం 'వేలుమీద గోరు మొల్చింది వెర్రి మొగుడా వేరుండు' అన్నాదట!....అలాగా! అని పెరటి పంచలో వేరే పొయ్యి పెట్టుకొని వంట చేసుకోడం ఆరంభించాడట ఆ నంగిరి మగడు. 'ప్రారబ్ధం' అంటే ఈలాగే ఉంటుంది. ఇంతకీ రాముడికి సీత ఏమవుతుంది? అనే ప్రశ్న ఎక్కడ పుట్టిందంటారు? మన తెలుగుదేశంలోనే. దీనికి సమాధానాలు టిబెట్టు, సయాం, భూటాన్, ఖోటాన్ వగైరా దేశాలలో ఉన్న రామాయణాలలో ఉన్నాయి. ఎవడో తెలివి తక్కువ మగడి ప్రశ్నకి యిలా వ్యాసం కోతికొమ్మమీంచి కొమ్మకి దాట్లు వేసినట్టు వెళుతూంది. ఇక మన కథలోకి వద్దాం. కుటుంబములోగాని, సమాజములోగాని విచిత్రవ్యక్తులు ఉంటారనేది సారం....

ఒక కుటుంబములో ఒక మగపిల్లవాడు ఉన్నాడు. అదొక పల్లెటూరు. వాళ్లు బాగా సరుకూ సప్పరా ఆస్తీ పాస్తీ, గొడ్డు గోదా, గాదె, బోదె ఉన్నవాళ్ళు. అలాటి కుటుంబానికి ఆ పిల్లవాడు ఒక్కడే వారసుడు. వాడికి పెళ్ళి యీడు వచ్చింది. ధనవంతులు కనక పిల్లకోసం వాళ్ళు వెళ్ళడం నామోషీ. ఆడపిల్లవారు పెళ్లికొడుకు కోసం తిరగడం ఆనవాయితీ.

ఒకనాడు ఒక పల్లెటూరునుంచి వీరింటికి పురోహితుడువచ్చాడు, పెళ్లికొడుకుని చూశాడు. ఆయన ఆడపిల్లవారి తరఫున వచ్చినవాడు. పెళ్లి మాటలు అయాయి. పెళ్లి నిశ్చయించుకున్నారు. పురోహితుడు వెళ్లి పిల్లగలవాళ్ళతో చెప్పాడు, మంచి



నవ్వుతున్న పై ఫొటోలోని వ్యక్తి, జ్యోతి పాఠకులనూ, మరెన్నో ఇతర పత్రికల పాఠకులకూ నవ్వుల నందించే కార్టూనిస్ట్ జయదేవ్. ఎస్. జయదేవ్ బాబుగా మద్రాసులోని సర్ త్యాగరాయకాలేజీలో జూవాలజీ లెక్చరరుగా పనిచేస్తున్న యీ కార్టూనిస్టు- లెక్చరర్ ఇప్పుడు డాక్టరు పదాన్ని తన పేరుకు జోడించుకున్నాడు. జూవాలజీలో పి. హెచ్. డి. పొంది డాక్టర్ ఎస్. జయదేవ్ బాబుగా మారిన సందర్భంలో జ్యోతి తన శుభాకాంక్షల నందిస్తోంది నవ్వించే జయదేవ్ కు.

కుటుంబం. సత్రంలాంటి కొంప గాదె, బోదె. గేదె ఉన్నవాళ్ళు. పెళ్లికొడుకు కూడా బాగానే ఉంటాడు. నగ, నట్రా బాగానే పెడతారు—అని. అంతా సంతోషించారు. పిల్లకి కన్నెచెరవిడుతుందని.

ఆచారం ప్రకారం మగపెళ్లివారు తరలివచ్చి ఆడపెళ్లివారి ఊరి వెలుపలి చింతతోటలో దిగారు. ఆ వూరి పేరు 'చింతలపాలెం'. పెళ్లికూతుర్ని సవారీలో కూర్చుండబెట్టి మేళతాళాలతో ఆడపిల్ల వారు తోట సంబరానికి సందడిగా వచ్చారు. పెళ్లికొడుకూ, పెళ్లికూతురూ చెట్టుకింద కంబళీ మీద కూర్చున్నారు. నలుగురూ చూసి మెచ్చుకున్నారు చిలకా గోరింకల్లా ఉన్నారే అని.

అలా ఉండగా పెళ్లికూతురు ఇటూ

అటూ చూసి 'తింతా తెత్లూ తూతాయి'—అని వింత నవ్వుతో అన్నది. అది విని పెళ్ళికొడుకు "తూతూ తాతీ తాలం వస్తే తూయవా?" అని అన్నాడు. ప్రక్కనే తోట సంబరం నడపడానికి కూర్చున్న పురోహితుడు 'దొందుకి దొందే' అని అన్నాడు. పెళ్లివారిలో ఉన్న ఒక ఆసామీ యీ సరస ప్రసంగం విని.

'ముగ్గుర్ని కూర్చాడురా ముండ దేవుడూ'—అనగా అందరూ పక్కున నవ్వారు.

దీనిని కాస్త వివరించాలి. పెళ్లి కూతురికి చ, ట, వ, అనే అక్షరాలు పలకని ముద్దనోరు. పెళ్లికొడుక్కి చ. వ, క— అనే అక్షరాలు పలకని ముద్దునోరు. పెళ్లి మాటలు కోసం వచ్చి నిశ్చయించుకుని వెళ్లి వచ్చిన పురోహితుడికి ర, డ— అనే అక్షరాలు పలకవు. ఆలాటి 'యం బ్రహ్మ' పురోహితుడు. యీలాటి ముద్ద నోరు వాళ్ళని ముగ్గుర్ని కూర్చాడురా ఆ ముండదేవుడూ అని ఒకడు ఆక్షేపణగానో, పరాచికంగానో అన్నాడు.

'చింతా చెట్లూ పూచాయీ—అని పెళ్లి కూతురి మాట.'

'పూచీ కాచీ కాలం వస్తే పుయ్యవా?' అని పెళ్లికొడుకు మాట.

'రొండుకి రొందే'—అంటే ఇద్దరికి యిద్దరూ సరిపోయారు. అని హేళనగా అని తన నోటి లొసుగు బయట పెట్టుకున్నాడు పురోహితుడు.

యీలాటి విచిత్ర వ్యక్తుల కలయిక వల్ల అవతరించింది యీ సామెత.

యీ సామెతకి ఒక పురాణకథతో


సంబంధం ఉంది. దానిని సంగ్రహంగా యిస్తున్నాను.

ఒకప్పుడు ముని శ్రేష్ఠుడైన అగస్త్యుడూ, అతని భార్య లోపాముద్ర కాశిని వదిలి 'దక్షిణకాశి' అని ప్రసిద్ధ మైన దక్షారామములో నివశిస్తున్నారు. అలా ఉండగా వ్యాసుడు అక్కడికి వచ్చాడు. అగస్త్యుడు వ్యాసుణ్ణి పలకరించి 'కాశి నుంచి యిలా వచ్చావు ఏమి కారణం?' అని అడిగాడు. 'ఏమి చెప్పేది? నాకూ, నా శిష్యులకూ కాశిలో ఏడు రోజులు భిక్ష దొరకలేదు. దానితో నాకు కోపం వచ్చి కాశిని శపించబోయాను. అంతలో ఏభై యేళ్ళ ముత్తైదువ ఎదురుగా వచ్చి శపిం చకు. మాయింటికి రా నీ శిష్యులతో సహా. భోజనం ఏర్పాటు చేస్తాను'—అని అన్నాది. అందరం భోజనానికి వెళ్లాము. నా జన్మలో అంతవరకు ఆలాటి దివ్యాన్న సంతర్పణ ఎరగను. అందరం తృప్తిగా విందుకుడిచి విశ్రాంతిగా కూర్చు న్నాము.

అంతలో విశ్వనాధుడు గౌరీదేవితో వచ్చి 'నీచుడా! నానివాసమయిన కాశిని ఆకలి కోపముతో శపిస్తావా? ఇక్కడ. నువ్వు ఉండడానికి యోగ్యుడవుకావు. వెంటనే నానివాసం వదలిపో!' అని గద్దిం చాడు. అప్పుడు గౌరీదేవి కనికరించి 'అయ్యా! విచారించకు. దక్షారామానికి వెళ్ళు. అక్కడ కాశిలో ఉన్నట్టే నీ ఉనికి ప్రశాంతంగా సాగుతుంది. అని వరమిచ్చి నట్టు ఓదార్పుగా పలికింది-'ఇంకేముంది! ఇలా శిష్యులతో కొన్ని ప్రయాణాలు చేసి యిక్కటికి చేరాను' అన్నాడు వ్యాసుడు. యీ ముగ్గురూ కలియడం ఒక పద్య ములో చెప్తూ మన కవి సార్వభౌముడు పై సామెతకు ఛందో గౌరవం కలిగిం చాడు. ఆ పద్యం శ్రీభీమేశ్వరపురాణం— మూడవ ఆశ్వాసములో ఆరవసంఖ్యగలది.

'జగతీ మౌళివతంస భూషణము
  విశ్వఖ్యాతముం గాశికా
నగరంబుం బెడబాసి నీకును, జగ
  న్మాన్యైక చారిత్రయీ
చిగురుంబోడికి, నాకునుం గటకటా!
  చేడ్పాటు వాటిల్లె- ఈ
ముగురిం గూర్చిన ముండ దైవమునకున్
  మోమోట లేదో సుమీ!...'

ఈలాగే మన సామెతలు మహా కవుల చేతులలో కావ్య గౌరవం పొందినవి చాలా ఉన్నాయి. పై నెలలో మరి కొన్ని. ★



సీరియల్



ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి

"కోటీశ్వరుల బిడ్డలు మంచి అలవాట్లకు దూరంగా వుండనవసరంలేదు. రేపట్నుంచీ నువ్వూ నాతో మార్నింగ్ వాక్‌కు రా ఉమా."

"డాడీ!" గారాలుపోతూ మెలికలు తిరిగింది ఉమ.

"అంత ప్రొద్దున్నే నేను లేవలేను."

"ఏదో అంటారులేమ్మా మీ డాడీ. నువ్వెందుకు బంగారంలాంటి నిద్ర పాడు చేసుకోవాలి?" మీనాక్షి మద్దతుగా పలికింది. "మీతో తర్కిస్తూ కూర్చుంటే అయినట్టే నాకూ." కొండంత బరువు నెత్తిన వున్నట్లుగా లేచింది. వెళ్తూ వెళ్తూ మరో ఘాటైన హెచ్చరిక విసిరింది. "తెలిసిందిగా సుందరీ? పార్టీ టైముకు గైర్ హాజర్ పనికి రాదు. చక్కగా తయారుకా, లేటెస్ట్ మోడల్ మాక్సీ కొన్నాను నీకు. నీ గదిలో టేబుల్‌మీదున్నది? పార్టీలో అదే ధరించాలి."

"ఊఁ."

జరిగిన కథ :

శివరావు సౌమ్యుడు. పై మెరుగులకు కాక వ్యక్తిత్వాలకు విలువనిచ్చే వ్యక్తి. ఆయన భార్య మీనాక్షి అందుకు పూర్తిగా వ్యతిరేకం. వారికున్న ఇద్దరాడ పిల్లలలో పెద్దది ఉమ. గుణాలకు తల్లి పోలిక. తండ్రి గుణాలకు వారసురాలు సుందరి. ఆర్థిక చిక్కులలో ఉన్న గాయక కళాకారుడు సత్యమూర్తికి సాయం చేద్దామనుకున్న సుందరిని కసిరి కొట్టింది మీనాక్షి. మీనాక్షి అభ్యంతరం పెట్టినా సత్యమూర్తికి తన పర్సనల్ అసిస్టెంట్‌గా ఉద్యోగం ఇచ్చాడు శివరావు. సత్యమూర్తి తల్లికి ఆపరేషన్ కోసం పెద్ద మొత్తం సాయం చేశాడు శివరావు. సత్యమూర్తికి చక్కని బంగళా, ఫోనూ ఏర్పాటు చేశాడు. మీనాక్షికి ఇదేమీ నచ్చడం లేదు.

"ఏం, మీకు మళ్ళీ చెప్పక్కర్లేదు." భర్తను కూడా హెచ్చరించింది. "కాస్త పది పదిహేనుమంది ఆఫీస్ వాళ్ళను ఇంటికి తగలడమనండి. పార్టీ ఏర్పాట్లు చూడ టానికి. నేనందరికీ ఫోనులు చేసుకోవాలి."

"ఆదివారం కూడా వాళ్ళని ఇంటివద్ద వుండనీకుండా యింటికి అరవచాకిరీ చేయమని పిలవడం బాగుండదు మీనా! ఎన్నిసార్లని నీకీ విషయం చెప్పడం?"

"ఔను. ఎందుకు బాగుంటుందీ? వాళ్ళకు యిళ్ళూ, ఫోన్‌లూ, పొలాలూ దానధర్మాలివ్వడం వంటికే బాగుంటుంది! వాళ్ళ బాబుల సొమ్మా? మీకు మొఖమాట మైతే నేనే చెప్పి రప్పించుకుంటాను లెండి!"

విసవిసా నడచిపోతూన్న తల్లి దెస నిస్సహాయంగా చూస్తూన్న సుందరి

మదిలో అప్రయత్నంగా సత్యమూర్తీ, భద్రమ్మలు మెదిలారు.

'అతి సామాన్యమైన గృహమూ, జీవితమూ. కానీ అక్కడ ఎంత శాంతి! మరెంత హాయి! నేను అలాంటి యింట్లో ఎందుకు పుట్టలేదు? ఏదో పాపం చేసి వుంటాను.'

నిర్దిష్టంగా తనకే గ్రాహ్యంకాని ఎన్నో భావాలు అల్లిబిల్లిగా ఆటలాడసాగాయి సుందరి ఎదలో.

శివరావు ఏదో దీర్ఘాలోచనలో మునిగిపోయాడు.

ఉమ ఎందుకో మాలిపై అతి కోపం ప్రదర్శిస్తున్నది.

మెల్లగా అక్కడినుండి కదిలింది సుందరి తన గదిలోనికి.

మీనాక్షి ఎవరెవరికో అవిరామంగా ఫోన్స్ చేస్తూన్నది; మరోవంక నౌఖర్లపై అజమాయిషీ చేస్తూ హైరాన పడిపోతున్నది.

'పార్టీ మొదలయ్యేవరకూ ఈ అట్టహాసం, గందరగోళం యిలా వుండేవే. అటు పిమ్మట పార్టీలో ఆర్భాటం అర్ధరాత్రివరకూ!'

తలచుకొన్నకొలదీ సుందరికి ఆ వాతావరణంపై విసుగుపుడ్తూన్నది. చల్లని షవర్ క్రింద నిలబడినా ఆమె మెదడు వేడెక్కిపోతూన్నది.

'ఈ వాతావరణంనుండి కొంతసేపైనా పారిపోవాలి. బయట ఎక్కడైనా ప్రశాంతంగా గడిపిరావాలి .కానీ....ఇప్పుడు బయటికి వెళ్ళటానికి మమ్మీ ఛస్తే పర్మిషన్ ఇవ్వదు. ఎలాగా?'

స్నానం ముగించి వచ్చి డ్రెస్సింగ్ టేబుల్‌వద్ద అలంకారంలో నిమగ్నమైన సుందరికి ఆనాడు సత్యమూర్తి యింట జరిగిన సంఘటన జ్ఞప్తికి వచ్చినది.

'కుంకుమ ధరిస్తే చాలా బాగున్నానన్నది భద్రమ్మగారు. పైకి చెప్పకపోయినా సత్యమూర్తి కనులలో కూడ ఆరాధనాభావం మెరసింది—నాకు బాగా గుర్తు....రోజూ అలాగుంటే?'

డ్రెస్సింగ్ టేబుల్‌లో అన్ని అరలూ కెలికిపారేసింది విసుగ్గా. ముఖాలంకారానికి, కేశాలంకారానికీ పనికివచ్చే పలురకాల ద్రవాలూ, లేహ్యాలూ వున్నాయికానీ, ఆ ఒక్క గదిలోనే కాదు—బహుశః ఆ యింటి మొత్తంలోనే 'కుంకుమ' అనబడే పదార్థం వుండివుండదు!


లిప్‌స్టిక్‌నే కుంకుమగా ఉపయోగించి తిలకంగా దిద్దుకున్నది.

'నిజంగానే చాలా శోభగా వున్నది కదూ ఈ బొట్టు ముఖానికి!' తనను తనే అభినందించుకొంటూ ఆరాధనగా చూచుకున్నది.

'ఇటువంటి వస్తువులన్నీ కొనుక్కోవాలి.' నిర్ణయించుకున్నది.

"సుందరీ!" మీనాక్షి పిలుపు విన్పించింది.

"కమింగ్ మమ్మీ."



తనను నఖశిఖపర్యంతం తీక్షణంగా పరీక్షిస్తూన్న తల్లిని చూచి, తన తప్పిద మేమిటో అర్థంకాక భయంతో ఒదిగి నిలబడింది సుందరి.

ఉరుము ఉరమనే ఉరిమింది. "ముసలిదానిలాగా ఏమిటి అష్టవంకర్లు తిరిగి నిలబడ్డావ్? తిన్నగా నిలబడాలని తెలియదూ?"

సుందరి పాదాలలో సన్నగా వణకు ప్రారంభమై శరీరమంతా వ్యాపించింది. ఫలితంగా ఆమె నిలబడిన తీరు మరింత వంకరగా కన్పట్టింది మీనాక్షికి.

శివమెత్తిపోయింది మీనాక్షి. "ఈమధ్య నిన్నేదో శని పట్టినట్లున్నదే?" సుందరి ముఖాన్నే తీవ్రంగా క్రోధంగా చూస్తూన్నది.

"నేను. .ఏం చేశాను మమ్మీ?" సుందరి పెదవులు అదురుతున్నాయి. మేను కంపించుతూన్నది.

"ఏం, అమ్మవారిలా తయారయ్యావ్? ఇలాంటి పిచ్చి సరదాలు పుట్టుకొస్తు న్నాయేం?" మాటలు పూర్తికానేలేదు. ఒక్క ఉదుటున కూర్చున్న తావునుండి లేవడమూ, సుందరి ఫాలభాగాన వున్న తిలకాన్ని అరచేతితో చెరిపివేయడమూ జరిగి పోయింది.

నిర్ఘాంతపోయి నిలచిపోయింది సుందరి తల్లిని వెఱ్ఱిచూపులు చూస్తూ.

ఏనాడూ నుదుట కుంకుమరేఖ దిద్దుకొనకపోయినా, ఆ ప్రాముఖ్యత ఏమిటో ఎరుగకున్నా, భద్రమ్మ అర్థింపు ప్రకారం భగవానుని పూజాకుంకుమ నుదుట ధరించిన క్షణం ఆ కుంకుమ విలువ ఏమిటో, భారత స్త్రీకి ఆ కుంకుమ శోభ ఎంత పూజ్య నీయమో దానంతట అదే గ్రాహ్యమైంది. అంతేకాదు—అనునిత్యం అలా హైందవ

లక్షణాలతో కళకళలాడవలెననే అభిలాషకు కూడ అంకురార్పణ జరిగినది.

అతి పవిత్రమైన ఆ అభిలాష అంత మోటుగా గౌరవింపబడటంతో సుందరి సున్నితమైన మనసు ఘోరంగా దెబ్బతిన్నది.

తానెంతో అభిమానించే సత్యమూర్తి గృహాన తాను ప్రప్రథమంగా అడుగిడిన నాటి సన్నివేశం ఒక అపురూప విషయంగా లలితమైన ముద్రవేసినది ఆ సరళ హృదయంలో. తన మనసుకే విపులతలేని ఎన్నో సుందర మధుర భావాలు ఆ ముద్ర చుట్టూ లలితలలితంగా అల్లుకొంటూన్న తరుణంలో ఈ అపశకునమా?

"అప్పలమ్మల్లాగా తయారవ్వడం మన స్టేటస్‌కే భంగం. గుర్తుంచుకో. ఏ మోడల్ దుస్తులైనా, ఏ క్రొత్తరకం అలంకరణ అయినా వూరంతకీ ముందుగా మన యింట్లో మనతో ప్రారంభమవ్వాలి కానీ, అమ్మమ్మ వేషాలు మనకక్కర్లేదు."

నిగ్రహించుకోలేని దుఃఖంతో తన గదిని జేరిన సుందరిలో మెల్లగా శోకం స్థానే క్రోధం, ఆ వెన్నంటి పట్టుదలా స్థానం చేసుకోసాగాయి.

"మమ్మీ! నాకో రెండు వందలు కావాలి." అన్నది తిరిగి తల్లి గదిలోనికి వెళ్ళి.

సాయంత్రం పార్టీకి చేసుకోవలసిన అలంకరణకు సామగ్రి అంతా సరిజూచు కుంటూన్నది మీనాక్షి.

"ఎందుకు?" అన్నది ఇటు చూడకనే.

"నా వస్తువులు కొన్ని అయిపోయాయి. కొనుక్కోవాలి."

"ఏమిటో నాకు లిస్టు వ్రాసియ్యి. రేపు నాకూ షాపింగ్ వుంటుంది."

"నాకు యివ్వాళే కావాలి. డ్రెస్సింగ్ టేబిల్‌లో అన్ని షేడ్సూ లేవు."

చర్రున యిటు తిరిగింది మీనాక్షి రివాల్వింగ్ ఛెయిర్. "ఎన్నిసార్లు చెప్పాను. వస్తువులు పూర్తిగా అయ్యిపోకుండానే మరో సెట్ కొని వుంచుకోవాలని? పూర్తిగా అయ్యిపోయేవరకూ ఏం చేస్తున్నావ్?"

సుందరి నేలచూపులతో నిలబడింది.

"నీకు నాణ్యం తెలియదు. చౌకబారు దేశీ సరుకులు కొనుక్కొస్తావ్. ఈ రోజుకు కావలసినవి ఉమ నడిగి తీసుకో. నిన్ననే యిచ్చాను ఉమకు ఫారిన్ మేకప్ వస్తువులన్నీ. మిసెస్ కైలాసం దగ్గఱ క్రొత్త స్టాకు వచ్చింది. వెళ్ళు. టిప్‌టాప్‌గా వుండాలి అలకరణ అంతా నీ మాక్సీ రంగుకు మాచ్ అయ్యేట్లుగా. ఓకే?"

బరువుగా కదిలింది అక్కడినుండి సుందరి.

తండ్రికోసం చూచింది. ఆయన ఎవరెవరో పట్టణ ప్రముఖులతో వర్తక వ్యాపార సంబంధమైన చర్చలలో లీనమై వున్నాడు, డ్రాయింగ్ రూమ్‌లో.

'హతోస్మి. ఇప్పట్లో డాడీతో మాట్లాడే అవకాశం లేదు.'

నిస్పృహాయ క్రోధంతో, దుఃఖంతో తన గదికి తిరిగి వచ్చింది సుందరి.

మమ్మీ తెచ్చిన క్రొత్త దుస్తులెలా వున్నాయోనని తన అల్మారా తెఱచి



బ్యాటరీలు తయారు చేయుటలో నిపుణత సాధించిన సంస్థ యూనియన్ కార్బైడ్ కొత్తగా 'సిల్వర్ ఎవరడీ' బ్యాటరీని అందిస్తోందిప్పుడు. కొత్త బ్యాటరీ గురించి వివరిస్తున్న యూనియన్ కార్బైడ్ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) డా॥ జి.వి. మూర్తిని చిత్రంలో చూడవచ్చును.

చూచింది. ఎట్టని ఖరీదైన వస్త్రంమీద కొట్టవచ్చినట్లు కన్పిస్తున్న జరీ పని వున్న మాక్సీ అది. సుందరికి దుఃఖం వచ్చింది. తనకు లేత రంగులు యిష్టం.

'మమ్మీకి నా యిష్టా యిష్టాలతో పనిలేదు. మరీ యింత చండశాసనమా? ఏ తల్లి అయినా యిలా ప్రవర్తిస్తుందా? ఇంకా పసిపిల్లనా?

'అలా నడవకూడదు. ఇలా నిలబడు తిన్నగా, లో క్లాస్ వాళ్ళతో స్నేహం చేయకు. తలకు అలా పిన్నులు పెట్టకు అసహ్యంగా; బాబ్డు హెయిర్ స్ప్రే చేసి వది లేయడం ఫాషన్ ఈ రోజుల్లో. నెయిల్స్ రోజూ పాలిష్ చెయ్యి. ధరించిన దుస్తుల రంగూ, నెయిల్ పాలిష్ రంగూ ఒకటే కావాలి. ఒక పార్టీలో కట్టిన బట్టలు మరో పార్టీలో పనికి రావు. నౌఖర్లతో నవ్వుతూ మాట్లాడకు. అంతగా చచ్చి చచ్చి చదవ నక్కర్లేదు. మనకు తరగని ఐశ్వర్య మున్నది. ఎక్కడకు వెళ్ళినా కార్లోనే వెళ్ళాలి. మిడిల్ క్లాసు వాళ్ళలాగా రిక్షాలూ, బస్సులూ పనికి రావు!'

'ఇదేనా? ఇంతకు మినహా ఒక తల్లి బిడ్డకు నేర్పగల విషయాలే లేవా?'

తలపోసినకొలదీ సుందరి మనసు మండిపోసాగింది. తల్లి ఎడల ఎదలో ఏ నాడూ లేని వ్యతిరిక్తత జనించింది.

'వెధవ మాక్సీ. చచ్చినా వేసుకోను' కోపమంతా అల్మైరా తలుపులపై ప్రద

ర్శించింది.

తన డ్రాయర్, హాండ్ బాగ్స్ అన్నీ వెదికితే డబ్బు రెండువందలు మాత్రమే దొరికింది.

'కానీయ్, ఇదే చాలు.'

ఎవరికీ చెప్పకుండా బయలుదేరింది స్కూటర్ తీసుకుని.

గమ్యమనేది లేకుండా కొంతదూరం సాగిన తర్వాత 'ఎక్కడికి వెళ్ళాలి? ఏమి కొనాలి?' అనే ప్రశ్న జనించింది.

బొట్టు సామగ్రి కొనుక్కోవాలి ముందు.

మమ్మీ తిడ్తుంది నాల్గురోజులు; తర్వాత తనే విసుగెత్తి వూరుకుంటుంది: అంతేగా?

ఒక విధమైన మొండితనం స్థావరం చేసుకున్నదా హృదయంలో.

'ఎవరైనా స్నేహితులను తీసుకొని వెళ్తే బాగుంటుంది. ఒక్కతెను షాపింగ్ చేయలేను. ఆ తర్వాత ఏదైనా పిక్చర్ చూసి మరీ యింటికి వెళ్తాను.'

తనకు కావలసిన యిద్దరు ముగ్గురు స్నేహితులూ దొరకలేదు. ఎక్కడికో వెళ్ళారు.

ఏం చేయాలి?

మరొకామె యింటికి బయలుదేరింది. ఆ యిల్లు చాలా దూరం. కొంత దారి పట్టపగలే నిర్మానుష్యంగా వుంటుంది. అంత దూరం ఆలోచించని సుందరి, కొంత సేపటికి గమనించింది తన స్కూటర్ వెంటనే మరో స్కూటర్ వస్తూన్నట్లు.

మరి కొంతసేపటికి ఆమెలో అనుమానం స్థిరపడింది ఆ వెనుక స్కూటర్ నడుపుతూన్న యువకు లిద్దరూ తనను వెంబడిస్తున్నట్లు.


'ఏడిశారు. నన్నేం చేయగలరు?' అనుకొన్న ధైర్యం అయిదు నిముషాలు కూడ నిలవలేదు.

వెనుక స్కూటర్ అతి వేగంగా ప్రక్కనుండే దూసుకుపోయి మరు నిముషంలో ఎదురువచ్చి దారి కడ్డంగా నిలబడింది.

దారిలేక సుందరి వాహనం తప్పనిసరిగా సడన్ బ్రేక్ తో నిలచిపోవలసి వచ్చింది.

చెంపలూ, మెడా, కళ్ళూ కప్పేస్తూన్న జుట్టుతో, పెద్ద పెద్ద పువ్వుల ప్రింటు వున్న జుబ్బాలతో, పరికిణీల వలె వున్న పాంటులతో, నల్ల కళ్ళద్దాలతో, వికృతపు నవ్వులతో తననే హేళనగా చూస్తూన్న ఆ రెండు ఆకారాలనూ చూచి లోలోన ఖంగారు పడినా పైపైకి దర్పంగానే చూచింది సుందరి.

ప్రక్కగా తప్పించుకుపోబోతూన్న స్కూటర్ హాండిల్ ను గట్టిగా పట్టుకున్నా డొకడు.



రెండవవాడు కాలర్ సవరించుకుంటూ వచ్చాడు. "ఏం తిలోత్తమా? ఎక్కడి కేమిటి పరుగు, వెనుక వాళ్ళకు దారైనా ఈయకుండా?" రెండు చేతులూ నడ్డిన పెట్టుకుని సావకాశంగా నిలపడి సుందరిపై ఆపాదమస్తకం చూపులు ప్రసరించుతూ, నోటిలో సిగరెట్ నములుతూ నిలబడ్డాడు.

"షటప్." కోపంతో ఊగిపోతూ అన్నది సుందరి. "అనవసరంగా కయ్యానికి దిగుతున్నావే? కళ్ళు కప్పేసిన జుట్టుతో కబోదివైనట్లున్నావ్. అందుకే దారి కన్పించటంలేదు."

అదేదో తమకు బిరుదు ప్రదానం జరిగినట్లే ఇద్దరు యువకులూ పక పకా నవ్వేశారు.

"అరే బుల్ బుల్. యువతీ యువకులు మాటలాడుకొనే విధం యిదేనా?" ఒకడి వాచాలత.

"ఒంటరిగా బయల్దేరావ్. జోడు దొరికాం గదా? పద. కలిసే వెళ్దాం. తరుణం మించిపోవటం లేదూ?" రెండోవాడి ప్రలాపన పూర్తి కాకమునుపే సుందరి చేయి విసురుగా లేచింది, ఆ యికిలించుతూన్న పళ్ళను రాలగొట్టడానికి.

అయితే, అటువంటి సన్నివేశాలను చాలా రుచిచూచినవాడేమో—ఆ జులపాల జుట్టువాడు సుందరి చేతిని నేర్పుగా ఒడిసి పట్టుకోబోయాడు తన చెంప పగలకుండా. కానీ ఆ చేతిని మరో బలమైన హస్తం మెరుపులాగా వచ్చి మెలిత్రిప్పి పట్టుకోవడమూ, ఎడాపెడా వాయించడమూ రెప్పపాటు కాలంలో జరిగిపోయాయి.

కొలది క్షణాలపాటు ఏమి జరుగుతున్నదీ తెలియనట్లు దిమ్మెరబోయిన సుందరి తేరుకొని చూచిన విషయం ఆమెను అతి ఆశ్చర్యచకితను కావించింది.

ఒంటరి యువతిని దారికాచి హేళన చేసిన ధీరు లిరువురూ సత్యమూర్తి రెండు చేతులలోనూ చిక్కుకొన్న తమ జుట్టును విడిపించుకోలేక సతమతమవుతూ, 'క్షమించి వదలివేయ'మని ప్రాధేయపడ్తున్నారు.

'అరె! ఇక్కడ సత్యమూర్తిగా రెలా ప్రత్యక్షమయ్యారు?' ఆశ్చర్యంతో, ఆనందంతో, అయోమయంతో ఉక్కిరి బిక్కిరౌతూన్నది సుందరి.

"క్షమించండి, వదిలిపెట్టండి."

"తప్పైపోయింది. మరెప్పుడూ చేయం."

"సార్ సార్, ఏదో బుద్ధి గడ్డితిన్నది."

"బుద్ధొచ్చిందంటున్నాం కదా? మన్నించండి మహాప్రభో!"

ఒకడు విడచి ఒకడు యుగళగీతంలా విన్నిస్తున్నారు రౌడీ రాయుళ్ళిద్దరూ.

"క్షమార్పణ ఎవరిని అడగాలో వారినే అడుక్కోండి పోయి" అంటూ సత్యమూర్తి సుందరి కాళ్ళదగ్గర పడేటట్టుగా త్రోసి పారేశాడు ఆ యిద్దర్నీ.

సుందరి అసహ్యంగా చూస్తూ పాదాలు వెనక్కు తీసుకున్నది.

వారిద్దరూ లేచి యేదో విన్నవించుకొనబోతూండగా సత్యమూర్తి హుంకరించాడు.

"పోండి యిద్దరూ. మరలా ఎక్కడైనా యిలా ప్రవర్తించారో—జాగ్రత్త!"

చావు తప్పి, కన్ను పోయిందన్నట్టుగా వున్న ఆ యిద్దరూ 'బ్రతుకుజీవుడా' అని పారిపోయారు.

దారిన పోతూన్న ఇద్దరు ముగ్గురు జేరారక్కడ అప్పటికే. అంతవరకూ మౌనంగా, వినోదంగా తిలకించుతూ నిలబడిన వాళ్ళల్లా, దృశ్యం అప్పుడే సమాప్తమైనందుకు లోలోన చింతిల్లుతూ, తమ నోటికొచ్చినట్లు వాగుకుంటూ నిష్క్రమించుతున్నారు.

"గొప్పింటి పిల్లలాగే వున్నదే?"

"ఇంతకూ ఆ కుర్రోళ్ళ తప్పేంటోయ్? ఈ కాలపు ఆడమూక ఇలా విరగబడి తిరుగుతూన్నందుకు అనుకోవాలి!"

"బాగా చెప్పావ్, వయసూ, పరువం అందరికీ అర్థమయ్యేట్లు ఆ దరిద్రపు గుడ్డ లేమిటి? అలాటి ఆకతాయి వేషాలు చూచిన మగాడి మనసు విచ్చలవిడిగా పోదూ?"

"ఈ కాలం ఆడాళ్ళెలాగైనా మగరాయుళ్ళైపోతున్నారులే."

సుందరి సిగ్గుతో చితికిపోయింది.

సత్యమూర్తి దెస చూడలేనట్లుగా కనులు దించుకున్నది.



‘అంతర్జాతీయ మహిళా సంవత్సరం’ భారత దేశానికిచ్చిన కానుకా ఈ అలవాటు? ‘కొల్లేటి కాపురం’ చిత్రంలో హాలం.

చిత్తప్రకారం వ్యాఖ్యానిస్తూ, ఎవరిదారిన వారు పోయారు.

ఏమి మాట్లాడవలెనన్నా సత్యమూర్తికి కూడా ఇబ్బందిగానే వున్నది.

సుందరి తీరు చూస్తే అసలు మాట్లాడగల స్థితిలో వున్నట్లు లేదు.

తానే మాట్లాడాడు: “ఎందుకీ దారిన వస్తున్నారు?”

“ఇక్కడ నా స్నేహితురాలొకామె వున్నది.”

“ఇది రౌడీలకు నిలయమైన చోటు.”

“నాకు తెలియదు.”

ఇప్పటికీ తల వాల్చుకునే వున్నది సుందరి!

సత్యమూర్తి చుట్టూ చూచాడు. ఎక్కడా కనుచూపు మేరలో ఏ వాహనమూ దొరకగల ఆశలేదు.

ఇటు చూడగా సుందరి ఒంటరిగా పోగల ధైర్యాన్ని పోగొట్టుకున్నట్లుగా నిలబడి వున్నది.

చాలా యిబ్బంది కరమైన పరిస్థితి ఎదురుపడి నట్లైందతడికి.

“మీరు ?” సుందరి అర్థోక్తిలో ఆపుజేసినా ఆమె ప్రశ్న ఏమిటో సత్యమూర్తికి గ్రాహ్యమైంది.

జవాబు చెప్పాడు: "నేను తీరిక చిక్కినప్పుడెల్లా ఇలా వస్తూంటాను. రణగొణ ధ్వని లేని ఈ ప్రశాంత వాతావరణంలో కొంతసేపు గడపటం ఆహ్లాదకరంగా వుంటుంది."

"ఈ రోజు ఆ ప్రశాంతత నా వల్ల కొరవడి నట్లున్నది." నవ్వటానికి వ్యర్థ ప్రయత్నం చేసింది.

"లేదు. అదేం మాట?"

"నిజంగా చాలా భయపడ్డాను. మీకెలా కృతజ్ఞతలు చెప్పాలో తెలియటంలేదు."

"ఇటువంటి మాటలతో నన్ను సిగ్గుపఱచవద్దు. మీరు దైవికంగా ఇక్కడకు రావటం జరిగింది. మానవుని కనీస ధర్మం నెఱవేర్చాను. అంతే .. మరి మీకు ఆలస్య మౌతోంది."

"మీరు .ఈ రోజు మా యింటికి వస్తున్నారుగా?"

"ఆఁ . పన్నెండు తర్వాత రమ్మనీ ఏవో పనులున్నాయనీ...."

"అమ్మగారు ఫోను చేయించారు కదూ?"

"ఔను."

"ఇప్పుడు నా పని చేసి పెట్టగలరా?"

"ఏమిటి? చెప్పండి."

"నాతో బజారుకు రావాలి."

సత్యమూర్తి యిబ్బందిగా చూచాడు. అతడి వద్ద ఏ ప్రయాణ సాధనమూలేదు, అది సిటీబస్సులూ, రిక్షాలూ దొరికే రాస్తాకాదు.

"ఏమి కావాలో లిస్టు చెప్పండి, నేను తెస్తాను యింటికి. మీరు ఇంటికి వెళ్ళి పోండి."

ఇక సుందరి తెగించి మాట్లాడక తప్పలేదు. "అవి మీరు తెచ్చేవికాదు నేనే స్వయంగా ఎంచుకు కొనుక్కోవాలి. ఇక ఈ రోడ్డు మీద నేను ఒంటరిగా వెళ్ళలేను." ఖచ్చితంగా అనేసింది.


"మిమ్మల్ని ఒంటరిగా పంపించడం నా అభిమతమూ కాదు. కానీ నా దగ్గఱ కనీసం సైకిలు కూడా లేదు."

"ఫర్వాలేదు. నడవండి. మీరు నడపండి, నేను వెనుక కూర్చుంటాను."

సత్యమూర్తి అదరిపడటం, అప్పటికప్పుడు అతడి ఫాలభాగాన స్వేదబిందువులు ఉదయించడం స్పష్టంగా చూచిన సుందరి మరొక సమయంలో అయితే నవ్వేసేదే కానీ ఇప్పుడా శక్తి లేదామేలో.

"బజారు నుండి నాకు కొన్ని వస్తువులు అత్యవసరంగా కావాలి. ఒక్కతెనూ వెళ్ళలేను." అతడి సహాయం తప్పనిసరి అన్నట్లుగా ధ్వనించింది స్వరం.

సత్యమూర్తి ఆలోచించాడు.



సుందరి నిరభ్యంతరంగా తనను నమ్మి వెంట రమ్మన్నప్పుడు తాను సంకోచించడం అనవసరం.

ఆమెకు మరలా ఏ దుర్మార్గుడో తారసపడి ఏదైనా రభస జరిగితే, ఆమెను ఒంటరిగా వదలినందుకు తప్పిదం తనదై శివరావుగారిచేత మాట పడవలసి వస్తుంది.

సుందరి వెంట బజారు కెళ్ళడానికే నిశ్చయించుకున్నాడు.

సత్యమూర్తి స్కూటర్ నడుపుతూండగా, వెనుక కూర్చున్న సుందరి మనసు ఏవో ఆనంద లోకాలలో తేలిపోసాగింది. అల్లిబిల్లి వూహలు ఆమె మనసును అల్లరి పెట్టసాగాయి.

"ఏమిటంత మౌనంగా వున్నారు? ఏమీ మాట్లాడరేం?" సుందరి ప్రశ్నకు తికమక పడసాగాడు సత్యమూర్తి. అది ఒక కర్తవ్యంగా, ఆమె క్షేమం కోరి, మరో గత్యంతరంలేకా ఆ విధంగా ఆమెతో వెళ్ళవలసి వచ్చింది కానీ అతడి మనసంతా భయాందోళనా సంకోచాలతో నిండి వున్నది.

అందుకు తోడు సుందరి చిలిపి ప్రశ్న!

"అరె! మీరు మాటలు మానుకున్నారేమిటీ?" సుందరి రెట్టించింది.

"ఆఁ లేదు, లేదు. ఎక్కడికి పోనిమ్మంటారు?"

ఆ తడబాటును గమనించిన సుందరి ఫకాలున నవ్వింది. "ముందే చెప్పానుగా ఎక్కడికో? మరీ అంత పరధ్యాన్నం భోంచేస్తున్నారేమిటీ?"

"భోజన సమయమౌతున్నది కదామరీ?" తన సమాధానం తనకే బాగుండలేదనిపించింది అతడికి. ఓ ప్రక్క గుండె దడదడ లాడుతూంటే అందంగా ఎలా

మాట్లాడగలుగుతాడు మరి?

సుందరి ఈ అవకాశాన్ని జారవిడచుకో దలచుకోలేదు. సత్యమూర్తితో చక్కగా మాట్లాడుతూ, అతడికి చేరువ కావాలనీ, అతడితో మధురమైన స్నేహం ఏర్పరచుకో వలెననీ అతడిని మొదటిసారి చూచిననాడే ఆమె మనస్సు ఉవ్విళ్ళూరింది.

పరిచయం బలపడిన కొలదీ ఆ వాంఛ కూడా బలీయం ఔతూన్నది.

నేడు మరి దైవికంగా లభించిన ఈ చక్కటి అవకాశాన్ని జార విడచుకొంటే అతడికి తన మనోభావనలూ, తనకు అతడిపై గల గౌరవాభిమానాలూ ఎలా తేట తెల్ల మౌతాయి?

"ఓ! భోజన సమయమైనది కదూ? నేను మరచేపోయాను, మంచి విషయమే గుర్తు చేశారు. ముందు ఏదైనా హోటల్‌కు వెళ్దాం నడవండి." ఉత్సాహంగా అన్నది.

'హతోస్మి!' లోలోనే నీళ్ళుగారి పోయాడతడు.

"నో నో," ఖంగారుపడిపోయాడు, "ఊరికే తమాషాగా అన్నాను."

"పోనీయండి. భోజనం వద్దు కానీ ఏ కూల్ డ్రింకో, కాఫీయో త్రాగివెళ్దాం."

'ముందు నుయ్యి, వెనుక గొయ్యి'గా వున్నది సత్యమూర్తి స్థితి, 'ఎటువంటి డ్యూటీ వేశావోయ్ భగవాన్ ఈ రోజు?' అనుకోకుండా వుండలేక పోయాడు.

"ఆఁ....ఇక్కడ."

సుందరి ఆజ్ఞ ప్రకారం ఆ రెస్టారెంట్ ముందు తప్పని సరిగా ఆగింది వాహనం.

అంత ఖరీదైన హోటల్స్‌లో ఏనాడూ అడుగు పెట్టలేదు మూర్తి.

ఇంత అందమైన అమ్మాయిని వెంటపెట్టుకు తిరగడం కూడ యిదే ప్రథమం.

కానీ ఈ రెండు విశేషాలూ కూడ అతడికి ఆనంద దాయకంగా లేకపోగా, గాడి పొయ్యిలో నిలబడినట్లుగా వున్నది.

తానైతే అనామకుడు, కానీ నగర ప్రముఖ వ్యక్తులలో ఒకరైన శివరావుగారి అమ్మాయి సుందరిని ఎరిగున్నవారు బహుశః నగరంలో మూడు వంతుల మంది వుంటారు. అందులోనూ ఇటువంటి గొప్ప గొప్ప హోటల్స్‌లో అంతా గొప్పవారే వస్తూంటారు. ఎవరైనా చూస్తే? ఆ విషయం సుందరి తలిదండ్రులకు చేరవేస్తే?

తెలిసి వున్న బేరర్స్ చేస్తూన్న సలాములు అందుకుంటూ ఫామిలీ రూంలోనికి దారి తీసింది సుందరి.

చల్లని పానీయం సేవించినా, హాయిగా ఎయిర్ కండిషన్డ్ రూంలో కూర్చున్నా సత్యమూర్తికి చెమట పడుతూనే వున్నది, 'ఏమి ఈ సుందరి చొరవ?'

"ఏమిటి మీరంత ముభావంగా వున్నారు?" అతడి సంకోచాన్ని, గాభరానూ గమనించి కూడా తెలియనట్లే అడిగింది సుందరి!

"ఏముంది చెప్పండి మాట్లాడటానికి?" సాధ్యమైనంత మామూలుగా మాట్లాడాడు తన అవస్థను ప్రచ్ఛన్నంగా వుంచటానికే ప్రయత్నిస్తూ.

"మీరేం తీసుకుంటారు?"

"మీరేం తీసుకుంటే అదే. నిజం చెప్పాలంటే నాకేమీ అవసరంలేదు."

"ఎందుకండీ అబద్ధాలాడతారు? మీరేగా భోజనం కావాలన్నారు?"

"సారీ. అది తమాషా అన్నానుగా!"

"ఓకే. ఏదైనా టిఫినూ, కూల్ డ్రింకూ తీసుకుందామా? మీరు తింటేనే నేనూ తినేది." స్థిరంగా అన్నది అతడినే చూస్తూ.

సత్యమూర్తి మరి తర్కించలేదు. ఆర్డర్ కొఱకై నిలబడివున్న సర్వర్‌కు వెంటనే ఫర్మాయించాడు.

"గులాబ్‌జాం, మిక్చర్, కాఫీ." సర్వర్ వెళ్ళిపోయాడు.

"మీరొక్కరే తింటారా?" సుందరి నవ్వును బిగబడుతూ అడిగింది.

"ఏం? మీ కిష్టంలేదా అవి?"

"ఎందుకు లేదూ?"

"మరి?"

"మీరు ఆర్డర్ ఇవ్వడం చూస్తే అలాగనిపించింది. ఎన్ని కావాలో చెప్పలేదుగా మీరు?"

సత్యమూర్తి తొణకలేదు. "అంతేగదా?" అనేశాడు తేలికగా. "తమవంటి

వారికి ఎలా సర్వ్ చేయాలో ఆ సర్వర్స్‌కు అనుభవమేగా?"

"అదుగో. ఇక్కడ కూడా మీరు స్థాయీ భేదం మరువలేకుండా వున్నారే?" కోపం అభినయించింది.

"మఱచిపోవలసిన అవసరమేమున్నది?" సత్యమూర్తి ధోరణిలో నిర్లిప్తత.

దెబ్బతిన్నట్లు చూచింది సుందరి. "నాకు మాత్రం అటువంటివి ఇష్టం వుండవ్ సత్యమూర్తిగారూ! అంతస్థులు విస్మరించితేనే స్నేహాలు పెంపొందుతాయి."

"కావచ్చు." కన్పించీ కన్పింపని చిరు గంభీరహాసంతో అన్నాడు సత్యమూర్తి. "అది స్నేహితుల నడుమ. కానీ యజమానులకూ, నౌఖరులకూ గల అంతరం అంతరమే గదా?"

బాధ స్పష్టంగా కానవచ్చింది సుందరి నేత్రాలలో. "మిమ్మల్ని నౌఖరుగా, క్రింది ఉద్యోగిగా నేనే కాదు — నాన్నగారు కూడా చూడడంలేదని చెప్పగలను. అయినా ఆ వ్యత్యాసాలు ఆఫీసులోనే కానీ బయట కాదు గదా?"

అంతలో సర్వర్ కావలసిన పదార్థాలతో రావడంతో సత్యమూర్తి కాస్త తెరిపిగా గాలి పీల్చుకున్నాడు. ఆ సంభాషణ అంతతో ఆగగలదనే ఆశతో, "చూశారా? నేను చెప్పకపోయినా రెండేసి తీసుకవచ్చాడు?" అన్నాడు ప్లేటు ఆమె ముందుకు జరుపుతూ.

"ఊఁ." అన్నదే కానీ సుందరి తన ధోరణిని విడువలేదు. "అయితే, ఇందాకా ఆ రౌడీలను తన్నినప్పుడు కూడా కేవలం మీరు అదొక డ్యూటీగా భావించి చేశారన్న మాట? నా స్థానంలో మీ యజమాని కుమార్తె కాక మరో యువతి ఎవరైనా వుంటే వెళ్ళిపోయేవారేనా సహాయం చేయకుండా?"

"మీరు మరీ సీరియస్‌గా తీసుకుంటున్నారే విషయాన్ని?" నవ్వేశాడు.

"ఆ నాడు....ప్రప్రథమంగా మీరు మా కళాశాలకు వచ్చిననాడు....అదే కదా మన ప్రథమ పరిచయం? యజమాని—నౌఖరూ, లేదా స్నేహం, చుట్టరికంవంటి సంబంధాలేమీ లేకనే మన పరిచయం పెరిగింది కదా మరి? దానికేమంటారు?"

ఈ సూటి ప్రశ్నకు అతడేమీ అనలేదు కానీ, అతడి గుండె ఏమిటో అయిపోతూన్నట్లుగా మాత్రం, అతడు రుమాలుతో పదేపదే ముఖం అద్దుకోవడంలో తెలిసింది.

అయితే, సుందరి ఆవేశం మాత్రం ఆ విషయాన్ని గమనించనీయలేదు.

"సమాధానం చెప్పరు కదూ?" రెట్టించింది.

"చెప్పడానికేమున్నది సుందరిగారూ? మీరు ధనికులు. ధనికుల ఆభరణం ఔదార్యం. అది మీలో మరో పాలు ఎక్కువగా వున్నది!"

"ఆ కారణంగానే మన పరిచయం పెరిగినదని అనుకుంటున్నారు కదూ మీరు?"

సత్యమూర్తి గౌరవర్ణపు వదనం అరుణిమ దాల్చింది. పలు భావాలను పట్టి

బలవంతంగా ఆపుతూన్నట్లుగా కనులు భూమి కభిముఖమైనాయి.

"ధనికులైనంత మాత్రాన ఇతరుల యెడల ఔదార్యం చూపలేరు సత్యమూర్తి గారూ! పురుషులైనంతమాత్రాన తమకన్న బలహీనులైన స్త్రీలపై గౌరవమూ చూప లేరు ఈనాడు మీరు చూపినట్లుగా!"

ఈ మాటలవల్ల విపరీత సంచలనం కలిగినట్లుగా, నేలచూపులు చూస్తూన్న సత్యమూర్తి కనులు సుందరివైపు తిరిగాయి అలజడిగా.

సుందరి తన మాటలను పొడిగించింది. "ఆత్మగౌరవం గలవారే ఎదుటివారిని గౌరవించగలరు; వ్యక్తిగా ఔన్నత్యం గలవారే ఇతరుల ఉన్నతిని గుర్తించి అభిమా నించగలరు. పరిచయాలు పెరిగినకొలదీ పెరిగే ఆ అభిమానాలే అనుబంధాలుగా రూపొందుతాయని నా అభిప్రాయం. అనుబంధాల నడుమ వ్యక్తిగతమైన విలువలే కానీ, అంతస్థులు నిలువలేవు!"

సత్యమూర్తికి గుండె యథాస్థానంలో వున్నదో గొంతులోనికి వచ్చిందో అను మానం కలిగిందేమోనన్నట్లుగా ఒక్కసారి గుండెను చేతితో రాసుకున్నాడు.

అంతలో సర్వర్ తెచ్చిన బిల్లును సుందరి తీసుకునేలోగానే సత్యమూర్తి తను తీసుకున్నాడు.

"సరే, మీరే యివ్వండి. హోటల్‌కు వెళ్దామనే ప్రపోజల్ నా నుండి వచ్చినది గనుక అసలు నేనే బిల్లు యివ్వడం న్యాయం, కాని అలా జరిగితే మరలా ధనికులూ అంతస్థులూ అనే అభియోగాల గోడలు బలపడగలవ్."

కినుకగా అంటూన్న సుందరిని చూచి నవ్వేశాడు సత్యమూర్తి.

"ఇప్పుడెక్కడికి? ఇక మీరు వెళ్ళగలరు కదా? నేను ."

"ఏం? కొంచం నాతో ఒకటి రెండు షాపులకు వస్తే పాపమా?"

"అది కాదండీ. నిర్జన ప్రదేశంలో తోడు అవసరమని వచ్చాను. ఇది సంద డిగా వున్న ప్రదేశమే కదా?"

"మీ యిష్టం."

సుందరి అలాగన్న ధోరణిలో కోపం స్పష్టంగా ధ్వనించినదని గ్రహించిన సత్యమూర్తికి ఇక తప్పలేదు ఆమె వెంట వెళ్ళడం.

పేరెన్నికగన్న చీరల దుకాణంలోనికి నడుస్తూన్న సుందరిని ఆశ్చర్యంగా చూచాడు సత్యమూర్తి. రక రకాల నాగరిక దుస్తులుండే ఏ రెడీమేడ్ షాప్‌లోనికో వెళ్ళి ఖరీదుచేసే సుందరికి చీరలు ఎందుకో?

"రండి అమ్మాయిగారూ రండి రండి" మానేజరూ సేల్స్ గరల్సూ కూడ ముక్త కంఠంతో ఆహ్వానించారు.

సుందరి ఎక్కడ అడుగిడినా ఘన స్వాగతమే! అంతా ఎరిగున్నవారే!

అదే ప్రాణసంకటంగా వున్నది సత్యమూర్తికి. 'ఫర్వాలేదులే! ఆమె వెంట

వచ్చిన డ్రైవరో, నౌఖరో అనుకుంటారు' అని సరిపెట్టుకున్నాడు. కానీ గుండె గుబ గుబ మంటూనే వున్నది.

'అటువంటి భయమేమైనా వుండేలా వుంటే సుందరి మాత్రం ఎందుకింత నిర్భయంగా వెంట రమ్మంటుంది? క్రింది ఉద్యోగులను యిలా చిన్న చిన్న పనులకు వెంట త్రిప్పుకోవడం ధనికులకు మామూలేగా?'

మౌనంగా చీరలు చూస్తూ ఆ పెద్ద దుకాణంలో రక రకాల విభాగాలలో తిరుగు తూన్న సుందరి హఠాత్తుగా అతడి దెస తిరిగింది.

"మీ టైమ్ నావల్ల వృధా ఔతూన్నదనుకుంటాను ఈ వేళ?"

"లేదు లెండి."

"మా ఆఫీసులో వారేకదా అని అందరికీ పనులు చెప్పే అలవాటు బొత్తిగా లేదండీ నాకు. ఆ ఉద్దేశ్యంతో మిమ్మల్నిలా రమ్మన్నానని అనుకోకండి."

'భగవాన్! ఈ పిల్లకు ఎదుటిమనిషి ఆలోచనలు చదవగల శక్తి కూడా వున్నదా ఏం?'

పైకి మాత్రం ప్రకాశంగా అన్నాడు: "అలా నే ననుకోవడం లేదండీ."

"చీరలు చూడడం, కొనడం యిదే మొదటిసారి చేస్తున్నాను. సెలెక్షన్ అస్సలు రాదు. మీరేమైనా ఎంపికలో సాయం చేస్తారు కదా అనీ."

"బాగుంది. నేను మాత్రం ఎప్పుడైనా చీరలు కట్టానటండీ? మరీ అన్యా యంగా మాట్లాడ్తున్నారు."

వింటూనే ఆపకుండా అయిదు నిముషాలపాటు నవ్వింది సుందరి. అతడూ శృతి కలిపాడు.

ఈ దృశ్యం దుకాణంలో చాల మందిని ఆకర్షించినట్లు యిద్దరూ గమ నించలేదు.

"అబ్బ! మీకూ తమాషాగా మాట్లాడటం వచ్చునే! మాటలు రానట్లే వుంటారు గానీ" ఇంకా మధ్య మధ్య నవ్వుతూనే వున్నది.

"ఆ లేత ఆకుపచ్చ చీర - ఊదారంగు బార్డర్ - ఆ జరీ పని చాలా అందంగా లేదూ!" అడిగింది.

"ఔను. చాల బాగున్నది" అంగీకరించాడతడు.

అవకాశం దొరికిన సేల్సుమన్ తన ప్రతాపం ప్రదర్శించసాగాడు.

"ఇది చూడండి. ఈ లేత గులాబీచీర నల్లని డబుల్ బోర్డర్....ఇది ఆకాశం రంగు—బోర్డర్ లేకుండా..."

ఒకటేమిటి? చాలా చీరలు నచ్చాయి సుందరికి.

మధ్య మధ్య సత్యమూర్తి సలహాలు అడిగి తీసుకుంటూ ఓ అరడజను చీరలు ఎంచి వేరే పెట్టింది.

[సశేషం]

తేడా

ఒకనారి స్వామీ వివేకానంద మద్రాసులో వున్న లాకాలేజీ హాస్టెల్సుకి—ఏదో సందర్భంలో-వెళ్ళారట. మాటలమధ్యలో అక్కడవున్న శ్రీకృష్ణుడి నిలువెత్తు విగ్రహాన్ని చూపించి, "అంత నీలంగా వేయడంలో అర్థమేమయినా వుందా? అంతరార్థమేమయినా వుందా?" అని అడిగారట.

అప్పుడు ఎవరికి తోచినట్టు వారు చెప్పారట. అక్కడ వున్న ఓ పందొమ్మిదేళ్ళ యువకుడు ఇలా అన్నాడట:

"సముద్రాన్ని చూడండి. ఆకాశాన్ని చూడండి. నీలి కడలి అనంతం. వినీలాకాశం అనంతం.అలానే నేనూ అనంతం. అదే ఆ లీలా మానుష వేషధారి అనంతమైన వాడని చెప్పడానిగ్గానూ నీలంరంగు వాడబడింది."

వెంటనే స్వామీ వివేకానంద ఆ యువకుణ్ణి కౌగలించుకుని "నువ్ చాలా గొప్పవాడి వౌతావ్." అన్నారట బహుశా ఆనందబాష్పాలు రాలుస్తూ.

ఆ యువకుడే రాజాజీ!

"సరిగ్గా ఇలాగే జరిగిందనను గాని సుమారుగా ఇలానే జరిగింది" అన్నారు మాష్టారు.

నిజమే కావొచ్చు మాష్టారూ కాని-శరీరం పూర్తిగా నీలంరంగు అయిపోవడమంటే చాలా డీపెన్డ్ సయనోసిస్. అంటే ఏదో ఒక వ్యాధి చిహ్నం వుదాహరణకి గుండెవ్యాధి అందాం. వ్యాధి అంటే లోపం గుండెవ్యాధి అంటే శ్రీకృష్ణుడి హృదయంలో కూడా లోపాలున్నాయన్న మాట.అంటే అతడు పరిపూర్ణంగా స్వచ్ఛమైనవాడు కాడన్నమాట." అన్నాను.

"ఛీ నోర్ముయ్—" మాష్టారు.

"ఆది రాజాజీ ఇంటర్ ప్రిటేషన్. ఇది నా ఇంటర్ ప్రిటేషన్. వివేకానందస్వామి అతని ఇంటర్ప్రిట్ చేసే శక్తిని మెచ్చుకున్నారు గాని ఇంటర్ప్రిట్ చేసినదాన్ని కాదు."

"రాజాజీ గొప్పవాడు కాబట్టి గొప్ప విషయాన్ని ఇంటర్ప్రిట్ చేశాడు. ఆధ్యాత్మిక భావాన్ని సూచించాడు. నువ్వు సామాన్యుడివి. అందులోనూ శుద్ధ ఆర్డినేరీ గాడివి. దేవుడిలో సైతం లోపాలు తప్పచూడలేదు నీ కన్ను. నాస్తికుడా! అదీ తేడా"—మాష్టారు.

"నిజమే మాష్టారూ. రాజాజీ స్వామీ వివేకానంద అంత మహోన్నత వ్యక్తి ముందు ఇంటర్ప్రిట్ చేశాడు. నేను మీ అంత గొప్ప వ్యక్తి ముందు—చేశాను. అదీ తేడా"—నేను.

—మెడికో శ్యామ్

సెక్షన్ జీ

తాడిమళ్ళ రామకృష్ణ

రాజారావ్ సెక్రటేరియట్ కారిడార్‌లో నడుస్తున్నాడు.

అతని మనసు వేగంగా పరుగెత్తుతోంది. గుండెచేసే చప్పుడు బయటక్కూడా వినిపిస్తోందేమో అన్న అనుమానం కూడా వచ్చింది.

ఒంటికి చెమటలు పట్టడం బాగా ఫీలవుతున్నాడు.

ఫీలింగ్స్‌ని తుడుచుకుందామని రుమాలుకోసం జేబులో చెయ్యిపెట్టాడు.

అది లేదు!

స్కూటరు సీటుమీద ఉండొచ్చు అనుకున్నాడు.

అతనికి అప్పుడు కావల్సింది రుమాలు.

అది లేదు.

అయినా అది చేసే పని అతని స్కై-కలర్ ఫుల్‌షర్ట్ 'కఫ్' చేసేసింది.

అయినా అతనిలోని భయం చెరిగిపోలేదు.

'జీ' సెక్షన్ దాటిపోలేదు.

ఆ సెక్షన్‌లో ఎదురుగా....

రాజారావ్ ఆలోచించలేకపోయాడు.

వెనక్కి వెళ్ళిపోదామనీ, వీలయితే పారిపోదామని అన్పించింది.

కానీ ఆ రెండు పన్లు చేయలేకపోయాడు.

అతనికి ముందుకు కదలక తప్పలేదు నడుస్తున్నాడు....

కొన్ని అడుగులు చాలు—'జీ' సెక్షన్ దాటిపోతుంది.

సెక్షన్ దాటిపోతే చాలదు. లత చూపులకి అందకూడదు.

లత....

రాజారావ్ ఒళ్ళు జలదరించింది.

గుండె ఆగిపోతే బావుండునన్పించింది.

భయం....

ఒహటే భయం....

లత తన్ని చూస్తే, అతనికి సీత జ్ఞాపకమొచ్చింది. నాల్నెల్ల క్రితం తనకి జరిగిన పెళ్ళి గుర్తొచ్చింది.

వాళ్ళిద్దరి ప్రేమయాత్రలు గుర్తొచ్చాయ్. పుట్టబోయే తెల్లటి పాప గుర్తొచ్చింది.

కానీ....

తన స్వర్గం కొన్ని క్షణాల్లో నరకం కాబోతోంది.

లత తన్ని చూస్తుంది.

ఆ చూపుల్ని తప్పించుకోలేడు.

సరిగ్గా సంవత్సరం క్రితం అదే కారిడార్‌లో లత పరిచయమయింది. కాదు తను పరిచయం చేయబడ్డాడు.

'ష్యూర్! సాయంత్రానికి మీ పేపరు పంపిస్తాను ఫోన్ చెయ్యండి కన్ఫర్మ్

చేస్తాను.' అంది.

రాజారావ్ ఉబ్బితబ్బిబ్బయ్యాడు.

ఎంత బాగా మాట్లాడింది.

ఇంత అందమయిన అందాన్ని చూడటానికి గామోల్పు 'పని' తన్నింతవరకూ లాక్కొచ్చింది. 'థాంక్స్ టు పని, అనుకొన్నాడు. మరో థాంక్స్ లతకి చెప్పి బయటపడ్డాడు.

ఆ అదుర్దూసుకొని ఆమె తలపులు అతన్ని వెంటాడాయ్.

లత....

పేరుకు తగ్గ స్మార్ట్‌నెస్.

ఆపైన ఆ కళ్ళు .... వాటిల్లోని చూపులు. రాజారావ్‌కి ఆ ఆలోచనలు వెచ్చగా ఉన్నాయ్.

మరోసారి ఆమెని చూడాలన్పించింది.

ఆ సమయానికే అతను 'అవుట్' గేట్ దాటేశాడు.

మళ్ళీ తేలిగ్గా లోపలికి జొరబడలేడు.

అందుకని టైం చూసుకొన్నాడు.

ఆఫీసు అవటానికి మరో నాలుగ్గంటలు గడవాలి.

అదేమంత టాస్క్ అన్పించలేదు.

లత తలపులు ఆ పని చూస్తున్నాయ్.

రాజారావ్ మళ్ళీ టైం చూసుకొన్నాడు.

సెక్రటేరియట్ దగ్గర ఐదు గంట అయింది.

గేటులోంచి దూరంగా లత కన్పించింది.

ఆడవాళ్ళని ఆకర్షించాలని మగవాళ్ళు వేసే వేషాలన్నీ ముందుగానే వేయటం మూలంగా గామోల్పు రాజారావ్ ట్రిమ్‌గా ఉన్నాడు.

టినోపాల్‌లో ఉతికిన బట్టలా ఉన్నాడు.

లత దగ్గరయింది.



రాజారావ్ దగ్గరయ్యాడు

ఇద్దరు పెదాలు కదిలాయ్

ఆ క్షణం ఇద్దరిలోనూ చిన్న సైజు 'లవ్వు' మొదలైంది.

రెండు మనసులకి పొద్దుపోవటానికి అది చాలు.

రోజురోజుకి లత రాజారావ్‌లో పెరిగిపోయింది. అతని మనసులో లత లావై కూర్చుంది. రాజారావేం తక్కువ తిన్లేదు. లతలోనూ ఎదిగాడు. అందుకు నిదర్శనంగా సినిమాలు....జేటింగులు....

ఆఫీసులో లత వేళ్ళు ఎప్పుడూ రాజారావు పేరే టైపు చేస్తున్నాయ్.

ఆఫీసు పనంటేనే విసుక్కుంటోంది.

ఆఫీసరంటేనే మండిపడుతోంది.

డిక్టేషన్‌లో రాజారావ్ పేరు లాంగ్ హాండ్‌లో మరీ రాసేస్తోంది.

మూడేసి గంటలకోసారి రాజారావ్‌ని ఫోన్‌లో పలకరిస్తోంది.

ఈ లక్షణాలన్నీ కనిపెడ్తున్న సూపర్నెంటుని ఓ సారి 'నీకేం, నా యిష్టం' అని ఓ ఎరన్డ్ లీవ్ పారేసి రాజారావ్‌తో ఉడాయించింది.

లీవయ్యాక రాకపోతే లేచిపోయిందనుకొనే వారే కాని దశమి సోమవారం సరిగ్గా పది గంటలకి టైప్ మిషన్ టక టక లాడటంతో అంత ధైర్యం చేయ లేదేమో అని అందరూ ముక్కుమీద వేలేసుకొన్నారు. వాళ్ళు తేరుకొనేసరికి రాజారావ్‌తో ఓసారి ఫోన్లో మాట్లాడ్డంతో మరీ తెగించిందనిమటుకూ అనుకొన్నారు.

రాజారావ్ పెళ్ళి శుభలేఖతో వాళ్ళిద్దరి ప్రేమాయణం కుంటుపడింది.

అంతే

పెళ్ళి అయిన రాజారావ్‌ని లత మళ్ళీ చూడలేదు పెళ్ళయాక రాజారావ్ లతని తలుచుకోలేదు.

నాల్నెల్ల తర్వాత....

అదే కారిడార్....

అదే సెక్షన్....సెక్షన్ 'జి'.

కొన్ని నెలలు తను గాఢంగా ప్రేమించిన లతని పోగొట్టుకొన్నాడు.

కారణాలు అనవసరం.

పోగొట్టుకున్నాడు.

తనే జీవితం,తనే శాశ్వతం అనుకొన్న లత తనని క్షమిస్తుందా? క్షమించదు!

పైగా చిత్రవధ చేస్తుంది. నరికి పోగు లెడ్తుంది. టైప్ మిషన్‌లో రోల్ చేసి టైపు చేసేస్తుంది.

తన ముద్దుల జీవితానికి క్రిందటిరోజే ఆఖరోజు.

రాజారావ్ బాధ పడ్డాడు. తను వచ్చినందుక్కాదు. లతని ప్రేమించినందుకు. లత తన్ని ప్రేమించినందుకు.

తన్ని చూడగానే భోరున ఏడుస్తుంది. ఇలా అన్యాయం ఎందుకు చేశావంటుంది. జుట్టు పీక్కుంటుంది. తన గుండెలమీద రెండు చేతుల్తో దబ దబా గాజులు చప్పుడయ్యేలా బాత్తుంది.

తనేం చెప్పగలడు?


తన దగ్గరేం జవాబుంది!

రాజారావ్‌కి ఏడుపొచ్చినంత పనైంది.

ఇకముందు తన జీవితంలో సీతని తప్ప ఎవర్నీ ప్రేమించకూడదనుకొన్నాడు.

ఇంకా ప్రేమా! అని కూడా నొచ్చుకున్నాడు.

మరో మూడు అడుగులు వేస్తే చాలు



రాజారావ్‌లో కిలోలు చొప్పున నిస్సత్తువ ప్రవేశిస్తోంది.

అంతే....

రాజారావ్ ఆలోచనలు మొద్దుబారిపోయాయ్.

షాక్ తిన్నవాడిలా నిలబడిపోయాడు.

భయంగా నిలబడిపోయాడు—ఎదురుగా లత. అతనికి దగ్గరగా—మరీ దగ్గరగా లత.

రాజారావ్‌ని చూసిన లత నవ్వింది.

జాలిగా నవ్వలేదు.

విషాదంగానూ నవ్వలేదు.

నిండుగా నవ్వింది.

గమ్మత్తుగా నవ్వింది.

కారిడార్ నిండా నవ్వులు ఒలకబోసుకొంటూ విజిటర్స్ రూమ్‌లోకి నడిచింది

లత నవ్వు రాజారావ్‌కి వరం అయింది

నవ్వుతున్న లత దేవతలా తోచింది

అతని ఆలోచనలు మాటల్ని పొసుగుకున్నాయ్!

"క్షమించు లతా! అనుకోని పరిస్థితుల్లో నిన్ను దూరం చేసుకోవాల్సి వచ్చింది."

గమ్మత్తుగా నవ్విన లత నవ్వాపాక అంది:

"నీలాంటి మగ పురుగులుకి మనసుండదని తెల్సే నేను మనసిచ్చినట్టు నటించాను. నాక్కావల్సింది థ్రిల్. అది నువ్విచ్చావ్. నీలాగే ఇంతకుముందు ముగ్గురిచ్చారు. ప్రేమిస్తే పెళ్ళి చేసుకోవాలన్న తపన ఉన్న మగాడు కన్పించే వరకూ నేనూ ప్రేమిస్తూనే ఉంటాను. టేకిట్ సీరియస్. ఇంట్లో నీ శ్రీమతి ఎదురు చూస్తుంటుంది. వెళ్ళి ప్రేమిస్తూ కూర్చో!

అయోమయంగా చూస్తున్న రాజారావ్ తేరుకునేసరికి విజిటర్స్ రూం ఖాళీగా ఉంది ★

హెచ్చరిక



భూగర్భశాస్త్ర పరిశోధకుడిలా గచ్చునేలను తీవ్రంగా చూచుకుంటూ, చకచకా సేవింగ్సు కౌంటరు దగ్గరకెళ్ళి, తలెత్తి చూచి, ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవి చేసి కదలకుండా ఉండిపోయాడు రాజారావు.

అక్కడో కదిలేబొమ్మ ఉంది. అందమైన బ్యాంకు ఉద్యోగిని రూపంలో కదులుతోంది.

రాజారావు ఈ బాంకు మెట్లు చాలాసార్లు ఎక్కి ఉన్నాడు. కానీ ఎప్పుడూ ఆమె కన్పించలేదు. ఇప్పుడు క్రొత్తగా కన్పిస్తుందంటే ఆమె క్రొత్తగా వచ్చిందని స్పష్టంగా తెలిసి పోతుంది.

ఆమె వంక అదేపనిగా ముఖం వాచిన గుడ్లగూబలా చూడటం సభ్యతగా ఉండదు కాబట్టి, విత్‌డ్రాయల్ ఫారం తీసుకుని, ఎనభై రూపాయలు తీసుకుందా మనుకున్న వాడల్లా నూట యాభై రూపాయలకు ఆర్డరు వ్రాసి అందించాడు.

"పాస్ బుక్ ప్లీజ్"—అందామె.

రాజారావుకు ఆమె కంఠస్వరం వీణాగానంలా మధురంగా తోచింది. అసలు అందమైన ఆడపిల్లలు మాట్లాడితే ఎప్పుడైనా వినటానికి సొంపుగానే ఉంటుంది.

పాస్‌బుక్ ఇచ్చేశాడు రాజారావు. ఆమె తన ప్రక్కన ఉన్న ట్రేలోంచి ఒక టోకెన్ చేతిలోకి తీసుకుంది. ఆ టోకెన్

అందుకు నేటప్పుడు ఆమె చేతివ్రేళ్ళను తాకి, ఆ స్పర్శానందాన్ని అనుభవించాలని దురాశపడ్డాడు రాజారావు. కానీ ఆమె అతి జాగ్రత్తగా ఆ టోకెన్‌ను కౌంటర్ బల్ల మీద పడేసి, కొంపలు మునిగిపోతున్నట్లుగా చటుక్కున చేయి వెనక్కు తీసుకుంది. ఎలక్షన్లలో నిలబడి ఓడిపోయినట్లనిపించింది రాజారావుకు. అసలు రాజారావు కెప్పుడూ అంతే. తన ఊహకు వ్యతిరేకంగా ఏమి జరిగినా, తాను ఎలక్షన్లలో నిలబడి ఓడిపోయినట్లే అనిపిస్తుంది. అనుకున్న దనుకున్నట్లు జరిగితే మాత్రం, ఎలక్షన్లలో అంతులేని మెజార్టీతో గెల్చినట్లుంటుంది. అయితే ఇంతవరకూ అతడు ఎలక్షన్లలో ఎప్పుడూ గెల్చినట్లులేదు.

ఆమె చాలా అందంగా, నడవకుండా ఎగిరి వచ్చిన పారిజాతంలా ఉంది. చాలా అమాయకంగానూ, అణకువగానూ ఉంది. 'దూకుడు'—'దుడుకుతనం'లేవు. ఆమె ఏంచేస్తున్నా నిదానంగా శరత్కాలపు వెన్నెలలో ఏరు పారుతున్నట్లుగా, ఏనుగు నడుస్తున్నట్లుగా, అతి నిబ్బరంగా ఉంటుంది. ఆమె తన సన్నని పొడవైన వ్రేళ్ళతో అలా మెల్లగా కాగితం త్రిప్పినా, పసిపిల్లను ఊయలలో పడుకోబెడుతున్నట్లుగా, ఏ మాత్రం బాధకలగకుండా, అతి నెమ్మదిగా పెన్నును బల్లమీద పెట్టినా, తిరిగి మల్లెపూవును అందుకుంటున్నట్లుగా బహు సున్నితంగా దానిని చేతిలోకి తీసుకున్నా, అద్భుతంగా ఉంటుంది. అంతెందుకు ఆమె ఏపని చేసినా, అదే పనిని మళ్ళీ చేస్తే చూడాలనిపిస్తుంది. ఆమె విశాలమైన నేత్రాలలో దోబూచులాడే బిడియం, బెదురుతనం, అణకువ, వినమ్రత, ఎలాంటివారిలోనైనా ఒక గౌరవ భావాన్ని పొంగింపచేస్తాయి.

రాజారావు ఆమె మెడవేపు చూశాడు. పచ్చగా మెరుస్తుంది మెడ. మెడలో పచ్చ తాడు లేదు. "అంటే అవివాహితే నన్నమాట." అనుకున్నాడు రాజారావు. ఆ భావం అతడికి ఎంతో రిలీఫ్ నిచ్చింది.

కాషియర్ పిలిచాడు రాజారావు టోకెన్ నంబరుని. రాజారావు వెళ్ళి డబ్బు తీసుకున్నాడు.

* * *

మరునాటి సాయంత్రం ట్రిమ్ముగా తయారై, అయిదు గంటలకు అర్ధగంట ముందే వెళ్ళి, బాంకు గేటుదగ్గర బీటు వేశాడు రాజారావు. అయిదు గంటలకు ఒక్కొక్కరే బయటకు రాసాగారు. అందరి కంటే వెనుక ఆమె వచ్చింది. ఆమె ప్రక్కన మరో అమ్మాయిగూడా ఉంది. తీయని పానకంలో బలిసిన పుడకలాగా అనిపించింది రాజారావుకా ప్రక్కనున్న అమ్మాయి.

వాళ్ళిద్దరూ బస్టాపుకేసి నడవసాగారు. జీతం బత్తెం లేకుండా అట్టేపెట్టుకున్న బాడీగార్డులా వెనకినే అనుసరించాడు రాజారావు. బస్టాపు చేరగానే అప్పుడే వచ్చిన బస్సులోకి తన "క్లియోపాత్రా" ఎక్కేసింది. అదృష్టవశాత్తూ "తిమ్మాయి" అక్కడే ఉండిపోయింది. తనూ బస్సులోకి ఎక్కాడు రాజారావు. టికెట్ ఆమె ఎక్కడకు తీసుకుంటుందో తెలీదు గాబట్టి పెర్మ

నల్ పాయింట్‌వరకూ టికెట్ తీసుకున్నాడు.

ఆమె మధ్యలోనే దిగింది. రాజారావూ దిగాడు. ఆమె మెల్లగా ముందుకు నడవసాగింది. తనూ నడవసాగాడు. అతడు ఎంత మెల్లగా నడిచినా, ఆమె అంత మెల్లగా నడవలేకపోతున్నాడు. ఇద్దరి మధ్యా దూరం తరిగిపోయి దాదాపు ప్రక్క ప్రక్కనే నడిచే స్థితికి వచ్చారు. ఇంకో రెండుమూడు నిమిషాల్లో అతడామెను దాటేసి ముందుకు వెళ్ళిపోతాడు. అతనిలో కల్లోలం రేగసాగింది. ఆమెతో ఎలా మాట్లాడాలో ఏం మాట్లాడాలో అర్థం కావటంలేదు. తీరా ఇంతదూరం వచ్చి గప్‌చిప్‌గా వెనక్కు వెళ్ళటానికి మనసొప్పటం లేదు.

రాజారావు సాహసం చేశాడు. ఒక్క అడుగు ముందుకువేసి, ఆమెకు కొంచెం దగ్గరగా వచ్చి, అన్నాడు—మిస్! మీరే మనుకోకపోతే ఒక్క క్షణం మీతో మాట్లాడాలి."

ఆమె ఆగి, తలెత్తి, తన విశాలమైన నేత్రాలను ఇంకా పెద్దవిగా చేసి, అతని కేసి చూస్తూ అంది—"మీరూ. . ." ఆమె కంఠం చాలా సన్నగా, తియ్యగా ఉంది.

"నడుస్తుండండి మాట్లాడతాను. . .నా పేరు రాజారావు. గ్రాడ్యుయేషన్ వరకూ చదివాను. ప్రస్తుతం ఓ గవర్నమెంటు ఆఫీసులో క్లర్కుగా పనిచేస్తున్నాను." అన్నాడు తను పనిచేస్తున్న ఆఫీసు పేరు చెప్పి.

"నాతో పనేమిటో చెప్పారు కారు."

"చెప్తాను. దయచేసి మీ పేరు?"

"దమయంతి."

"దమయంతి! — చాలా చక్కగా ఉంది పేరుకూడా" అని, తనూయించుకుని, మళ్ళీ అన్నాడు. "సారీ! మీరేమీ అనుకోవటం లేదుగా."

"ఎందుకూ అనుకోవటం?"

"నేనిలా మాట్లాడుతున్నందుకు."

"మీ రిప్పటివరకూ ఏమీ మాట్లాడలేదే అసలు."

"ఆ. ఆదే! నాకు ఎప్పుడు ఎలా మాట్లాడాలో తెలియదు. అసలు పుట్టిన తర్వాత ఇంతవరకూ మా అమ్మతోటీ, బామ్మతోటీ, తప్పితే మరో స్త్రీతో మనసు విప్పి మాట్లాడలేదు."

"మీరిప్పుడు నాతో ఏం మాట్లాడాలనుకుంటున్నారు?"

"మీరేమీ అనుకోవటం లేదుగా."


"నేనేమీ మాట్లాడా లనుకోవటం లేదే." తెల్లబోతూ అందామె.

"అదే— వాటైమీన్— చెప్పానుగా నాకు మాట్లాడటం చేతకాదని. దయచేసి ఈ పార్కులోకి వెళ్ళి కూర్చుందాం వస్తారా. ఒక్క ఆయిదు నిమిషాలంటే అయిదే నిమిషాలు. మీతో స్థిమితంగా మాట్లాడాలి. ప్లీజ్. కాదనకండి." అభ్యర్థనగా అన్నాడు రాజారావు.

ఆమెది చాలా మెత్తని హృదయం. తాను దురుసుగా ప్రవర్తిస్తే ప్రక్కవాళ్ళు ఎక్కడ బాధపడతారో అని ఆమె సంకోచం. అంచేత రాజారావు అభ్యర్థనను కాదనలేకపోయింది.

"సరే. పదండి" అందామె.

"థాంక్యు! నాకు తెలుసు—మీరు కాదన



రని. నేను మీకు చాలారిస్కు ఇస్తున్నాను. నాకోసం మీరు చాలా రిస్కు తీసుకుంటున్నారు. కదూ!"

"అబ్బే! లేదు. మరేం పర్వాలేదు."

పార్కులో చాలా మంది జనం ఉన్నారు.

"ఇక్కడ కూర్చుందామా?" అన్నాడు ఆమె అంగీకారంకోసం చూస్తూ.

"కూర్చోండి."

ఇద్దరూ కూర్చున్నారు.

"మీరేమైనా అనుకుంటున్నారా నన్ను గురించి?"

"ఏమీ అనుకోవటం లేదే."

"అహ!—ఏంలేదు. అపరిచితుణ్ణి—హఠాత్తుగా రోడ్డుమీద కనుపించి, ఇలా మాట్లాడి, ఇలా తీసుకొచ్చి, ఇలా కూర్చోపెడితే కొంచెం ఎబ్బెట్టుగా ఉంటుంది. కానీ, మీతో పరిచయం చేసుకోవటానికీ, మాట్లాడటానికీ ఇంతకంటే వేరే మార్గం నాకు దొరకలేదు. ఇది చాలా అసహజంగా వుంది. సహజంగా ఉండాలంటే ఎలా చేయాలో నాకుతెలీలేదు. అందుకని-మీరేమైనా అనుకుంటున్నారేమోనని—"

ఆమె తెల్లబోయి అంది "నేనేమనుకొంటున్నానో అన్నమాట తప్ప మరి మాట్లాడేదేమీ లేకపోతే, దయచేసి నన్ను వెళ్ళనివ్వండి."

"అబ్బెబ్బే! మీరలానే కూర్చోండి. మీతో ఎంతో చెప్పాలని ఉంది. మనసంతా విప్పిచూపాలని ఉంది. కాని ఎలా చెప్పాలో అర్థంకావటంలేదు. కొన్ని కొన్నిమాటల్ని అందంగా, చెప్పీ చెప్పనట్లుగా, స్పష్టంగా చెప్పకుండానే అర్థమయేటట్లుగా చెప్పాల్సి ఉంటుంది. కానీ, నాకలా చెప్పటం తెలీదు. నేనేం మాట్లాడినా, సూటిగా చెరుగ్గడ విరిచినట్లుగా ఉంటుంది. అలా మాట్లాడితే మీకు కోపం వస్తుందేమోనని—"

"కోపమేం రాదు. చెప్పండి ఏమిటో."

"నిజంగా కోపం రాదుగా."

"రాదు."

"నేను మిమ్మల్ని పెళ్ళి చేసుకోవా లనుకుంటున్నాను—మీ రొప్పుకుంటే."

ఆమె చివ్వున తలెత్తి, అతని ముఖం లోకి చూచింది. అప్పటికే ఆమె ముఖం ఎఱ్ఱబడింది. మరుక్షణంలో చటుక్కున అక్కడ నుంచి లేచి, చరచరా అడుగు లేసుకుంటూ వెళ్ళిపోయింది.

రాజారావు బిత్తరపోయాడు. మళ్ళీ ఎన్నికల్లో ఓడిపోయినట్లు ఫీలయ్యాడు. తాను తప్పుగా ఏం మాట్లాడాడో అతనికి ఎంత ఆలోచించినా అర్థం కాలేదు.

* * *

ఆ మరునాడు గూడా రాజారావు ఆమెను అదే చోట కలుసుకున్నాడు. అతడే ముందు మాట్లాడాడు, "సారీ! నిన్న నేను చాలా దురుసుగా 'బిహేవ్' చేశాననుకుంటాను."

"అబ్బే! అదేం లేదు."

"మరెందుకలా కోపంగా వెళ్ళి పోయారు?"

"మీరసలు ఆ ప్రశ్న అడుగుతారని ఊహించలేదు. అది నాకు నచ్చని ప్రశ్న."

"ఏం? మీకు మారేజ్ చేసుకోవాలనే ఉద్దేశం లేదా?"

"మళ్ళీ అదే ప్రశ్న అడుగుతున్నారు."

"సారీ! మీ కిబ్బంది కలిగిస్తే క్షమిం చండి. మీకు యిష్టం లేకపోతే చెప్పవద్దు. కానీ ఈ ప్రశ్నకు జవాబు లేకపోతే నేను అర్థంకాని అయోమయంలో పడతానని గుర్తుంచుకోండి."

ఆమె చివుక్కున తలెత్తి తన పెద్ద నేత్రాలతో అతడిని చూసి అన్నది. "మీ రెందుకు అంతగా బాధపడటం. నేనే చెప్తాను."

"థాంక్స్. చెప్పండి."

"మీలాగే నాకూ వంకరగా చెప్పటం చేతకాదు. సూటిగానే చెప్తాను."

"చెప్పండి. ఐ లైకిట్."

"నాకింతకు క్రితమే వివాహమైంది."

రాజారావు బిత్తరపోయాడు. క్షణం ఆగి, అన్నాడు. "మరి మీ మెడలో తాళి బొట్టు లేదేం?"

"ముఖం మీద బొట్టుకూడా లేదు. చూడలేదా మీరు?"

"అంటే అంటే "

సమాధానంగా ఆమె కంటనీరు తిరి గింది.

* * *

ఆ తర్వాత రాజారావుకు ఆమెను గురించి పూర్తిగా తెలిసింది.

ఆమె భర్తతో ఒక్క సంవత్సరం కాపురం చేసింది. బిడ్డలయితే కలుగలేదు. అతడేదో మంచి ఉద్యోగంలోనే ఉండే వాడట. అతడు పోయాకనే ఆమెకీ ఉద్యో గం వచ్చింది. ప్రస్తుతం ఆమెతో ఆమె ముసలి తల్లిదండ్రులూ, అత్తగారూ ఉంటున్నారు. ఆమె మామగారు చాలా కాలం క్రితమే కీర్తిశేషులయ్యారు. ఆ కుటుంబానికి ఆమే ఆధారం.

ఈ విషయాలు తెలుసుకున్న తరువాత రాజారావుకు ఆమె మీద ఒక విధమైన జాలి కలిగింది. ఆమె జీవితంలో వంచింప బడింది. విధిచేత దగా చేయ బడింది. చూడగానే ఎక్కడలేని అను



తిలక్ దర్శకత్వంలో ఆంధ్ర ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రం 'కొల్లేటి కాపురం'లో కృష్ణ, ప్రభ.

రాగాన్ని ఉప్పొంగింప జేసే ఆమె కన్నుల వెనుక ఎంత శోకం! ఎంత శోకం! అంత నిబ్బరంగా, అంత హుందాగా ఉండే ల అందాల రాణికి ఎంత కష్టం! ఎంత కష్టం!!

ఆ అందాన్ని స్వంతం చేసుకోలేక పోతే తన జీవితానికి సార్ధకత లేదనిపించింది రాజారావుకి. అది ప్రేమ కావొచ్చు, ఆరాధనకావొచ్చు, కామం కావొచ్చు,— అతడిలో మాత్రం ఆమెను వొదులుకోవటం తనకు సాధ్యం కాదనే భావం చోటు చేసుకుంది.

"మీ కధంతా తెలుసుకున్నాక, మిమల్మి మారేజి చేసుకునేందుకు అభ్యంతరమున్నది నాకేమీకనుపించలేదు" అన్నాడు రాజారావు దమయంతిని కలుసుకుని.

ఆమె విస్మయంగా అతని ముఖంలోకి చూచింది. ఆమె విశాలనేత్రాలు ఇంకా విశాలమయాయి. ఆ కన్నుల్లోకి చూస్తూ తాను జీవితాన్ని రమణీయంగా గడిపేయగలడనిపించింది రాజారావుకు.

ఆమె మొదట నమ్మలేనట్లుగాచూచింది. ఆ తర్వాత రాజారావును ఎనలేని పూజ్యభావంతో చూసింది. ఆ తర్వాత నును సిగ్గుతో తలను వంచుకుంది.

"నేను చాలా అదృష్టవంతుణ్ణి." అన్నాడు రాజారావు తృప్తిగా.

* * *

"నిన్న సాయంత్రం పురోహితుణ్ణి కలిశాను." అన్నాడు రాజారావు.

"ఎందుకు?" ఏమీ తెలియనట్లు అడిగింది దమయంతి.

"అనుకున్నది జరగనప్పుడు ఎందుకయితేనేం?"

"ఇంతకీ ఏమయిందేమిటి?"

"పిలక పీకేయాలనిపించేంత వరకూ అయింది."

"ఎందుకు? మీరు అంటించుకోవటానికా?"

"నీకు నవ్వులాటగానే ఉంటుంది."

"నవ్వనుగానీ, మీ పిలకలాట వెనుక కథేమిటో చెప్పండి కొంచెం."

"నాలుగు నెలలవరకూ ముహూర్తాలు లేవన్నాడు."

"పాపం ముహూర్తాలగ్గూడా స్కేర్సిటీ ఉంది కాబోలు. ఆయనేం చేస్తాడూ?"

"అక్కడికీ అడిగాను. ఏదో వీలు చూచుకుని, ఎలాగైనా ఒక నెలలోగా చూడమని."

"చూడనన్నాడా?"

"చూస్తానన్నాడు. పంచాంగ మంతా తిరగేసి చూశాడు కూడా. చూసి 'లేవండీ' అన్నాడు పళ్ళికిలిస్తూ."

"దక్షిణ ఎంతిచ్చారు?"

"రూపాయి."

"అయిదు రూపాయలివ్వొచ్చు—పంచాంగమంతా తిరగేసినందుకు, 'పంచ' అంటే అయిదుకదా. మర్యాదగా రేపు ప్రొద్దున్నే వెళ్ళి మిగిలిన నాలుగూ ఇచ్చి రండి."

"రేప్రొద్దుటి వరకూ ఏం ఖర్మ? నిన్న సాయంత్రమే ఇచ్చిఉండే వాణ్ణి. అయిదు కాదు—పదిరూపాయలు—నెల రోజుల లోపల ముహూర్తం ఉందని చెప్తే."

"అంత తొందరగా ఉందా అబ్బాయి గారికి పెళ్ళికోసం."

"ఇప్పటికిగాని అర్థం కాలేదన్నమాట నీకావిషయం."

"నాలుగు నెలలు ఆగొచ్చులెండి. ఏం ఫర్వాలేదు."

"బోలెడంత పర్వా ఉంది. లేకపోవట మేమిటి? నువ్వేమో కొంపలు చిక్కిపో తున్నట్లుగా పెళ్ళయేవరకూ దూరం దూరం అంటూ మడికట్టుకుంటుంటివి. అలా మడి కట్టుకోకుండా ఉంటే పర్వా ఏమీ ఉండదు. ఏమంటావ్ మరి?"

"అదుగో మళ్ళీ పాతపాటే. ఆ మాటలు వద్దని ఎన్నిసార్లు చెప్పినా వినరు గదా." చిరుకోపం ప్రదర్శిస్తూ బుంగ మూతి పెట్టిందామె.


"అబ్బ! నీ మూతి ఇప్పుడు భలేగా ఉంది."

"పొండీ."

"అంటే రండీ అనేగదూ అర్థం?"—అంటూ అతడు మీది మీదికి రాబోయాడు. ఆమె దూరం దూరం అంటూ ప్రక్కకి జారుకుంది.

మరో రోజున ఇద్దరూ రాజారావు గదిలో చెరో కుర్చీలో కూర్చుని ఉండగా దమయంతి హఠాత్తుగా అడిగింది. "మీకు సాహిత్యమంటే ఇష్టంలేదా?"

"అదంటే నీకు ఇష్టమో కాదో చెప్పు ముందు." అన్నాడు రాజారావు.



"నాకు చాలా ఇష్టం."

"అయితే నాకూ అంతే."

"మీకు ఏ రచయిత అంటే ఇష్టం?"

"నీ కెవరు ఇష్టమో చెప్పు ముందు."

ఆమె ఏదో పేరు చెప్పిఅన్నది. "ఆమె రచనలంటే నాకు చాలా ఇష్టం. మీకో?"

రాజారావు కొద్దిగా ఆలోచించి, తల పంకించి అన్నాడు. "నువ్వు చెప్పిన పేరు నేనెప్పుడూ విన్లేదు. ఇంక ఆమెను గూర్చి నాకేం తెలుస్తుందీ?"

"పోనీలెండి. మీకు తెలిసిన వాళ్ళలో ఎవరంటే ఇష్టం?"

"నువ్వంటే ఇష్టం."

"నా సంగతి కాదండీ ..."

"ఎందుక్కాదు? నాకు నీ సంగతే కావాలి."

"అబ్బ! మీరొట్టి రోడ్డు రోమియో." ఆమె చిరుకోపంతో అన్నది.

"కరక్టే. నేను రోమియో, నువ్వు జూలియట్."

"అదేం కాదు. వాళ్ళకధ విషాదాంతం. మనదలా కాదు కాబట్టి పోలిక కుదరలేదు."

"అయితే నేను మజ్నూ, నువ్వు లైలా-నోనో. ఇదీ ట్రాజిడీయే. కాబట్టి నేను దేవదాసు, నువ్వు—నాన్సెన్స్! అసలీ రచయిత లెవరికీ బుద్ధిలేదు. ప్రేమ కధలన్నీ ట్రాజిడీలు చేసి రాసిపారేశారు. కనీసం ఉల్లాసంగా చెప్పుకోటానికైనా ఒక్క—కామెడీ ప్రేమకధ రాయలేదు."

అతడలా ఉడుక్కుంటుంటే, ఆమె నవ్వు ఆపుకుంటూ అన్నది. "పోనీ, మీరు రాయండి ఓ ఘూటైన ప్రేమ కథ."

"కరెక్ట్. గుడ్ ఐడియా. ఎవరూ రాయకుండానే తయారౌతుంది కధ. నువ్వు దమయంతివి. నేను రాజారావుని. ఈ దమయంతీ రాజారావుల కధ రాబోయే

తరాల్లో ప్రేమజంటలకు ఒక ఆదర్శమౌతుంది. మన కథలోకి ట్రాజిడీ రానేరాదు. ఫుల్ కామెడీ టోటల్ ప్లెజర్స్! ఓకే!"

అతడలా పూర్తి ఆత్మస్థైర్యంతో మాట్లాడుతుంటే ఆమె తృప్తిగా అతని కేసి చూస్తూ ఉండిపోయింది. ఆ విప్పారిన నేత్రాలనూ, ముగ్ధ మనోహరంగా ఉన్న ముఖాన్నీ చూస్తూ మెల్లగా దగ్గరకు రాసాగాడు రాజారావు. ఆమె "దూరం దూరం" అని లేచిపోయింది.

ఇలాంటివి ఎన్నో సంఘటనలు. అతడు దగ్గరకు రాబోవటం—ఆమె దూరం దూరం అని పారిపోవటం.

అలా ఎన్నాళ్ళు? ప్రేమకు పర్యవసానం ఏమిటి, ఉడుకు రక్తంలో ఉన్న యువతీ యువకుల చిత్తప్రవృత్తి ఎట్టిది? వారి హృదయ స్పందన ఎట్టిది?

ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం సైంటిఫిక్‌గా చెప్పవచ్చు.

ఒక అయస్కాంతం యొక్క ఉత్తర ధృవాన్నీ, వేరొక అయస్కాంతం యొక్క దక్షిణ ధృవాన్నీ వీలయినంత దూరంగా ఉంచాలి. ఆ రెండింటినీ దగ్గరకు తెచ్చే కొద్దీ వాటి మధ్య ఆకర్షణ పెరుగుతుంది. ఇంకా ఇంకా దగ్గరకు తీసుకొస్తూ ఉంటే, ఒక పరిధిలోకి వచ్చాక, ఇక వాటి నెవరూ దగ్గరకు తీసుకురానవసరం లేకుండానే, వాటంతటవే ఒక దానివైపుకు మరొకటి జరిగి, రాక్కున అతుక్కుపోతాయి.

వాళ్ళిద్దరి విషయంలోనూ అంతే జరిగింది.

* * *

నాలుగు నెలలు గడిచిపోయాయి. ఒక రోజు దమయంతి హడావుడిగా రాజారావు దగ్గరికొచ్చి, అతడి చెవిలో నోరుపెట్టి, "నేను వట్టిమనిషిని కాను" అని చెప్పింది. ఒక్కసారిగా రాజారావు కేమీ అర్థం కాలేదు. ఆమె అసలు విషయం వివరంగా చెప్పాక రాజారావుకు పరమ సంతోష మేసింది. ఇంక తమ వివాహానికి ఆలస్యం జరగటానికి ఎంత మాత్రమూ వీల్లేదంది దమయంతి. "సరే సరే"నన్నాడు రాజారావు. ఇంటి దగ్గర తల్లిదండ్రులతో చెప్పటానికి ఆ రోజే రైలెక్కాడు.

హఠాత్తుగా ఇంటికి వచ్చిన రాజారావును చూచి ఇంట్లోవాళ్ళందరూ ఆశ్చర్యపోయారు. "మేం నీకోసమే కబురు చేద్దామనుకుంటున్నాంరా" అన్నది రాజారావు తల్లి జానకమ్మ.

"ఎందుకూ?"అనుమానంగా అడిగాడు రాజారావు.

"ఎల్లుండి. మనం పెళ్ళి చూపులకు వెళ్ళాలి నాయనా."

"ఎవరికి పెళ్ళి? ఏమా కథ?"

"ఇంకెవరికిరా పిచ్చి సన్నాసీ. ఆ హోటళ్ళ తిండితిని ఎలా చిక్కిపోయావో చూడు. కరణంగారి అమ్మాయి రేణుక తెలీదుట్రా నీకు?అయినా నీకేంతెలుసులే—మొన్నటివరకూ పెదతల్లి దగ్గర పెరిగింది."

రాజారావు ఏమీ మాట్లాడలేదు. "వాళ్ళ ప్రయత్నాలలో వాళ్ళున్నారన్నమాట! తానిప్పుడు తొందరపడకూడదు. జాగ్రత్తగా అట్నుంచి నరుక్కురావాలి." అనుకున్నాడు. ఆ రోజూ, ఆ మరునాడూ గూడా, తన ప్రస్తావన ఇంట్లో ఎత్తలేదు. అనవసరంగా రభసకావటం అతడికిష్టం లేదు. మరునాడు ఆ పెళ్ళిచూపులకు వెళ్ళి

పిల్ల నచ్చలేదని చెప్తే సరిపోతుంది—అని నిర్ణయించుకున్నాడు.

ఏమీ ఎరుగనట్లుగా, అతి మామూలుగా తల్లిదండ్రులవెంట పెళ్ళిచూపులకు వెళ్లాడు రాజారావు. రేణుకను చూచాక, తాను చెప్పాలనుకునే 'సాకు' సబబుగానే ఉంటుందని తృప్తిగా నిట్టూర్చాడు. రేణుక చామన చాయలో అతి సామాన్యంగా ఉంది. ప్రపంచంలో ఆడపిల్లలను అందమైన వాళ్ళు, సాధారణరూపులు, అందవిహీనులు, అనే మూడు తరగతులుగా విభజిస్తే, రేణుకను నిరభ్యంతరంగా మూడో తరగతిలోకి చేరవచ్చు.

అప్పుడు రాజారావుకు దమయంతి గుర్తుకువచ్చింది. దమయంతి అప్సరస! మహారాణిగా పుట్టి ఉండవలసినది!

రాజారావూ, రేణుకా, ఇద్దరూ ఒకరి నొకరు చూచుకుంటూండగా పెద్దవాళ్ళు వాళ్ళ వ్యవహారాలేవో మాట్లాడుకుని, కట్నం ముప్పైవేల దగ్గర తేల్చిపడేశారు. పైగా రేణుకను పెంచుకున్న పెదతల్లికి పిల్లలులేరు. ఆమె తాలూకు రెండెకరాల భూమీ, ఆపైన మిగిలిన వస్తువులూ.

రాజారావుకు కళ్ళు తిరిగాయి!

అప్పుడతని కన్నులముందు దమయంతీ, రేణుకా, ఇద్దరూ తిరిగారు.

దమయంతి విధవ. ఎవరితోనో సంవత్సరం కాపురం చేసింది. (ఈ రెండు అభ్యంతరాలూ అతడి కింతకు ముందు కనపడలేదు.)" రేణుక కన్నెపిల్ల. అనాఘ్రాత పుష్పం. పైగా ముప్పైవేలు! డబ్బుకన్నా విలువైనది వేరే ఏముంది ఈ రోజుల్లో."

"గుడ్‌గాడ్! ఒకటా రెండా, ముప్పైవేలు! థర్టీ థౌజండ్! ఫాంటాస్టిక్ ఆఫర్!!

"ఎందుకూ ఆలస్యం? తాంబూలం అందుకున్నానురా అబ్బాయ్" అన్నాడు రాజారావు తండ్రిగారు—తనయుడి అంగీకారంకోసం చూస్తూ.

రాజారావుకీ అంగీకారం తెలిపేందుకు అభ్యంతరం కనపడలేదు!

యువకులు సైతం డబ్బుకోసం గడ్డి తినటమూ, ఆడపిల్లలు మోసపోవటమూ జరుగుతూనే ఉన్నాయి సమాజంలో. బహుశా ఆ ప్రేమలు నిష్కల్మషమైనవి కాకపోవచ్చు. లోకంలో తీయగా మాటలు చెప్పేవాళ్ళూ, మంచిగా కనిపించేవాళ్ళూ అందరూ నిజంగా మంచివారేనని నమ్మటం బుద్ధి తక్కువతనం. వయస్సుకు సంబంధించిన ఆకర్షణకూ, మనస్సుకు సంబంధించిన కామవాంఛకూ ప్రేమ అని పేరు పెట్టుకున్నా, అది నిజంగా ప్రేమే అని నమ్మినా—అది పరిష్కారంలేని పొరబాటే అవుతుంది. ఎటొచ్చీ ఇలాంటి విషయాల్లో మోసం చేసినవాడికి మోసగాడు అనే మచ్చ మిగలదు. మోసం చేయబడినవాళ్ళకే మచ్చగూడా మిగుల్తుంది. ఇంతకంటే హృదయవిదారకం ప్రపంచంలో మరేమీ ఉండదు. ఇంతకంటే మహాదారుణంగూడా మరేమీ ఉండదు.

రాజారావులాంటి నీచులకు భగవంతుడే శిక్ష విధిస్తాడో తెలియదు.

★

[క్షమించండి! ఎంతో ఓర్పుతో యీ కథ చదివినందుకు కృతజ్ఞతలు. ఇది నా కథ. ఈ నా కథ ముందుతరాల వారికి గుణపాఠంగా చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోవాలి. నాలాంటి దౌర్భాగ్య పరిస్థితి భూమి మీద ఏ ఆడపిల్లకూ ఎప్పుడూ కలగకూడదు. భగవంతుడనేవాడు ఉంటే ఆ తండ్రిని నేను కోరుకునే చిట్టచివరి వరం ఆ వొక్కటే-ఆ వొక్కటే!

—"దమయంతి"]

యజమాని

"రేటు పెరిగిందా?"

"అన్నింటిలాగే."

"నీ విలువ పాతిక రూపాయలా?!"

"వయసు లేతది కనుక!"

"పెరిగితే ..."

"తగ్గొచ్చు"

"మోజుపడితే ."

"పెరగొచ్చు."

"ప్రియ"

"బాంధవి "

"ఓం. ప్రియబాంధవి! ఇలారా.. ."

" . "

"ఇంకా దగ్గరగా "

"... . .."

"నెలకు నీ కెంత వస్తుంది?"

" ముప్పది పాతికలు."

"అంతా నీ కోసమేనా? "

"ఉంహుం."

"మరి. నీవాళ్ళు ఎవరైనా ఉన్నారా?"

"లేరు. నా చిన్నప్పుడే పోయాడు నాన్న. మిగిలిన అమ్మను కూడా ఓ పాడు జబ్బు తినేసింది రెండేళ్ళ క్రితమే "

"మరి నీ ఆదాయం "

"మా యజమానికి సగం "

"యజమానా?!"

"అవును మీరిక్కడకు వస్తున్నప్పుడు ఎదురైన ముసలమ్మే."

"ఆమె కెందుకివ్వాలి?!"

"ఈ నీడ నిస్తుంది కనుక "

" ...నేనా నీడనిస్తాను. నాతోరా."

"అంటే?!"

"నిన్ను నేను పెళ్ళి చేసుకుంటాను."

" "

"మాట్లాడవేం ఇష్టం లేదా?"

"ఇలాంటి ప్రశ్నలకేం సమాధానం ఇవ్వాలో మా యజమాని చెప్పలేదు."

"నేనామె అనుమతి పొందే నిన్ను తీసుకు వెళ్తాను."

" "

"ఇష్టం లేదా?"

"ఏమిటి?"

"నాతో రావడానికి"

"మీ వాళ్ళు ."

"ఫర్వాలేదు. వాళ్ళ ఆధారాన్ని నేనే."

"మీరే పని చేస్తున్నారు?"

" ఏమీ లేదు."

"అంటే?!"

" నిరుద్యోగిని."


"మరి .మీకు నేనో భారాన్ని .

"కావు .నీవు మా ఇంటిలో అడుగు పెడితే చాలు. . బ్రతకగలం ."

"ఎలా? "

". . ఇక నుంచి నేనే నీ యజమాన్ని కనుక . "

— అన్వేషి



సీరియల్

జై మంగళా

ఎ. శ్యామలారాణి

జరిగిన కథ: చిన్నతనంలోనే తల్లి దండ్రుల్ని పోగొట్టుకున్న మంగళకు అండగా నిలిచి ఆమె ఆస్థిపాస్తుల్ని సంరక్షించి ఆదరించాడు చౌదరి. రామం కుటుంబంలో దాదాపు ఒక మనిషిగా మసలేది మంగళ. రామం భార్య గౌరి అంటే ఎంతో అభిమానం. రామం తమ్ముడు రాజంటే ఎంతో అనురాగం ఆమెకు. రాజు చదువుకు డబ్బు సాయం చెయ్యా డానికి తనకున్న ఒక్క ఆధారమూ అయిన యిల్లు అమ్మేసింది మంగళ. పట్నంలో పెరిగి చదువుకున్న గౌరి, మురళీబాబును ప్రేమించీ అతన్ని పొందలేక పోయిందన్న విషయం ఒక సందర్భంలో గౌరే చెప్పింది మంగళకు. ఇల్లు అమ్మిన మంగళని తన యింట్లోనే వుండ మన్నాడు రామం. మురళీబాబు వచ్చి గౌరిని కలుసుకొన్నాడు. గౌరి పిన్ని ఆడిన దుర్మార్గపు నాటకం కారణంగా మురళీబాబు తనను చేసు కోలేక పోయాడని తెలిసిన గౌరి కలత చెందింది. తన స్నేహితురాలు కృష్ణవేణిని పడుపువృత్తిలోకి దింప ప్రయత్నిస్తున్న ఆమె తల్లికి నచ్చచెప్పి కాపాడింది మంగళ. కృష్ణవేణిని పొందాలని చూసిన రంగనాథానికి బుద్ధి చెప్పింది మంగళ. హఠాత్తుగా రామం మరణిం చాడు. ఆ బాధ తట్టుకోలేని రాజు మనశ్శాంతికోసమని చెప్పి గమ్యం లేని యాత్రకు బయల్దేరాడు. రంగనాథం మంగళపై పగబట్టాడు. డబ్బు చిక్కులు ఎక్కువై సతమత మవసాగారు మంగళ, గౌరి. కన్నకు ప్రమాదకరమైన జబ్బు చేస్తే మురళీబాబు వైద్యంచేసి ఆదు కొన్నాడు మురళీబాబు, గౌరిల మధ్య అక్రమ సంబంధా న్నారోపించి గ్రామస్థుల మధ్య నిందితులుగా నిలబెట్టాడు రంగనాథం. మంగళ ఆ అవకాశాన్ని ఉపయోగించుకొని మురళీబాబు, గౌరిల వివాహం జరి పించింది. మురళీబాబు గౌరినీ, కన్ననూ తీసికెళ్ళిపోయాడు. రాజు తిరిగొచ్చాడు.



కళ్ళు మూసుకుని, వాలు కుర్చీలో పడుకున్న చౌదరికి మెలకువ రాకుండా ఎత్తెత్తి అడుగులు వేసుకుంటూ, మెల్లగా మేడ మెట్లెక్కడం ప్రారంభించింది మంగళ. చౌదరి చిన్నగా కళ్ళు తెరచి, పిల్లిలా జారుకుంటూన్న ఆ పిల్లని చూసి, చిన్నగా నవ్వుకుని, మళ్ళీ కళ్ళు మూసేసుకున్నాడు, ఏమీ ఎరగనట్టుగా.

మేడమీది నుంచి పియానో శ్రావ్యంగా విన్పిస్తూంది. 'అరె మెట్లబల్ల ఇప్పుడెంత బాగా వాయించేస్తూందో వసు!' అనుకుంది. మంగళ సంబరంగా 'ఛీ 'మెట్లబల్ల' అంటే వసు నవ్వుతుంది. 'పీ-ఆనూ— పీయానూ' అని ఉచ్చరించుకుంటూ గదిలో ప్రవేశించింది.

వసుమతి అతి చాకచక్యంగావాయిస్తూ, ఆనందంలో లీనమైపోతూంది. మంగళ కాలి మువ్వలతో లయ వెయ్యసాగింది.

''ఎలా ఉంది మంగళా?'' పాట పూర్తిచేసి వెనుతిరిగింది వసుమతి.

''బ్రహ్మాండంగా ఉంది. ఇప్పుడు చాలా బాగా వాయిస్తున్నావు నువ్వు!" వసుమతి కళ్ళు మెరిసాయి. "వాయించనూ మరి? పాపం ఎంతో శ్రమపడి జగదీశ్ నేర్పిస్తే! నువ్విప్పుడు విన్నదేమిటో తెలుసా? ఇంగ్లీష్ ట్యూన్‌లో హిందీ సాంగ్ నేను వాయిస్తేనే ఇంత బాగుందంటున్నావా? ఇకతను వాయిస్తే అడిగేవా?''


ఇంగ్లీష్ ట్యూనూ, హిందీ సాంగూ మంగళ బుర్రకెక్కలేదు. 'జగదీసెవరూ?' అంటూ భ్రుకుటి ముడిచింది.

"ఊఁ ఎవరంటే ఏంచెప్పనూ? స్నేహితుడనుకో ఎంతో మంచివాడు, ఎంతో తెలివైనవాడు—అన్నిటినీ మించి అతని అందం చూస్తే ఒక్కసారి మూర్ఛపోతారెవరయినా!'' కనుబొమలెగరేసి మరీ చెప్పింది.

"ఏమిటీ? రాజుకంటే అందంగా ఉంటాడా?'' ఉక్రోషం దాచుకుంటూ అడిగింది మంగళ. 'నక్క ఎక్కడ నాగలోకమెక్కడ?' అందామని నోటి వరకూ వచ్చినా, అలా అంటే మంగళ సివంగిలా మీదపడి రక్కేస్తుందేమోనని భయపడింది వసుమతి.

'రాజా? అబ్బే రాజుకేం తక్కువ?' అంది. మంగళ ముఖం విప్పారింది. "కాని అందం ఒక్కటీ ఉండగానే సరికాదే మంగళా ఆ అందాలకు మెరుగులుపెట్టే స్టైలూ, సున్నితమైన అలవాట్లూ. అభిరుచులూ కూడా ఉండాలి. ఉదాహరణకి- రాజునే తీసుకో ఎంత చదువుకున్నా రాజు పల్లెటూరి వాడే. ఇక్కడికొస్తూనే ఏహేయ్ అనుకుంటూ బండి తోలడం తప్పితే మరో 'హాబీ' లేదతనికి. రేపు అతనికే విదేశాలు వెళ్లే ఛాన్స్ వస్తుందనుకో, ఇన్నాళ్ళుగా అలవాటైన పల్లెటూరి బుద్ధులొక్కసారిగా పొమ్మంటే పోతాయా? అప్పుడంతా నవ్వుతారు!"

మంగళకి క్షణక్షణానికీ ఉడుకు బోత్తనం ముందు కొస్తూంది. "ఏం మన గోవిందు వెళ్ళలేదేంటి? గోవిందు మాత్రం ఈ పాలెంవాడు కాడేంటి?'' ఇక, వసు



పొగరణగాలన్నట్టు చూసింది.

వసుమతి తమాషాగా నవ్వింది. "అవునే తల్లీ! వాడూ ఈ పాలెంవాడే, నేనూ ఈ పాలెందాన్నే కాని అక్కడే తేడా! పైకి పచ్చి తెలుగువాడిలా కనిపించినా వాడివన్నీ . ఇంగ్లీషు బుద్ధులే! నా అంచనా తప్పు కాకపోతే, వస్తున్నప్పుడు కూడా ఒక 'దొరసాన్ని' వెంటబెట్టుకు రాకపోతే చూడు, వాడు!"

"ఆఁ!" పక్కలో పిడుగు పడ్డట్టదిరి పడింది మంగళ. గోవిందెవరో దొర సాన్ని వెంటబెట్టుకొచ్చినట్టు, కృష్ణవేణి తల బాదుకుని ఏడుస్తున్నట్టూ అనిపించింది.

"ఎందుకంత ఎగిరిపడ్డావ్?" చిలిపిగా అడుగుతూంది వసుమతి.

మంగళ కంగారు దాచుకుంటూ అంది. "అబ్బే—మరేం కాదు. మరి .మరి ... నాన్న ఒప్పుకుంటారా?"

"ఒప్పుకోరు చస్తే ఒప్పుకోరు 'ఎవ తివే నువ్వు నడూ బయటికి!' అని కస్ర పుచ్చుకుంటారు.

"అప్పుడు?" ఈసారి గోవిందు పక్కన కృష్ణవేణిని ఊహించుకుంది మంగళ,

"ఉమ్మెత్తపువ్వులా ముడుచుకుపోయి 'మా తప్పులు మన్నించి, నన్నీయింట్లో దాసిగా నైనా బతకనివ్వండి మామగారూ!' అంటూ పాదాలు పట్టుకుందికదేమీ తెలుగు పల్లెటూరి వాజ పెద్దమ్మకాదు —

'మైడియర్ ఫాదరిన్లా! హి ఈజ్ మై హాస్బెండ్ అండ్ అయామ్ హిజ్ బెటరీ హాఫ్! హూ ఆర్ యూ టు ఇంటర్ఫియర్ ఇనవర ఫైర్స్? ప్లీజ్ షటప్ అండ్ మైండ్ యువర్బిజినెస్!' అంటే ప్రియమైన మామగారూ! వీడు నా మొగుడు నేను వీడి పెళ్ళాన్ని మా విషయాల్లో జోక్యం కలిగించుకుందికి • నువ్వెవడివి? దయచేసి,



నోర్మూసుకుని నీ పనేదో నువ్వుచూసుకో' అంటుంది." అన్నది వసుమతి.

"మరి నువ్వన్నట్టు గోవిందు వెనక వచ్చింది ఒక తెలుగు పల్లెటూరి వాజ పెద్దమ్మే అయిందనుకో! అప్పు డేమిటి గతి?" లోపలి భయాన్ని కప్పి పుచ్చుకుంది ముఖానికి నవ్వు పూత పూసుకుంది మంగళ.

"గతా? అధోగతి! నేను ముందు చెప్పిందే!" అంటూ షోగ్గా పియానో కేసి తిరిగింది వసుమతి.

ఎంత ఆపుకుందామనుకున్నా ఆగకుండా మంగళ కళ్ళంట చివ్వున నీరు చిప్పిల్లింది.

"అదేమిటే మంగళా! ఏమిటా ఏడుపు ఏదో ఊసుపోక్క సరదాకి నేనంటే, అది కాస్తా నిజమైనట్టూ అప్పుడే ఏదో ఘోరం జరిగిపోతూన్నట్టూ, ఆ వెళ్ళగొట్టబడుతూన్నది. నీ అక్కో, చెల్లెలో అన్నట్టు ఆ శోకాలేమిటే తల్లీ!" అంటూ నవ్వడం ప్రారంభించింది వసుమతి.

మంగళకి తన తెలివితక్కువ అర్థమయి చచ్చేంత సిగ్గేసింది.

"ఏమైనా నువ్వు ఇమోషనల్ క్రీచర్ వే!" ఇంకా నవ్వుతూంది వసుమతి.

"ఏయ్! నన్నేదో తిడుతున్నావ్!" పిగ్గుని కాస్తా కోపంగా మార్చుకుంది మంగళ.

"తిట్టలేదే గ్రహమా! వట్టి పిచ్చిదానివి అంటున్నా. పైకి నువ్వు చూపించే దంతా వట్టి మేకపోతు గాంభీర్యం మనసు వెన్న" మంగళకేసి ప్రేమగా చూస్తూ తనపైట చెంగుతో కళ్ళు తుడిచింది వసుమతి.

పనిపిల్ల నాగరత్నం తపతప మెట్లెక్కి పరుగెత్తుకుంటూ వచ్చింది.

"మంగమ్మ .మంగమ్మ! రాజుబాబొచ్చేసినాట్ట! నీ కోసం వెతుకుతున్నారు. ఎల్లు బేగి!" అంది ఒగర్చుకుంటూ.

ఆ మాట వింటూనే, లేడి మూడే కాళ్ళని గెంతిందన్నట్టు, వసుమతితో చెప్పా చెయ్యకుండా చెంగున దూకి, రెండు మూడేసి మెట్లమీదనుంచి ఒక్కొక్క దాటు వేసుకుంటూ పరుగు ప్రారంభించింది మంగళ. ఒకచోట పడబోయి, తమాయించుకుని, గేటు దాటి పరుగెడుతూన్న మంగళను చూసి "ఏమయిందే దానికి?" ఆతృతగా నాగరత్నాన్నడిగేడు చౌదరి.

"రాజొచ్చాట్టనాన్నా! అదీ దాని సందడి!" నవ్వుకుంటూ వచ్చి చెప్పింది వసుమతి.

* * *

మంగళ ఇటూ అటూ చూడకుండా బాణంలా దూసుకుపోతూంది. ఇప్పుడు మంగళ హృదయంలో రాజు వచ్చిన ఆనందం తప్ప అన్య విషయాలేమీ లేవు.

పాలేరు అప్పిగాడు వెనుక నడుస్తూంటే, హుందాగా చేతికర్ర తిప్పుకుంటూ, చెరువుగట్టున వాహ్యాళికి వచ్చిన రంగనాథం, తారాజువ్వలా దూసుకుపోతూన్న మంగళను చూసి, ముక్కుమీద వేలేసుకుని అట్టే నిలబడ్డాడు.

"వయసులో ఉన్నపిల్ల- పెళ్ళికావలసి ఉంది- ఒంగీ, లొంగీ తిరగవలసింది



బాపు సృష్టించిన మరో మంచి పౌరాణికం 'సీతాకళ్యాణం'లో
మమత, సత్యనారాయణ.

పోయి సిగ్గు, లజ్జ లేకుండా ఆ పరుగేటి! పోగరుమోత్తనంగాపోతే!" అన్నాడు. ఆ రోజు సర్వమంగళాదేవి గుడిముందు జరిగిన గొడవ తర్వాత, రంగనాధానికి మంగళ మీద మరింత కసిగా ఉంది. నలుగురి ముందూ ఆ రోజు తనే అవమానింపబడినట్టు నానా బాధాపడుతున్నాడు. ఎవరో రైతు నాగలి భుజాన్నేసుకుని ఎదురుపడి, "దండాలు మునసబ్బాబూ!" అన్నాడు.

"సర్లేగాని మంగమ్మెందుకలా పరుగు లెడుతూందిరా? ఏమన్నా దయ్యమదీ పట్ట లేదు కదా!" వ్యంగ్యంగా అన్నాడు.

"అదా- రాజుబాబొచ్చేసినాట్ట బాబూ! ఏటయిపోనాడో అనుకున్నాం" సంబరంగా అంత ముఖం చేసుకుని చెప్పేడు.

"ప్చ్, పాపం! వెట్టి నాగమ్మ ఆ వదిన గారు చేసిన పని తెలిసి ఎంత కుమిలిపోతున్నాడో ఏమో!" ఎక్కడలేని జాలి ప్రకటించాడు రంగనాధం.

"పోన్నే బాబూ, ఏదో ఆ 'మంగమ్మ' దరమ్మానని పెల్లంటూ ఆడినాడు. నేపోతే ఇంకా గాచ్చారపై(పోను!" అన్నాడు వెనుకనున్న అప్పిగాడు.

"నోరు ముయ్యరా డొక్కచీరితే అక్షరం ముక్కలేని నువ్వా చెప్పడమేను అది పెళ్ళన దెవడంటాడురా? ఓబొట్టు చుక్క తగిలించి లేవదీసుకుపోతే అది పెళ్లా! అదే పెళ్ళయితే, జనమంతా వెర్రి వాళ్ళట్రా యింతంత డబ్బు ఖర్చుపెట్టి పెళ్ళిళ్ళు చెయ్యడానికి! పురోహితులూ మంత్రాలూ, మాంగల్యం ఇవన్నీ తమా



షాకి అనుకుంటున్నారు కాబోలు! ఏదీ నీ కూతు ర్నిలా ఎవడేనా, లేవదీసు కెళ్తే ఊరుకో చూద్దాం. అది పెళ్ళంటావుగ్రా నువ్వు! నీలాంటి చవట గాడిదలందరూ ఆ వేళ క్కడచేరి, మంగళ వేసిన కనికట్టులో షడ్డారంతే" రంగనాధం ధుమ ధుమలాడేడు.

"బాబు సెప్పినదీ కరకటే!" అన్నాడు రైతు.

రంగనాధం చెయ్యి మీసం మీదకు పోయింది అనుకోకుండా.

"అసలింతకీ ఈ కరువులు, దరిద్రాలు, పంటలు పండక పోవడాలు, బావులెండి పోవడాలు, పిల్లలెక్కువయి పోవడాలు, వీటన్నిటికీ కారణమేమనుకుంటున్నావ్రా? ఇలాంటి అపచారపు పనులే! అందునా— అవ్వ-హవ్వ- అమ్మవారి గుడిముందు ఊళ్ళో ఒకళ్ళు చెడినా దాని పాపం ఊరి మొత్తానికి తగుల్తుందిరా- లేకపోతే ఉన్న ట్టుండి ఆ పాపపు కృత్యం, జరిగిన మర్నాడే, మహలక్ష్మిలాంటి మా పాడి ఆవు ఎందుకు చచ్చిపోతుంది చెప్పు. నేను ఊరి పెద్ద నవడంచేత ఆ పాపం ముందు నన్ను కొట్టిందిరా. హుఁ ఇంకా ఇలాంటి అనర్థాలెన్ని జరగాలో. జరిగింది మంచి పని కానప్పుడు, 'బులో'మంటే బుర్ర గొరిగించుకునే పశువుల మందలాంటి జనానికి బుద్ధిలేనప్పుడు ఎవర్ననుకుని ఏం ప్రయోజనం?" అంటూ, ముందేమి చెయ్యాలానని ఆలోచించుకుంటూ నడక ప్రారంభించాడు.

వారం రోజుల్నుంచి జ్వరంతో పడున్న తన కూతురేమయిపోతుందో నన్న భయం పట్టుకుంది హఠాత్తుగా, అప్పి గాడికి.

* * *

మంగళ వస్తూందని తెలిసి ఇరుగు పొరుగులు ఎక్కడి వాళ్ళక్కడ జారు కున్నారు. రాజు పెట్టె చేత్తో పట్టుకునే స్థాణువులా నిల్చునున్నాడు చీడీమెట్ల మీద.


అతని ముఖం చూడగానే, గొప్ప ప్రమాదం సంభవించినట్లు అనిపించి అంతసేపూ ఉన్న ఆనందమంతా మంగళలో నుండి మటు మాయమై పోయింది.

మౌనంగా తాళంతీసి పెట్టె తనే అందు కుని, లోపలికి తీసుకెళ్ళింది. రాజు అలా నిల్చునే ఉన్నాడు. కాసేపు చూసి, చూసి మెల్లగా ధైర్యం తెచ్చుకుని "రాజూ! ఇంట్లోకిరా!" అంది మెల్లగా.

"నేను ఇంటికి తిరిగి రావడమే చాలా పెద్ద పొరపాటు చేసానని పశ్చాత్తాప పడుతున్నాను. రాకపోతే ఇక్కడేమి జరిగి పోయినా నేను బాధపడవలసి వచ్చేది కాదు కదా!" నూతిలో నుంచి వస్తున్న ట్టుంది రాజు కంఠం.

"అలా అనకు రాజూ! నువ్వెక్కడికి వెళ్ళిపోయావో ఏమైపోయావోనని ఎంతట వస్తావానని, నీకోసం...." ఠక్కున ఆగి పోయింది మంగళ.

'కళ్ళలో వత్తులు వేసుకుని ఎదురు చూస్తున్నాను' అన్నమాట నోరు పెగిలి రాలేదు. 'ఛీ-ఛీ. తను చెప్పుకోవడ మేమిటి- అది రాజు గ్రహించుకోగలిగా



డని తెలిస్తే ఆనందంగా ఉంటుందిగాని!' అనుకుంది.

'ఆఁ, నాకోసం?' అన్నట్టు చూసేడు రాజు. మంగళ ఒకవేళ అనదల్చుకున్న ముక్క అనేస్తే 'ఎవరు ఏమైపోయినా నాకు నువ్వున్నావు చాలు మంగళా!' అని ఆమె వడిలో తలపెట్టుకుని హృదయ భారం తీరేవరకు కన్నీరుకార్చి తేలికపడే వాడేమో!

"నీ కోసం గౌరి ఎంతో ఎదురు చూసింది." అంది చివరికి.

"ఛీ. ఆ పాపిష్టిదాని పేరెత్తకు!" గర్జించాడు రాజు పిడుగు పడినట్టుగా. మంగళ మనసు చివుక్కుమంది. 'ఇది ఇరుగుపొరుగులు చేసిన నిర్వాకం! ఏ విషయమైనా చెప్పిన వాళ్ళనిబట్టి కూడా ంటుంది. వాళ్ళెలా చెప్పేరో, ఏమో? పాపం రాజుతప్పు కాదు' అని సర్దుకుంది.

"రాజూ, లోపలికిరా. నీకన్నీ విపులంగా చెప్తాను" అని బలవంతాన లోనికి లాక్కెళ్ళింది.

"నువ్వేం చెప్పక్కర్లేదు మంగళా! నాకంతా తెలిసింది." కోపంతో దవడలు బిగుసుకున్నాయి రాజుకి.

"నీకేమి తెలియదు రాజూ!" గట్టిగా అంది మంగళ.

"అవును. తెలియదు — అందుకే ఆవిడగార్నొక దేవతలాచూసాను. మా వదిన ఉత్తమ ఇల్లాలు, అన్నయ్య అదృష్టంకొద్దీదొరికిందని మురిసిపోయాను. కాని అన్నయ్యాపోగానే, ఇలా సిగ్గు, లజ్జ వదిలి, ఇలాంటి అప్రతిష్టపనులు చేస్తుందని కలలోనైనా అనుకోలేకపోయాను. 'మీ వదిన చేసినపని విన్నావా?' అని అందరూ వెక్కిరించినట్టుగా అడుగుతూంటే ఎలా ముఖం ఎత్తుకు తిరగమన్నావో చెప్పు మంగళా!" దిగాలుగా ఉంది రాజు ముఖం.



"గౌరినీ చమైన పనేమీ చెయ్యలేదు. నువ్వనవసరంగా ఆ విషయంగురించి బాధపడకు రాజూ! నువ్వు వెళ్ళిన తర్వాత ఏమి జరిగిందీ, గౌరి ఎలాంటి విషమ పరిస్థితిలో అలా చెయ్యవలసి వచ్చినదీ పూర్తిగా తెలుసుకుంటే నువ్వు గౌరిని 'పల్లెత్తుమాట అనలేవు. నా మాట నమ్మలేవా నువ్వు?" ఎంతో జాగ్రత్తగా నచ్చజెప్పడానికి ప్రయత్నిస్తూంది మంగళ.

"నమ్మినా, నమ్మకున్నా ఇక జరిగేదేమీ లేదు. ఈ ఇంటి పరువు రచ్చకెక్కిందికదా-అది చాలు" చికాకుగా ఆ మాటలంటూ పెట్టె తెరచి, బట్టలు తీసుకుని బావిదగ్గరకు కదిలాడు రాజు.

'పాపం, ఏనాడనగా తిండి తిన్నాడో, ఇన్నాళ్ళుగా ఎలా ఉన్నాడో, ముందు చక్కని భోజనం వండిపెట్టి, తరువాత స్థిమితంగా అంతా చెప్పాలి' అనుకుని వంటింట్లోకి దుమికింది మంగళ.

ఎంతో ప్రీతిగా వండి పెట్టిన పదార్థాలన్నీ అలాగే ఉండిపోయాయి. ఏదో నామమాత్రంగా భోజనం చేశాననిపించి, రెండు నిముషాల్లో విస్తరిదగ్గర్నుంచి లేచిపోయాడు రాజు. ఎటు చూసిన నిరాశ, నిస్పృహ తాండవిస్తున్నాయతనికి. 'సంతోషం—సత్యం, నిత్యం—దుఃఖం ఆగంతుకం అని చెప్పేరా స్వామి కాని కాని తన బతుకులో దుఃఖమే నిత్యమేమో! లేకుంటే ఇలా ఎందుకు జరగాలని' కొట్టుమిట్టాడుకుపోతున్నాడు రాజు.

మంగళ పని సర్దుకువచ్చి రాజుతో ఏమేమో చెప్పాలని తీరికగా గడపదగ్గర కూచోబోయింది. కాని రాజు అన్నమాట ఆమెను మరి కూర్చోనివ్వలేదు.

"ఇప్పటికే చాలా రాత్రయింది, ఇంటికి వెళ్ళు మంగళా!"

"ఇల్లా?" అంటూ ఒక్కసారి తెల్లబోయింది మంగళ. తన ఇల్లూ, గొడవా తరువాత జరిగింది తను అక్కడే ఉంటున్నట్టు రాజుకి తెలియదు మరి. అవన్నీ చెప్పుకుందికి తీరికేదీ అసలు?

"ఎ....ఎందుకూ? ఇక్కడే ఉంటాను, ఫరవాలేదు!" అంది నసుగుతూ.

"ఒద్దు మంగళా! నేను వచ్చానని తెలియగానే పరుగెత్తుకొచ్చి, ఆదరించి ఇంత అన్నం ఉడికించి పెట్టేవు. అంతే చాలు. అనవసరంగా ఊళ్ళోవాళ్ళకి లేనిపోని మాటలనే పరిస్థితి కల్పించి ఇంకా మనసు చెడగొట్టుకోవటం నా కిష్టంలేదు. ఇప్పటికయినదే చాలు. బయట చాలా చీకటిగా ఉన్నట్టుంది. నేను దిగబెడతాను పద" అని తువ్వాలు తీసి భుజం మీద వేసుకున్నాడు.

మతిపోయినట్టవుతూంది మంగళకి—"రాజూ! అన్నట్టు నీకు గౌరిగురించి అంతా చెప్పనేలేదు!" అంది అతని మాటలు వినిపించుకోనట్టుగా.

"వద్దులే. ఈ రాత్రివేళకూచుని అవన్నీ విని అరిగించుకునే శక్తి లేదు నాకు." అనేశాడు రాజు.

"సరే. నే పోతున్నా. నన్ను దిగటెక్కర్లేదులే" అంటూ చంగున వాకిగుమ్మందాటి బయటకు జారుకుందిమంగళ

కాసేపు ఏదో ఆలోచించుకుంటూ, లేచి తలుపులు దగ్గరగా చేరవేసి వచ్చి పడుకున్నాడు రాజు.

*　　　*　　　*

అంత రాత్రివేళ హఠాత్తుగా ఊడిపడిన మంగళని చూసి విస్తుబోయింది వసుమతి.

"ఇదేమిటీవేళప్పుడు...." అని గట్టిగా అనబోతూంటే నోరుమూసి "ష్! మెల్లగా మాట్లాడు. ఇప్పుడు నాన్న లేచారంటే నేను ఇల్లమ్మిననాటి సంగతులు, నా తాత ముత్తాతలనాటి సంగతులూ అన్నీ ఎత్తి రాత్రల్లా మేలుకుని నన్ను తిడుతూ కూచుని, నిద్ర పాడుచేసుకుంటారు" అంది అతి మెల్లగా.

"సర్లే, నువ్వేంటిలావచ్చావు?" గుంభనగా అడిగిందీసారి వసుమతి.

"అబ్బే....ఏంలేదు. ఈ రాత్రికిక్కడ పడుకుని పొద్దుటే వెళిపోదామని...."

"అదదీ, అలా చెప్పు సంగతి మరి. ఈవాళ రాజొచ్చాడుగా! పెళ్ళికాని వాళ్ళిద్దరూ రాత్రి ఓ ఇంట్లో ఉండటమేమిటనా? నేచెప్పలా రాజువన్నీ పల్లెటూరిబుద్ధులనీ!" వెటకారంగా నవ్వింది వసుమతి.

ఆ మాటతో రాజు చాలా అవమానం పాలయినట్టు గిజగిజలాడి పోయింది మంగళ. "ఛ. ఛ. రాజేమనలేదు. నేనే. నేనే వచ్చేసాను" అని బొంకింది. ఆశ్చర్యంగా చూసింది వసుమతి.



"ఏం అలా చూస్తున్నావ్ నేను పల్లెటూరి దాన్నేగా!" నవ్వు తెచ్చి పెట్టుకుంది.

"అదే నా కనిపిస్తూంటుంది. ఏ పారిస్‌లోనో, న్యూయార్క్‌లోనో పుట్టవలసిన ఘటానివీ పాలెంలో ఎలా పుట్టేవా అని - సరి-సరి. పక్క మంచంమీదకి రా. నీకో మంచి శుభవార్త చెప్తాను" అంటూ తను పడుకునే మంచంమీదకు మంగళనులాగి ఆనందంగా, ఎంతో ఉత్సాహంగా, రవంత సిగ్గుపడుతూ, చాలా కబుర్లు చెప్పింది వసుమతి.

అన్నివిని "మరి నాన్న ఒప్పుకుంటారో లేదో?" అంది భయపడుతూ మంగళ.

"ఎందుకొప్పుకోరేం? కాని, ఇప్పుడే చేస్తే, ఇక ఈ చదువు చాలంటారేమోనని నా భయం. అంచేత పరీక్షలయేవరకు ఆగి అప్పుడు చెప్తాను. నాన్నకి నేనంటే అంత ముద్దుకదా. నాకు నచ్చినవాడిని చేసుకుంటానంటే కాదంటారా?"

"కాని, వసూ! అతను మంచివాడేనా?" భయంగానే అడిగింది మంగళ.

"ఏం. నీకెందు కంత అనుమానమొచ్చింది?"

"అబ్బే. మరేం కాదు, పట్నాల్లో పైకి ఎంతో మంచిగా, డాబుగా కన్పిస్తూ మోసాలు చేసేవాళ్ళుంటారని మా గౌరి చెప్తూండేదిలే. అంచేత నా కెందుకో వయంగా ఉంది."

"పోవే, ఇప్పుడు నిజంగా పల్లెటూరి మొద్దువనాలనిపిస్తోందిప్పుడు!" అని లైటార్పేసి పడుకుంది వసుమతి.

మంగళకు ఏ విషయం తలచుకున్నకంటికి కునుకురాకుండా తయారయింది పరిస్థితి.

15

అప్పుడే తెలతెలవారుతూంది. కాకులు సామూహికంగా రాగాలాపనలు చేస్తున్నాయి. పొలానికిపోయేవాళ్ళ పశువుల్నదిలిస్తూ, పరుగులెడుతూంటే అదో శోభగా ఉంది. రాజు తలమీదనుంచి దుప్పటి ముసుగుతీసి కళ్ళు చికిలించి చూశాడు. మంగళ బరబరమని గొరక చీపురుతో వీధి గుమ్మం తుడిచి, పేడకలాపి జల్లి కూని రాగాలు తీసుకుంటూ,ముగ్గులుపెడుతూంది.

ఇంతట్లో వెనక పెరట్లోంచి 'అంబా' అంది గోమాత. "వస్తున్నానే తల్లీ! ఆగు మరీ" అంటూ చెంబు తీసుకుని పెరట్లోకి పరుగెత్తింది.


కళ్ళునులుముకుంటూ లేచి మంచం దిగాడు రాజు.

"రాజూ!" మెల్లగా ఎవరో పిల్చినట్టయి వెనుతిరిగి చూస్తూనే "బాబాయ్" అన్నాడు.

"నిన్ననే వచ్చావట కదూ! పాపం!" గుమ్మం అవతల్నించే పలకరించాడు రంగనాధం. మంగళ ఎటుందోనని నలువైపులా పరికిస్తున్నాయతని కళ్ళు.

"లోపలికి రా." గతుక్కుమన్నాడు రంగనాధం.

"లేదు నాయనా! అలా కళ్ళంవేపోసారి అర్జంటుగా వెళ్ళాలి. నువ్వూరా పోనీ!



'క్లీన్' చిత్రాలు నిర్మించే సంస్థగా పేరొందిన రామవిజేత సంస్థ నిర్మిస్తున్న రంగుల చిత్రం 'లంబాడోళ్ళ రాందాసు'లో రోజారమణి, చలం, జయలక్ష్మి.

అలా మాట్లాడుకుంటూ పోదాం."

ఊరివాళ్ళు, తననెలా పలకరిస్తారో, ఎలాంటి పొడుపుడు మాటలంటారోనని భయపడుతూన్న రాజుకి రంగనాథంకంఠం ఆప్యాయత నిండినట్టుంది. తువ్వాలు దులిపి, భుజాన వేసుకుని "అలా వెళ్ళొస్తా మంగళా!" అని పెరట్లోకి ఓ కేకపెట్టి, తలుపులు దగ్గరగా చేరవేసి, రంగనాథాన్ననుసరించాడు.

రాజుకి లేస్తూనే కాఫీ ఉండాలని, ఎంత ఉత్సాహంతో పాలుపితకటానికి బయలు దేరిందో, అంత నీరుగారిపోయింది మంగళ. పరుగెత్తుగొచ్చి తలుపు తీసి చూసింది. రాజు వంటరిగా వెళ్ళటంలేదు. ప్రక్కనే ఉన్నాడు రంగనాథం. మంగళ గుండెలు దడదడలాడేయి.

'రంగనాథం నీమీదో కన్నేసి ఉంచుత డన్న సంగతి మరచిపోకు!' అన్న చౌద! హెచ్చరిక జ్ఞాపకం వచ్చింది. దిగాలుపడి లోపలికొచ్చేసింది.

ఎనిమిది-తొమ్మిది-పదికూడ దాటింది. ఎండప్పుడే కరకరలాడుతూంది. రాజు జాడలేదు.

వంటచేసి తయారుగాపెట్టి, ఎదురు చూస్తూంది. క్షణమొక యుగంలా ఉంది. పిచ్చిదానిలా ఊరికే ఇటూ, అటూ పచార్లు చేస్తూంది.

తలుపుతోసిన చప్పుడయింది. తన కంగారు, భయం, ఆందోళన అన్నిటినీ మూటకట్టి ఓమూరుమూల కుక్కేసి "ఇంత



"సేపెక్కడికి వెళిపోయావు రాజూ?" అంది మామూలుగా.

"నీ ప్రతాప మంతా ఊరూ వాడా ఎలా చెప్పుకుంటూందో విని సంతోషించడానికి!" ధుమధుమలాడుతూ అన్నాడు రాజు.

రాజు డొంక తిరుగుడు లేకుండా, సూటిగా మాట్లాడుతాడని సంతోషమే మంగళకు కాని 'ప్రతాపం' అన్నమాట ఏమిటో ఈటెలా తగిలింది.

"ఓహో! పోనీ సంతోషించావా?'' వ్యంగ్యంగా అడిగింది.

"ఆదొంగసచ్చిన గాడిదవెనక వెళ్తున్నావని తెలియగానే నాకంతా అర్థమైందిలే!"

"మంగళా!" ఉరిమాడు రాజు. "మంచీ మర్యాదా లేకుండా ఏమిటావాగుడు?"

"మర్యాదా? ఆ పందికొక్కుకా? రాజూ. నేనెంత చదువుకోకపోయినా నాకూ తెలుసు, మర్యాద ఇవ్వవలసిన వాళ్ళు, ఇవ్వనవసరం లేనివాళ్ళు అని రెండు రకాలుంటారని!" ముక్కుసూటిగా అయి ముఖం ఎర్రబడింది.

"నోర్మూసుకో! చేసిన నిర్వాకంచాలక, నోటికొచ్చినట్టు పేలాపనకూడా ఎందుకు?"

"నేనేం జేసాను మధ్య?" కోపంగా ఎదురుతిరిగింది మంగళ.

"నా కంతా తెలిసిందిలే! ఆ సిగ్గుమాలిన వాళ్ళతో కలిసి నీ పరువుకూడా రచ్చకెక్కించుకున్నావు. అలా జరగడానికి నువ్వే మూలకారణమనికూడా తెలిసింది."

"సంతోషం. కాని, ఇలా జరగకపోతే మరింత హీనంగా, ఇంకేదో జరిగుండేది. ఇంతకీ, శంఖంలో పోస్తేనేకాని తీర్థం కానట్టు, ఆ దౌర్భాగ్యుడి చేత చెప్పించుకుంటే గాని నీకు సంతృప్తి కలగలేదన్న మాట!"


"మంగళా!" గద్దించాడు రాజు.

"ఏం? ఎందుకంత రోషం? ఓహో! మీ బాబయ్యగారిని తిడుతున్నాననా? తిట్టడమా! ముక్కలు ముక్కలుకింద నరికి పాతిపెట్టినా పాపం లేదు వాడిని. అయినా విను. పరువు మర్యాదగా, ఎవరి బ్రతుకు వాళ్ళు బతుకుతూంటే రచ్చకీడ్చి, నలుగురి ముందూ అవమానించాలనుకున్నది వాడు. తన ఎత్తుసరిగా పారకపోవటంచేత, అయిన వాళ్ళు తన చెయ్యిదాటి పోవటం చేత, ఆ కక్షంతా నా మీద తీర్చుకుందామనుకుంటున్నాడు కాబోలు - హుఁ, తాటాకు చప్పుళ్ళకు బెదిరే పిచ్చివాజమ్మను కాను నేను.''

"అవున్లే. నదురూ, బెదురూ లేకుండా పెరగటం చేత ఇలా తయారయ్యావని తెలుసులే నాకు! మంగళ నోరు కట్టించడానికి రాజు వాడుకునే అస్త్రమది. నువ్వు అనాధ పక్షిగా పెరిగావని గుర్తు చెయ్యడం."

మంగళ నోరు మూతపడలేదు. పౌరుషం తన్నుకొచ్చింది.

"హుఁ నాకూ తెలిసిందిలే! సూటూ బూటూ వేసుకుని, నాలుగింగ్లీషు ముక్కలు నేర్చుకుని పట్నాల్లో తిరిగినంత మాత్రం చేత, వసూ చెప్పినట్టు పల్లెటూరి గబ్బిలపు బుద్ధులు నీలోంచి పోలేదని." ఆ మాటే వసుమతి అన్న



ప్పుడు సహించలేక పోయినదీ మంగళే!

రాజుకీ పౌరుషానికేం తక్కువ లేదు-

"ఓ యబ్బో ఇప్పుడే సీమ నుంచి దిగొచ్చావుగా నువ్వు! ఇలాంటి నీతిమాలిన పన్లంటికీ నాయకత్వం వహించడానికి! పల్లెటూరి వాడిని, నాకేం తెలుస్తుంది?" వ్యంగ్యంగా ఓ విసురు విసిరాడు.

"రాజూ! తిన్నగా మాటాడు. నీతి మాలిన పనులెవ్వరూ చెయ్యలేదిక్కడ!" రాజు చదువు సంస్కారం ఉన్నవాడు తప్పక అర్థం చేసుకుంటాడని గౌరికి దన్నుగా చెప్పిన మాట జ్ఞాపకం వచ్చి, ఇప్పటి రాజు ప్రవర్తనని అర్థం చేసుకోలేక తికమక పడుతూన్న మంగళ కళ్ళల్లోంచి రాబోయిన కన్నీళ్ళు కాస్తా క్రోధ జ్వాలలుగా మారుతున్నాయి.

"అవున్లే సానివాడలంట తిరిగి వాళ్ళ సావాసాలు చేసి, సంస్కారవంతురాలివైన నువ్వు వాటిని నీతిమాలిన పనులనెందుకంటావ్?" మరో బాణం వదిలాడు రాజు.

"రాజూ!" బిగ్గరగా అరచింది మంగళ.

"ఏం? ఎందుకలా దెయ్యంలా గొంతు చించుకుని అరుస్తావ్? ఉన్నమాటంటే ఉలుకెక్కువని, ఊళ్ళో ఇంత మంది న్నారు. పిన్ని, పెద్ద ఊరికి పెద్ద, మునసబు బాబాయున్నాడు. అయిన దానికి, కాని దానికీ జోక్యం కలిగించుకుని నిన్నెవడింత గొడవ చేసుకోమన్నాడు?"

పెదవి కొరుక్కుంటూ నేల చూపులు చూస్తూ నిల్చుంది మంగళ 'రాజు అన్న మాటలన్నీ తన మీద జరుగుతూన్న ప్రచారాన్ని సహించలేక ప్రేమ కొద్దీ అంటూన్నవే తన నెవరేమాత్రం చెడు మాటాడినా సహించలేడు రాజు' అనుకుంది. అయినా ఇప్పుడు జరిగిందంతా



స్థిమితంగా వివరించే పరిస్థితి దాటిపోయింది. ఒక ప్రక్క రంగనాథాన్ని పొడిచి చంపేయాలన్నంత కోపం, మరొక ప్రక్క దేవతలా చూడబడే గౌరి మీద రాజుకి చాలా నీచ భావన కలిగిందన్న వేదన, రకరకాల దుఃఖాలన్నీ పెనవేసుకు పోయి చివరికిలా అంది.

"అసలింత వరకూ జరగటానికి మూలకారణం నేను కాదు! నువ్వు. ఇంట్లో వాళ్ళు చచ్చేరో, బతికేరో, పట్టించుకోకుండా, పెద్దనీకే దుఃఖమున్నట్టు దేశ సంచారానికి పోయావే! ఇంకెవరికీ దుఃఖం లేదనుకున్నావా? మగ దక్షత లేక దిక్కుతోచక ఏడుస్తూ, వేలంత పిల్లడు చావు బతుకుల్లో ఉండి, అప్పుల వాళ్ళో మూల పీల్చుకు తింటూంటే ఒక ఆడది అత్తింటి నుండి, పుట్టింటి నుండి కూడా 'నా' అన్నవాళ్ళు లేని అభాగ్యురాలు, ఇలాంటి రాబందులు, గుంట నక్కల మధ్య ఎలా బతుకుతుందనుకున్నావు? గొడ్డు గోతిలో పడితే తలొక బెడ్డ వేసే వాళ్ళే తప్ప, తియ్యడానికి ప్రయత్నించే వాళ్ళుండరే! నీ పరిజ్ఞానమేమయింది? నీ సంస్కారమేమయింది. నీ చదువు, నీ తెలివి తేటలు అవన్నీ ఏ గంగలో కలిసి పోయాయి? అంచేత ఇంత వరకూ రావడానికి కారణం నువ్వే రాజూ! నువ్వే!"

మంగళ మాటలు శూలాల్లా గుచ్చుకున్నాయి రాజుకి. అయినా ఆ మాటల్లో ఏ మాత్రం అనృతం లేదని రాజుకి తెలుసు. తన తెలివి తక్కువ వల్లనే అంతా జరిగిందేమోనన్న బాధ ఓ మూల పీడిస్తూనే ఉంది. కాని మంగళ ముందు తను ఓడిపోయాడు అన్న నిజాన్ని మాత్రం సహించలేక సతమత మైపోతూ, ఏం చెయ్యాలో, ఏమనాలో, వస్తున్న కోపంలో తనను తనేం చేసుకోవాలో తోచక, పిడికిళ్ళు బిగించి అసహనంగా ఇటూ అటూ తిరిగాడు.

రాజు మనసులోని అంతర్యుద్ధం ఆమూలాగ్రంగా అర్ధమైనట్లయిన మంగళ లోలోపల నవ్వుకుంది. 'వట్టి పిచ్చివాడు!' అనుకుంది. "సరిలే ముందు స్నానం చేసిరా, భోజనం చేద్దువుగాని." అంది.

ఓడిపోయిన ఆటగాడికి, గెల్చిన ఆటగాడు, విజయగర్వాన్ని లోలోన అణచి పెట్టుకుంటూ ఓ షేక్ హాండ్ పారేసినట్టు ఫీలయ్యాడు రాజు.

"నాకేం(క్క)ర్లే!" అన్నాడు విసురుగా.

"ఏం? నాలాంటి అపవిత్రురాలు వండితే తినవా?" కవ్వింపుగా సాగదీసింది.

"అసలింతకీ నిన్నెవడు నాకు వండి పెట్టమన్నాడు? అడక్కుండా నుడక్కుండా మా ఇంట్లో పన్లన్నీ నిన్నెవడు చెయ్యమన్నాడు?"

"మా ఇల్లు!" మూతి మూడు వంకర్లు తిప్పి, ముచ్చటగా తనలోతనే నవ్వుకుంది.

"ఓహో! ఊపిరి తీసుకుందికూడా తమ అనుజ్ఞ కావాలి గాబోలు!" అంది కళ్ళు తిప్పుతూ. మరొకప్పుడయితే, ఆ మాట వెనుకగల భావాన్ని రాజు చదవగలిగేవాడే కాని అప్పుడు కేవలం పంతం, పట్టుదలమీదే ఉండటంచేత, మంగళచాలా

పెంకెఘటం అని మరోమారు దృఢపడి పోవటంచేత "ఆజ్ఞాలేదు, అనుజ్ఞాలేదు. ముందు నువ్వు మీ ఇంటికిపో!" అని కసిరాడు.

గతుక్కుమంది మంగళ. అయినా ఆ తడబాటు పైకి ప్రదర్శించకుండా "రామంబావా, గౌరీ, 'ఇది నీ ఇల్లే అనుకో మంగళా' అనేవారు" అంది బింకంగా.

"ఇప్పుడు వాళ్ళిద్దరూ లేరు ప్రస్తుతానికిది నా యిల్లు!" మంగళ ఇప్పటికి తప్పకుండా కాళ్ళబేరానికొస్తుంది అనుకున్నాడు రాజు ధీమాగా.

మంగళ కదల్లేదు-మెదల్లేదు. శూన్యంలోకి చూస్తూ నిలబడింది. ఇంకొక్కక్షణం అక్కడ నిలబడితే, రప్పున కళ్ళల్లోంచి నీళ్ళు జారి పడతాయేమోనన్నట్టుంది.

"ఏం? కదలవేం?" ఎలాగా వెళ్ళదని మరింత ధైర్యం తెచ్చుకుని, కవ్విస్తూ రెట్టించాడు.

మంగళ మౌనంగా వీధి గుమ్మంకేసి నడవసాగింది. రాజు అంచనా తారుమారయింది. 'నిజంగా వెళిపోతూందేమిటి చెప్మా?' కంగారుపడిపోతూ, గుమ్మందాటబోతూన్న మంగళని పిలిచాడు. గట్టిగా పిలిచాననే అనుకున్నాడు. అప్పటికే చెవులు దిబ్బెళ్ళేసుకుపోయినట్లున్న మంగళ వెనుతిరిగిచూడకుండా పరుగు ప్రారంభించింది.

ఉస్సురంటూ ఇంట్లోకొచ్చాడు రాజు. ఇల్లంతా దిన్నబోయినట్లుంది. వంటింట్లోకి వెళ్ళేడు. అక్కడ వండిన వంట ఓ ప్రక్కన పెట్టి ఉంది. ఓ ప్రక్క రెండు కంచాలు వాల్చి, కంచాలు, మంచినీళ్ళుకూడా సిద్ధంగా ఉన్నాయి. 'ఎంత పొరపాటు



నేను పెళ్ళిళ్ళు జరిపి కలిపే దంపతలను, నువ్వు విడాకులిప్పించి విడదీస్తున్నావట! నా కడుపున చెడబుట్టావురా దౌర్భాగ్యుడా!!

చేసాను!' లోలోపలే కుమిలిపోతూ, తిండి తినడానికి మనస్కరించక, ఇప్పుడు వెంటనే వెళ్ళి పిలిచినా మంగళ రాదన్న భయం పీడిస్తూంటే, నీరసంగా మంచం మీద వాలేడు.

రెండుఝాములవేళ—మంగళకి కడుపులో కరకరలాడిపోతూంది. ఓ ప్రక్క ఎండ చుర్రుమంటూంది. లోపల అవమానాగ్ని దహించేస్తుంది. గర్భగుడిముందు కూచుంది మంగళ. కటకటాల తలుపులు వేసి, పూజారికూడా ఎప్పుడో వెళ్ళిపోయాడు ఎక్కడా పిట్టమనిషి లేడు. అమ్మవారి విగ్రహం జాలిగా, మమతగా తనకేసే చూస్తూన్నట్లుంది. ఉబికి ఉబికి తన్నుకొచ్చింది దుఃఖం. ఏడ్చి ఏడ్చి, హృదయం కాస్త తేలికపడ్డట్టనిపించేక లేచి, అక్కడినుండి బయలుదేరింది. చెరువుకెళ్ళి కాళ్ళూ, చేతులూ, ముఖం కడుక్కుని కడుపు పట్టినన్ని నీళ్ళు తాగి, రావిచెట్టు తిన్నెమీద మానుకానుకుని



కూచుంది. ఏ క్షణానో చిన్న మగత పట్టేసింది.

*　　*　　*

సాయంకాలం ఇంచుమించు దీపాలు పెట్టేవేళ తలుపు చప్పుడయితే, లేచి పరుగెత్తుకు వెళ్ళిన రాజు ఒక్కసారి నిరుత్సాహ పడిపోయాడు ఎదురుగా నిల్చున్న వసుమతిని చూసి.

"నువ్వా! వసూ, రారా." అన్నాడు లాంఛనంగా, ముఖం చాటు చేసుకుంటూ. ఇప్పుడతని కెవరెదురుపడినా ఎలా పలకరిస్తారోననే భయంగా ఉంది.

"మంగళుందా రాజూ?" అని వసుమతి అడిగిన తర్వాత అతనికి కొంచెం భయం తగ్గింది.

"అబ్బే. లేదే. ఉదయానే వెళ్ళిపోయింది" అన్నాడు. జరిగిన గొడవంతా వసుమతికి తెలియడం రాజుకిష్టంలేదు.

"ఎక్కడికీ?"

"వాళ్ళింటికీ."

"వాళ్ళింటికా?" ఆశ్చర్యంగా చూసింది వసుమతి. కొంపతీసి అంతా తెలిసే ఏమీ ఎరగనట్టుగా అడుగుతూందేమోనని ఓ చిన్న అనుమానం వచ్చి మళ్ళీ భయపడ్డాడు రాజు.

"ఇంకేమి ఇల్లు! ఏనాడో అమ్మేసిందిగా!"

"ఏమిటీ, ఇల్లు అమ్మేసిందా? నిజమా!" నెత్తిమీద పిడుగు పడినట్టయి అడిగాడు.

"అరె. ఈ సంగతింతవరకూ నీకు తెలియదంటే నా కాశ్చర్యంగా ఉందే- అయ్యయ్యో. దానికోసం ఎంతగొడవైందీ! ఆ విషయంలో ఇప్పటికీ నాన్న దగ్గర భయపడుతూనే ఉంది. అదంతా వేరే సంగతనుకో మా ఇంటికే తీసుకుపోదామనుకుంటే రామం గౌరీ దాన్ని గడప కదల్నిచ్చారు కాదు 'ఈవాళ కాకపోయినా, నాలుగురోజులు పోయాకైనా మంగళ ఇక్కడుండవలసిందే కదా!' అంటూ. అప్పట్నుంచి " వసుమతి గుంభనగా నవ్వింది.

"మరయితే నిన్నరాత్రి ?" అర్ధోక్తిలో ఆగేడు బాధగా.

వసుమతి నవ్వింది— "మా ఇంటికొచ్చేసి, నాన్న లేస్తే ఆ ఇంటి గొడవ తెచ్చి కేకలేస్తారని భయపడి పిల్లిలా నా పక్కనే పడుకుని, తెల్లారకుండా లేచి వచ్చేసింది. దాని సంగతే అంత రాజూ! ప్రతివాళ్ళనీ ఏదో ఆట పట్టించి, ఏదో చిలిపి చేష్ట చేస్తేగాని దానికి పొద్దు గడవదు. నిన్ను సస్పెన్సులో పెట్టి వినోదిస్తూందన్న మాట!"

'వినోదించటంకాదు విలపిస్తూ ఉండి ఉంటుంది. తన ప్రవర్తనకి, తను చేసిన నిర్వాకం తెలిస్తే వసుమతి ఎంత అసహ్యించుకుంటుందో!' లోలోనే మధనపడిపోతున్నాడు రాజు.

"మా ఇంటికి కూడా రాలేదు. ఎక్కడ కెళ్ళుంటుంది చెప్మా?" అంటూ రాజు ముఖంలోకి చూసి, అతని కంగారుకి అసలు కారణం తెలియక, ఇంకేదో ఊహించుకుని నవ్వుతూ, "వచ్చేస్తుందిలే రాజూ! ఊరల్లా దానికి పనులేగా. అన్నీ చక్కబెట్టుకుని వస్తుంది. ఏం కంగారు

ఎడకు. చూడు పెరట్లోంచి ఆవు ఎలా అరుపు ప్రారంభించిందో. దానికోసమైనా ఈ వేళ కొచ్చి తీరుతుందది. పాలు తియ్యాలిగా" అంది.


పెరట్లోంచి 'అంబా' అని గోలపెడుతూంది ఆవు. వసుమతి ఆ మాట అనే వరకూ రాజు ఆవు సంగతి అంతగా పట్టించుకోలేదు. అతని దృష్టి వేరుగా వుంది మరి' దూడ కూడా ముద్దుముద్దుగా 'అంబే' అంటూ తల్లిదగ్గరకు చేరుకుందికి అతలాకుతలమైపోతూంది.

"నేవెళ్ళొస్తా రాజూ! రేపు మాగోవిందొస్తున్నాడు మంగళ రాగానే చెప్పు అః అన్నట్టు వచ్చినపనే మరచిపోయాను. రేపు నువ్వు కూడా మా ఇంటికే భోజనానికి వచ్చేయాలి నాన్న మరీ మరీ చెప్పమన్నారు. మంగళని తొందరగానే రమ్మన్నానని చెప్పు. నాకు చాలా పన్లున్నాయి. మంగళయితే నాకు సాయంగా కూడా ఉంటుంది. అసలే వాడు అమెరికానించొస్తున్నాడు కూడాను. ఏర్పాట్లవీ పకడ్బందీగా, చెయ్యాలి. మరచిపోకేం' వస్తా మరి" అంటూ హడావిడిగా వెళ్ళిపోయింది.

కత్తివేటుకి నెత్తురు చుక్కలేకుండా అయిపోయింది రాజు ముఖం బాధగా రెండు చేతుల్తో చెంపలు రుద్దుకున్నాడు. ఓ క్షణం అయోమయంగా చూసి, అంత లోనే ఒక నిశ్చయానికొచ్చి, చెప్పులేసుకుని వీధి తలుపు గొళ్ళెంపెట్టి బయలుదేరాడు

* * *

"ఓసి నువ్వుటే, పెళ్ళిళ్ళపేరమ్మా'



ఈ మధ్య జేబుదొంగల భయం మరీ ఎక్కువై పోయింది బావా!


ఇంత చీకటదేవరకు నీలాటి రేవు దగ్గరేం చేస్తున్నావే?" రాజుకి చేసిన ఉపదేశం ఎంతవరకూ ఫలించిందో అంచనా వేసుకుంటూ, లోలోపల కుతూహలాన్ని దాచుకుని ఆప్యాయంగా అడిగాడు రంగనాథం.

మంగళ నోటి నిండుగా నవ్వింది. "పెళ్ళికూతుళ్ళని వెతుకుతున్నాను మావయ్యా. నీ కోసం! ఇదివరకంటే నీకు మంచి శరీరపటుత్వం ఉండేది. గంటలకొద్దీ నిలబడి నిలబడి, నీ బాధేదో నువ్వు పడేవాడివి. ఇప్పుడో? పాపం! ముసలాడివై పోతున్నావు. దాని మీద బోడెడు కార్యభారాలు. అందుకనీ మరే నేనే!" 'రోగం కుదిరిందా'' అన్నట్టు మరింత నవ్వడం మొదలెట్టింది మంగళ.

"పోనీకదాని ఊరుకుంటూండేబొత్తిగా హద్దూ పద్దూ లేకుండా పోతున్నా ఒసేయ్ నువ్వు' నాకు పెళ్ళేమిటి నీ ముఖం'" రుంజుకున్నాడు రంగనాథం. ప్రక్కనుంచే నీళ్ళ బిందెలతో పోతూన్న ఆడంగులు కిసుక్కున నవ్వుకున్నారు.

(సశేషం)

చుట్టం దేవుళ్ళు!



వేమూరి సత్యనారాయణ

ఓ చక్కని సాయంకాలం. నాలుగున్నర గంటలు దాటి రెండు నిమిషాలు కూడ కాలేదు. సంగీత హడావిడి పడిపోతోంది. అవును మరి హడావిడి కాదూ! 'షార్ప్ ఫైవ్ థర్టీ గాళ్' అన్నాడు మురళి ఆఫీసుకి బయల్దేరేటప్పుడే. 'అయిదున్నరకే పద నుగా' అన్న అతను ఆ మాటలకు ముందు సంగీత సౌందర్యంతో ముచ్చట్లా డుతూ చెప్పిన విషయం మరోటి వుంది. "సాయంత్రం లవ్‌స్టోరీ సినిమాకు వె

దాం. అమ్మమ్మమ్మ, సంగీతమ్మా అన్నీ ప్రేమ కథలేనా అని కొట్టివేస్తే ప్రమాదం. ఈ సినిమా పేరే 'లవ్‌స్టోరీ'సుమా, చూద్దాం 'మన బయాగ్రఫీ' ఏమైనా కాపీ కొట్టేశాడేమో ఆ రచయిత" అంటూ సంగీతను నిలువెల్లా పులకరింపజేసే మరెంతో ప్రేమాయణం నడిపి....ఆ తర్వాత అన్నాడు "అయిదున్నరకు తంచనుగా రడీగా వుండాలి" అని.

అందుకే సంగీత కంగారు పడిపోతూంది. అప్పుడే నాలుగున్నర దాటిపోయింది. సినిమాకు తీసికెళ్ళే ప్రియమైన భర్తకు, రావడంతోనే కొంచెం అల్పాహారం, ఆ పైన రెండు గుక్కలు కాఫీ సాయం చెయ్యకపోతే ఎలా! కాఫీ తర్వాత నా స్వీటో అంటూ అతనో చిలిపి పని చేస్తాడు. అదెలాగూ వుంది. మరి ముందు కాఫీ కావాలి గదా!

* * *

సంగీత వయసు ఇంకా టీన్స్‌లోనే వుంది. 'శ్రీమతి సంగీత'గా వయసుకి పసిపిల్లే. ఆర్నెల్లపైన ఆ(రోజులీరోజుకి. అయితే 'మురళీ సంగీతం' అంటూ పిలిపించుకోవడం ప్రారంభించి సంవత్సరం పైబడిపోయింది.

ప్రేమించటంలో గొప్ప థ్రిల్లుందన్న వరకూ సంతోషంతో అంగీకరించే యీ యువ దంపతులు ప్రేమించి పెళ్ళిచేసుకోవడం చాలా కష్టం అన్న వాదనను 'ఛీ' కొట్టేస్తారు. వీళ్ళిద్దరూ ప్రేమపాఠాలు నేర్చుకోవడం మొదలుబెట్టడం గమనించిన ఇద్దరి తలిదండ్రులూ 'జాగ్రత్త ఒళ్లు చీరేస్తాం' అన్లేదుమరి! 'జాగ్రత్త జాగ్రత్తగా (ప్రేమను) చదూకోండి' అన్న పద్ధతిలోనే మాటలాడడంతో చాలా సామాన్యంగా మొదలైన ప్రేమ కాస్తా ప్రభంజనంలా పెరిగి, ఆ వేడికి అటు పెద్దలూ, ఇటూ పెద్దలూ, ఒకచోట చేరి, "విషయాలన్నీ మాటలాడుకొని" వీళ్ళ ప్రేమను ప్రేమతోనే పెళ్ళిగా మార్చేసేంత వరకూ వెళ్ళింది. మరో విశేషమేమంటే ప్రేమించుకోక పూర్వమే వీళ్ళిద్దరూ చుట్టాలు. మురళి అమ్మ, సంగీత నాన్నా స్వయానా తోబుట్టువులు.

మురళి సంగీత మెడలో మూడు ముళ్ళు అందరికీ కనపడేలా వేసి, ఎవరికీ కనపడకుండా సంగీతకు గాలి ముద్దిచ్చేసి, ఇటు తిరిగి సంతకంపెట్టి "ఉద్యోగంలో చేరమన్న తాఖీదు" పుచ్చేసుకొన్నప్పుడు, పెళ్ళయిన వేళా విశేషం అన్నారు' (పగలు లగ్నం!) పెద్దలు. 'చూశావా మా అబ్బాయి ప్రతాపం' అన్నట్లు చూశాడు మురళి తండ్రి మీసం మెలేస్తూ సంగీత తండ్రివైపు చూసి. "అదృష్టమెండి మూడు ముళ్ళు పడ్డాకే గదా ఆ అదృష్టం వెతుక్కుంటూ వచ్చింది ఆఁ" అన్న పంథాలో జవాబిచ్చాడు పెళ్ళికూతురు తండ్రి మీసాలు లేకపోవడంతో కండువా సర్దుకొంటూ.

పెళ్ళి తంతు ముగుస్తుండగానే 'ఎక్స్‌ప్రెస్' కాపురం పెట్టించేశారీ ప్రేమికుల చేత, పెద్దలు. కొన్నాళ్ళు గంగా భాగీరథీ సమానురాలైన సంగీత అమ్మమ్మ వీళ్ళకు తోడుగా వుంది. "అమ్మాయ్ నాక్కొంచెం నడుము నొప్పిగా ఉంటుందే ఇంక నీకేం ఫర్వాలేదుగా అన్నీ తెలుసు

కొన్నావు హాయిగా సంసారం చేసుకో నే వెళ్ళొస్తా" నెల రోజుల తర్వాత అమ్మమ్మ అన్నప్పుడు సంగీత మాట్లాడ లేదు మురళి "అప్పుడే వెళ్ళడమేమి టండీ" అని నొచ్చుకుంటూనే రైలెక్కిం చాడు ఆమెను

"అమ్మమ్మ అడ్డు" తీరడంతో చిక్కిన ఒంటరితనాన్ని జీవనరసమయ సంగీత భరితంగా మలచుకొని జీవితం సాగిస్తూ ఓ పది రోజుల తర్వాత కేలండర్ చూస్తే 'పదిరోజులు కాదోయ్ (ప్రేమ) పక్షులూ, మూడు పదిరోజులు' అంది కాలెండర్

"లేదు పదిరోజులే" అనుకొన్న మురళీ సంగీతలు అలాంటి మరో ఐదు పదిరోజులు గడిపేసరికి ఆశ్చర్యకరంగా ఆ మధ్యకాలంలో అయిదుసార్లు జీత మిచ్చేశారు మురళికి కంపెనీవాళ్ళు

* * *

'అమ్మయ్య కాఫీ అయిపోయింది' అనుకొంది సంగీత కాఫీ నింపిన ఫ్లాస్కు గోడకున్న మేకుకు తగిలిస్తూ అంతకు ముందే చేసిన 'ఉప్మా' సన్నని సెగను ఆస్వాదిస్తూ పొయ్యిమీదే ఉండిపోయింది


అన్నీ సర్ది, వీధి తలుపు గెడపెట్టి బాత్ రూంలోకి వెళ్ళింది సంగీత తిరిగి సంగీత వీధి తలుపు గెడ తీసేటప్పుడే గోడనున్న గడియారం రంగున ఒక గంట కొట్టింది 'షార్ప్‌ఫైవ్ థర్టీ' అయిందప్పుడు

అప్పుడు సంగీత ఒంటిపైన పాల నురగలా తెల్లగావున్న,అదేదో మిల్లువారు 'ఎల్లప్పుడూ యువతిలాగే వుండాలని అభిలషించే యువతుల కోసం' తయారు చేసిన చీర వున్నది. ఆ చీర అందాన్ని రెట్టిస్తూ లేతరంగులో జాకెట్టున్నది చీర తెల్లదనంతో, సంగీత సుతారంగా అక్కడక్కడా స్ప్రే చేసుకొన్న సుగంధ పరిమళ భరితమైన విదేశీ ద్రవంతో పోటీ పడుతూ ఆమె తలలో మల్లెపూలున్నాయి. మురళి వచ్చి 'రెడీ' అంటే తాళం కప్ప చేత్తో పుచ్చుకొని బయటకు అడుగేసేంత పర్ఫెక్ట్‌గా తయారయింది

ఒక్కసారి వీధిలోకి తొంగి చూసి, దూరంగా వస్తున్న స్కూటరును చూసి మెరిసే కళ్ళతో అలాగే చూస్తుండి పోయింది సంగీత మరు నిమిషంలో ఆ స్కూటర్ ఈ ఇంటి ముందు ఆగక పోవడం, ఆ స్కూటర్‌పైనున్న మనిషి తనవాడు కాకపోవడంతో చివాలున లోపలి కొచ్చి గుమ్మానికెదురుగా వున్నకుర్చీలో కూలబడింది

టీపాయ్ మీదున్న పత్రిక తీసి చదవ బోయింది కుదరలేదు ప్రతి నిమిషమూ గుమ్మం దగ్గర బూట్ల చప్పుడు విన్పిస్తున్న భ్రమ కోపంగా విసిరికొట్టింది పత్రికను మళ్ళీ పత్రిక తీసుకొంది, పేజీలు తిరగేసింది దాన్నిండా అప్పడాల కర్రల కార్టూన్లు చూసి విసుక్కొని పత్రిక విసిరేసింది రేడియో పెట్టింది 'మల్లెలు వాడెనూ మనసు చెదిరెనూ మనసైన వాడూ, మళ్ళీవస్తాననీ 'వస్తోన్న పాట విని చిర్రెత్తుకొచ్చి రేడియో గొంతు నొక్కేసింది పాపం 'మ'తో మొదలైౖ తర్వాత కవిగారు ఏ పదం వాడారో తెలుసుకోలేక పోయింది సంగీత

గడియారం ఏడుగంటలు కొడుతూం



డగా మెలకువ వచ్చింది సంగీతకు. ఆరూ నలభై వరకు తాను గడియారం చూస్తూనే వుంది అప్పుడప్పుడు. గడియారం ఆరు న్నరైందని చెప్పినప్పుడు 'షార్ప్' అంటే సరిగ్గా గంట తర్వాత అనేమైనా అర్థం వుందేమో డిక్షనరీలో చూద్దామని అను కోవడం కూడా గుర్తుంది తనకు. ఇంత లోనే నిద్రెలా పట్టిందో. తలుపులు తీసే వున్నాయి. ఇంకా నయం దొంగా డెవరూ రాలేదు.

నెమ్మదిగా సంగీతలో ఉక్రోషం స్థానే కోపం చోటు చేసుకొంటోంది. అయిదున్న రకు వస్తానన్న ఈమనిషి.... అనుకొంటేనే కోపం వచ్చేస్తోంది. ఇంటికి రాగానే యుద్ధం ప్రకటించక తప్పదన్న నిర్ణయానికి వచ్చేసింది. అరగంటలో చేసుకున్న అలంకరణను అయిదు నిముషాల్లో తీసే సింది. తలుపు గెడపెట్టేసి ముసుగుతన్ని పడుకొంది.

* * *

"సంగీతా....గీతా....ఠక్ ఠక్ ఠక్."

ఉలిక్కిపడి లేచింది సంగీత. చుట్టూ చూసుకొంది. కోపంలో బెడ్ లైట్ కూడా వేసుకోలేదు. చీకటిగా వుంది. నెమ్మదిగా లేచి లైటు వేసి తలుపువైపు నడిచింది.

తలుపు తీసి నిలబడివున్న వ్యక్తివంక కోపంగా చూడబోయింది. అంతలోనే ముఖం ప్రసన్నం చేసుకొని 'రండి.... రండి....బావగారా....ఎప్పుడు రావడం... ఆ....ముందుగా ఉత్తరం వ్రాస్తే స్టేషనుకు రాకపోదునా....అయ్యో....ఇల్లు తెలుసు కోవడానికి ఎంత శ్రమపడ్డారో ఏమిటో..."

అంటూ తెగ నొచ్చుకోసాగింది.

గుమ్మంలోని వ్యక్తి తెల్లబోయాడు. కంగారుపడ్డాడు. ఖంగారుగానే మాట్లాడాడు "ఆఁ....ఇదే రావడం___ఇంతకీ లోపలకు రానిచ్చేదేమైనా వున్నదా ఇక్కడే....!"

"అయ్యయ్యో ఎంతమాట బావా రండి" అంటూ దారితొలగి "అలా కుర్చీలో కూర్చోండి....కాఫీ త్రాగుతారా లేక పాలు మాత్రమేనా" అంటూనే లోపలికెళ్ళింది.

అయోమయంగా కుర్చీలో కూలబడ్డాడు మురళి. చెమటపట్టిన ఒళ్ళు నోటితోనే ఊదుకొని ఆలోచనారహితుడై వంటింటి వైపు చూస్తున్నాడు.

కాఫీ కప్పుతో వచ్చిన సంగీత కాఫీ మురళికిస్తూ "ఇంటి దగ్గర అంతా క్షేమమా బావగారూ. అత్తయ్య తిరుగుతున్నారా... పాపిష్టిదాన్ని యీ వయసులో ఆమెను చూసుకొంటూ ఆమె సేవ చేసుకొంటూ.."

కాఫీ త్రాగలేదు మురళి. ఢామ్మంటూ టేబిల్ మీద పెట్టేసి 'స్టాపిట్....సంగీతా ఆపిక....మెలిక వొద్దు సాఫీగా రా' అనేసాడు గట్టిగా.

'అయ్యో అదేమిటండీ నే నేమన్నానని మీ కంత కోపం వచ్చింది. ఎప్పుడో ప్రొద్దు ననగా ఆఫీసుకెళ్ళారు ఇంతవరకూ రాక పోతే ఒకవేళ ఊరికిగానీ వెళ్ళొచ్చారేమో ననీ. గడియారం తొమ్మిది గంటలు కొట్టింది. 'చూశారా నేనన్నది నిజం' అని ముగించింది సంగీత.

లలిత లలితంగా మురళి మీసకట్టు అతన్ని చిరాకు పెట్టసాగింది 'నువ్వు మగాడివోయ్. ఏమిటా అమ్మాయి అగడం. సంగతేమిటో కనుక్కో' అంటూ సన్నగా పొడవసాగాయ్ అతని మీసాలు.

'సంగీతా, నీ సంగీతమిక ఆపు. అసలు సంగతేమిటీ? నీ యీ నాటక ప్రదర్శన వెనుకగల కథాకమామీషూ ఎట్టిది.... త్వరగా చెప్పేయ్' అంటూ భయపడుతూనే కొంచెం గట్టిగా అన్నాడు.

''మహాశయా! ప్రశ్నలడగవలసిన నన్ను పట్టుకొని మీరే ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారే. ఇదేమిటీ కౌంటర్ అఫెన్సివ్ స్ట్రాటజీనా?''అంది సంగీత చలించకుండా.


మురళి మీసాలూరు కోవడం లేదు. ఊరికే ఎగిరెగిరి పడుతున్నాయ్. "అవురవురా! ఆడది నిన్ను నిలబెట్టి ప్రశ్నలు వేయడమా. తగదుగాక తగదు. నువ్వేదైనా చేస్తే చెయ్యి లేదా లేచి రేజరందుకొని మమ్మల్ని చంపేసెయ్" అంటూ గొడవపెట్టేసాయి.

చర్రున లేచాడు మురళి ''ఏమిటోయ్ నీ గొడవ. నీ ప్రశ్నలకు సమాధానం నేను చెప్పాలా? ఆఁ! ఆఁయ్! నీ ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాలా? సమాధానం? నేను! ఆయ్! నేను నీకు సమాధానం....'' సాగిపోతున్న అతని వాక్ప్రవాహం వైవిధ్యం లేకుండా ఒకే రకంగా, సమాధానం, ప్రశ్న, నేను, నువ్వు, వీటినే తిరగేసి బోర్లేసి పక్కకేసి హైరానపడుతోంది

సంగీత దృఢంగా అంది "అవున మీరే....నా ప్రశ్నలకే....సమాధానమే... చెప్పాలి...." అంది వత్తిపలుకుతూ.

'ఏం వోయ్ మీసమూ ఏం చేద్దమంటావ్?' మురళి ఆలోచనా పూరితమై ప్రశ్నకు మీసాలోసారి పేలవంగా నవి 'లాభం లేదు లాభం లేదు మూ

నేరం నాది కాదు - ఆకలిది!



గొప్ప బాడ్‌గా వున్నట్లుంది 'మనావిడకి'. ఎలాగోలా కాంప్రమైజ్ ట్రైచెయ్యి. మరీ లొంగిపోకూ, మేము నిన్ను వదలాలంటే బాధగా వుంటుంది మరి ఆఁ" అని వూరుకొన్నాయి.)

"చెప్పాలి నేను కాదన్నానా! సంగీతం అబ్బ కోపంగా వున్నా నీ మాటలు "కోపసంగీతం"లా వున్నాయి తప్ప మరో వంక లేదు ఆఁ ఇంతకీ నీ ప్రశ్నలేమిటి బేబీ త్వరగా చెప్పమ్మా ఆకలేస్తోంది. అన్నం తినాలి. ఆ తరువాత కూడా 'ఆకలే'స్తోంది. చెప్పూ ఊఁ" అన్నాడు వీలైనంత లౌక్యమూ, ప్రేమ కలబోసి నటిస్తూ

" 'షార్ప్'అంటే అర్థంసెలవిస్తారా?"

"సిల్లీ కొశ్చన్ నీ డిగ్రీ చదువేమైనట్లు? ఇంత చిన్న పదానికి అర్థం తెలియదా డిస్‌గ్రేస్ టూ ది మోడరన్ ఎడ్యుకేషన్—యూనివర్శిటీ స్టాండర్డ్సు చెప్తా మంచినీళ్ళు" అన్నాడు మురళి.

"ప్రశ్నల అంకం ముగిసేకే మంచి నీళ్ళు. మీరు నా ప్రశ్నలకు దయచేసి సమాధానం చెప్తేచాలు.ఉపన్యాసాలొద్దు."

"షార్ప్ అంటేపదునుగా అప్పుడప్పుడూ నేను షేవ్ చేసుకొనేటప్పుడు బ్లేడు తెగిందనుకో, అది చాలా షార్ప్‌గా ఉందన్నమాట. ఇప్పుడు నువ్వున్న మూడ్ ఉందిచూడు నీలో కోపం చూశావా? అది కూడా "షార్ప్" అని వర్ణించవచ్చు." 'డు ము వు లు ప్రథమా విభక్తి' చెప్పినంత బుద్ధిగాను చెప్పి సిగిరెట్ పెట్టె, అగ్గిపెట్టె బయటికి తీశాడు మురళి.

"నో స్మోకింగ్ తరువాత ప్రశ్న 'ఫైవ్‌థర్టీ షార్ప్' అంటే అర్థం?"

మురళికి షాక్ కొట్టినట్లయింది. ప్రశ్న విడిపోయింది. సమస్య తీరిపోయింది. సంగతి తెలిసిపోయింది. 'ఈ కోపానికి కారణం ఇదా! ఓహో ఇదా!'—అనుకొన్నాడు.

"అర్రెర్రెర్రె అదా విషయం. సంగీతా డియర్ ప్రియా "

"విశేషణాల సంబోధనలు వద్దు. సమాధానం కావాలి."

మీసం మళ్ళీ ఒక పోటు పొడిచింది మురళిని 'నువ్వూరుకో మధ్య నేనెలాగో సర్దబోతుంటే పెద్ద మీసాల్తిప్పుతా నంటావ్' అని మీసాల్ని కోప్పడి సంగీతకు సమాధానం చెప్పసాగాడు.

"చూడు సంగీతా 'ఫైవ్‌థర్టీ షార్ప్' అంటే ఖచ్చితంగా సెకండ్లు కూడా తేడా లేకుండా 'అయిదున్నర' అంటే అయిదు గంటల ముప్పై నిమిషాలన్న మాట "

"సరిగ్గా ముప్పై నిమిషాలయి వెతుకుతున్నాను బాబూ నీ కొంప ఏ అబిడ్స్ సెంటర్లోనే తీసుకొని ఏడ్వగూడదూ ఇల్లు.. ఆ(" అంటూ లోపలికొస్తున్న ఓశాస్త్రీని నోరు తెరచుకొని చూస్తుండి పోయింది సంగీత.

మురళి తేరుకున్నాడు. "హాయ్ రమణా ఒరేయ్ నువ్వునా నువ్వే



శ్రీ లక్ష్మి ప్రొడక్షన్స్ పతాకం క్రింద నిర్మాత ఎ. పూర్ణచంద్రరావు నిర్మించిన 'రాజు వెడలె'లో హీరో శోభన్ బాబు. ఈ చిత్రానికి దర్శకుడు తాతినేని రామారావు.

అవునూ రెండు సంవత్సరాలు దాటిపోలా నువ్వెళ్ళి....రా. రా. ఒక్కడివేనా. కూర్చో ముందు" అంటూ ఆ శాస్త్రీని కౌగలించుకొని ఓ కుర్చీలో కూలేశాడు మురళి. సంగీత అర్థంగాకుండా చూస్తుండిపోయింది అయోమయంగా.

"ఆగు నాయనా నా శ్రీమతీ, జూనియర్‌ను ఇంటిముందు టాక్సీలో "

"నేను తీసుకొస్తాను ఆ సంగీతా... నీకు తెలియదు కదూ....వీడు మనవాడే.... చాలా క్లోజ్....ఎంత క్లోజంటే చాలా క్లోజన్నమాట. రమణ పూర్తి పేరు నాకూ గుర్తులేనంత పొడుగనుకో. రేయ్ రమణా సంగీతరా ఆ నా జీవన సంగీతే వస్తా" అంటూ బయటకు దూసుకుపోయి మరో రెండు నిమిషాలకు పెద్ద సూట్‌కేసూ, ఓ చిన్న బ్యాగూ, శ్రీమతి రమణ, జూనియర్ రమణ వీళ్ళతో తిరిగివచ్చాడు.

తరువాత ఓ అరగంటసేపు ఆ ఇంట సందడి నిండింది. సంగీతను కూడా తమలో చేర్చుకొని ఆ మిత్రులిద్దరూ ఎన్నో ముచ్చట్లాడారు. శ్రీమతి రమణ తలనొప్పిగా ఉందని పడుకొంది.

మాటల మధ్యలో అన్నాడు రమణ "చెల్లాయి (సంగీత) సెలక్షన్ బాగుందిరా' అని.

"అవును. సెలక్షన్ బాగుండకపోతే నన్ను ఎలా ఎన్నుకొంటుందీ?" అన్నాడు కొంటెగా నవ్వుతూ మురళి.

"అది కాదోయ్ బడుద్ధాయ్. నా ఉద్దేశ్యం ఏమిటంటే నీ సెలక్షన్ బాగుందీ, ఇంత మంచి అమ్మాయిని కొట్టేశావూ అని" అన్నాడు రమణ.

"మరి నేనంటే ఏమిటనుకొన్నావురా! నా సెలక్షన్ బ్రహ్మాండం కాదూ సంగీతా?" అన్నాడు మళ్ళీ మురళి.

"అవును సార్ మీ కత్తికి రెండు వైపులా 'షార్ప్'నెస్ వుంది. ఎలా అయినా అది మీ గొప్పే. మేం వప్పేసుకొంటున్నాం. ఏం అన్నయ్యగారూ వప్పేసుకొందాం" అంటూ నవ్వింది సంగీత.

ఇంకా కొంచెంసేపు అలాగే మాట్లాడుకున్నారు. నవ్వుకున్నారు. రమణ మీదుగా మురళీ, సంగీతలు సరసాల యుద్ధం చేసుకున్నారు. అలా వాతావరణంలో మహత్తరమైన ఆనందం నిండివుండగా తేలు కుట్టినట్లరిచాడు రమణ 'పదిన్నరయి పోయిందిరోయ్' అని.

"ఏం కొంప మునిగిందీ సుబ్బరంగా భోంచేశావ్ నిద్ర వస్తే పడుకోవచ్చు. అంత ఖంగారు దేనికీ?" అన్నాడు మురళి.

"ఏడ్చావ్. టాక్సీ అర్జంట్‌గా టాక్సీ కావాలి. 11 గంటల బస్సుకి వెళ్ళాలి. నువ్విక్కడ ఏడ్చావని చాలా కాలమయిందని పరుగెత్తుకొచ్చాను. మళ్ళీ వచ్చేటప్పుడు ఉంటా నాల్రోజులు టాక్సీ. టాక్సీ" అంటూ హడావిడిచేసి మరో పది నిమిషాల్లో టాక్సీ ఎక్కుతూ 'వస్తానమ్మా. మళ్ళీ వస్తాను. ఈ లోపు మా కోసం ఏదైనా స్పెషల్స్ చేసివుంచు. వస్తాన్రా—పోనీయ్ టాక్సీ' అన్నాడు రమణ. టాక్సీ బుర్రుమంది.

సంగీత వెనుకే లోపలికొచ్చిన మురళి జేమ్స్‌బాండ్ షార్ప్‌నెస్‌తో తలుపు గడియ పెట్టి "సంగీతా" అన్నాడు.

అతనివైపు ఏమిటన్నట్లుగా చూసింది సంగీత. ఆమె చూపుల్లో రమణ రాక ముందున్న కోపం కన్పడలేదు. నవ్వుతున్నాయి కళ్ళు. 'థాంక్స్‌రా రమణా' అనుకున్నాడు మురళి. 'బతికిపోయాం గురూ' అన్నాయతని మీసాలు. 'అయినా ఎందుకైనా మంచిది శత్రుశేషం ఉండకూడదు. ఈ లోపునే విషయం చెప్పెయ్. అంతా క్లియర్ అయిపోతుంది. మళ్ళీ ప్రశ్నల గురించి ప్రారంభమయితే అంతా కన్ఫ్యూజవుతుంది జాగ్రత్త' అని హెచ్చరించాయి కూడా!

తనవంకే చూస్తున్న సంగీతవంక తన్మయంగా చూస్తూ ఆమె దగ్గరగా జరిగి "మా ఆఫీస్ బోయ్‌ని టిక్కెట్లకు పంపితే ఇవ్వాళ్ళకు లేవని రేపు ఫస్ట్‌షోకి తెచ్చాడు. ఒట్టు, నీమీద ఒట్టు. ఇవిగో టిక్కెట్లు

చూడు. పోతే వస్తుంటే స్కూటర్ టైర్ పంచరయి అది ఊడదీసి బాగుచేయించి ఆలస్యమై వచ్చేసరికి ."

"ఇకనాపండి" అంది సంగీత కొంచెం గట్టిగా! మురళి అదిరి పడ్డాడు. మీసాలు ఖంగారుపడ్డాయి.

అనుమానంగా సంగీత ముఖంలోకి చూసిన మురళికి మతిపోయింది. ఆమెకళ్ళ నిండుకొన్న నీరు. మురళి దగ్గరగా జరుగుతోంది సంగీత "అయిదున్నరకు మీరు రాలేదూ, అన్న కోపంతో వివేకం మరిచి అసలు సంగతి పూర్తిగా అడిగి తెలుసుకోక ముందే మిమ్మల్ని మిమ్మల్ని " అంటూ ఆగిపోయింది.

"ఈజీ బేబీ నన్నేమన్లా నువ్వు. సరదాగా...నేనేం అనుకోలేదోయ్ ఏమిటిది అబ్బెబ్బె" అంటూ ఖంగారుగా ఓదార్చాడు మురళి.

"అప్పటికి అన్లేదేమో. కోపపుమైకంలో తర్వాత మీరేం చెప్పినా అదంతా నాటకం అనుకొనే దాన్నేమో! అపార్థం చేసుకొనే దాన్నేమో ,!

"ఆగు" అన్నావా! చూడు నేనెన్నోసార్లు చెప్పానుగా. ఎప్పుడూ అపార్థం చేసుకోవద్దు, అపార్థం చేసుకొంటే అర్థం చేసుకొనే అవకాశం వుండదు గనుక అపార్థం చేసుకోవద్దు. అర్థం చేసుకొంటే అపార్ధం చేసుకొనే అవసరమేలేదు. అపార్థంచేసుకొంటే అర్ధంచేసుకొనే. ."

"ఆపండి స్వామీ ఇప్పుడు నిజంగా కోపమొస్తుంది, మీరాపకపోతే. చచ్చాను ఆ అర్థాలు అపార్థాలు లెక్కపెట్టలేక" అరిచింది సంగీత

"అలా అపార్థం చేసుకొనేట్లయితే నేను మాట్లాడను. నన్నర్థం చేసుకోవాలు"



అంటూ సంగీతను దగ్గరగా . . చాలా దగ్గరగా లాక్కున్నాడు మురళి. ఆ కౌగిలిలో నుండి అంది "ఏమైనా, రమణగారు దేవుడిలా వచ్చి అడ్డు పడ్డారు. లేకపోతే మిమ్మల్ని అపార్థం చేసుకొని ఎన్నెన్ని మాటలు అనేదాన్నో మిమ్మల్నర్థం చేసుకోక అపార్థం చేసుకొన్నందుకు నన్ను మన్నించరూ "

నవ్వాడు మురళి, హాయిగా "చూడవోయ్. అందుకేమనం ఈ సినిమా చూడాలన్నాను. ఆ సినిమా వాళ్ళేం చెప్తున్నారో తెలుసా 'లవ్ మీన్స్ నాట్ ఎవర్ హావింగ్ టుసే యు ఆర్ సారీ' వాళ్ళింగ్లీషులో ఎలా అన్నా మన తెలుగులో ఏమనాలంటే" "ప్రేమికుల మధ్య క్షమించమనుకోవడాలు లేవు. ఏదైనా పొరపాటు జరిగితే క్షమించేసుకోవడాలే." మాట పూర్తికాకముసుపే బెడ్‌రూం చేర్చాడు సంగీతను లైటు తీసేసి వస్తూ పొరపాటున సంగీత కాలు తొక్కిన మురళి "సారీ" అన్నాడు.

"అదుగో సారీ చెబ్తున్నారు లవ్ మీన్స్ నాట్ ఎవర్ హావింగ్ టు సే యు ఆర్ సారీ."

"అవును కదూ మర్చిపోయాను. సారీ చెప్పేశాను. సారీ ఇంకలా చెప్పను . . ఇప్పటికి సారీ " ★

మినీ కథ :

"శ్రీరాముడు పంహార్ఛు!"

లంకాధీశుని హతమార్చి సీతను చెర విడిపించాడు శ్రీరామచంద్రమూర్తి.

"అయ్యో! సీతా! నా చెలీ! ఎంతగా మారి పోయావు? నీ దర్శన భాగ్యం ఈ నిర్భాగ్యుడి కెన్నాళ్ళకు కలిగింది!" అన్నాడు శ్రీరామచంద్రమూర్తి దూరంనుంచే—

సీత విరహంతో తన ప్రభువుకోసం తపనపడుతోంది. శ్రీరాముడు చేతులు చాచి తన కౌగిట్లోకి లాక్కుంటాడను కుంది అమాయకురాలు.

"అదేమిటి ప్రభూ అలా అంటున్నారు? అశోక వనమనే ఖైదులో ఉన్న నేను నిర్భాగ్యురాలిని కాని, తమరు కాదు. రండి ప్రభూ! అందుకోండి నా మేను తమకోసం పరితపిస్తూంది!"

"వద్దు సీతా! తొందరపాటు వద్దు. నీ శరీరపు తపనను, తహతహను కొంచెం ఆపుకో" అన్నాడు శ్రీరామచంద్రుడు.

సీత నివ్వెరపోయింది.

"అదేమిటి స్వామీ! అలా అంటున్నారు. తమరలా అనడానిక్కారణం? వియోగభారంతో నిండిన నా శరీరం, తమకోసం ఇంకా నిరీక్షించగలదా?"

"కొంచెం ఆగు సీతా! నాకో వ్రతముంది. ఆ వ్రతం పూర్తయేవరకూ నిన్ను తాకరాదని గురువాజ్ఞ!" అన్నాడు శ్రీరామచంద్రమూర్తి

"గురువర్యుల ఆజ్ఞా! హా నాథా ఎంత మాటన్నారు. ఎంచేత తమను తాకకూడదో సెలవియ్యండి ప్రభూ!" అంది సీత గద్గద కంఠంతో.

"నేను చెప్పలేను సీతా! ఆ కారణం గురువర్యులైన వసిష్ఠుల వారే చెప్పాలి. నా నోరు మూగపోయింది."

"అదేవిటి స్వామీ! మీరే చెప్పాలి. చెప్పకపోతే తక్షణమే, ఎదురుగా కనిపిస్తున్న అగ్నిలో దూకి దగ్ధమైపోతాను" అంది సీత.

"అదేనమ్మా సీతా మాక్కావలసింది. నువ్వు అగ్నిలో ప్రవేశించడమే మా కవసరం" అన్నారు వసిష్ఠులవారు మధ్యలో జోక్యం చేసుకుంటూ—

"హేతువేమిటో సెలవిస్తారా గురువర్యులు?" ప్రశ్నించింది సీత

"ఎందుకంటావా? నీవు అనేక దినాలు రావణ బ్రహ్మ వద్ద ఉన్నావు. ఆ క్రూరుడు నిన్ను అశోకవనంలో బలాత్కారం చేసినట్టు తెలిసింది. అతడు నిన్ను చెరలో చెరచేదేమోనని మా అనుమానం" అన్నారు వసిష్ఠులవారు.

"అగ్నిలో ప్రవేశిస్తే మీ సందేహ నివృత్తి ఎలా అవుతుందో సెలవియ్యండి గురువర్యా!"

"నువ్వే పతివ్రతవైతే అగ్నిలో దహనం కావు. లేకపోతే దహనమైపోతావు!"

"తప్పు గురుదేవా! మీరలా సీతామాతను పరీక్షించడం ధర్మంకాదు!" అన్నాడు, ఇంతలో హనుమంతుడు జోక్యం చేసుకొని.

"లేదు హనుమాన్, గురువాజ్ఞను

ధిక్కరించరాదు" శ్రీరామచంద్రమూర్తి.

"క్షమించురామా! ఈ సందర్భంలో సీతామాతను అగ్ని ప్రవేశం ద్వారా పరీక్షించడం అక్రమం! అన్యాయం! మిమ్మల్ని ధిక్కరిస్తున్నందుకు మన్నించాలి!"

"ఆంజనేయా! నువ్వీ విషయంలో అడ్డు తగలకూడదు. సీత అగ్నిలో ప్రవేశించి తీరాలి" అన్నారు వసిష్ఠులవారు కఠినంగా.

"ఆ మాటకొస్తే ముందు శ్రీరాముల వారే అగ్నిలో ప్రవేశించాలి!" అన్నాడు ఆంజనేయుడు.

"అదేమిటి వాయుపుత్రా! భర్త అగ్నిలో ప్రవేశించడం ఎక్కడైనా ఉందా?" అన్నారు వసిష్ఠులవారు.

"లేకపోవచ్చును కాని మనం అవలంబించాలి" అన్నాడు ఆంజనేయుడు.

"శ్రీరాముడే అగ్నిలో ఎందుకు ప్రవేశించాలో సహేతుకంగా నిరూపించు." అడిగారు వసిష్ఠులవారు.

"తప్పక" అన్నాడు హనుమంతుడు- "సీతామాతకు శీలభంగం అయిందేమో అనే కదా ఆమెను అగ్నిలో ప్రవేశించమన్నారు? అలాగైతే సీత తన వద్ద లేనప్పుడు ఒంటరిగా ఉండలేక అతను ఏ పరస్త్రీతో సంచరించాడో ఎవరికి తెలుసు? ఆడది చెంతలేకుంటే ముందు చెడేది మొగాడే? అంచేత శ్రీరాముని శీలం పరీక్షించడానికి అగ్ని ప్రవేశం అవసరం."

"ఎంత ఘోరం!" అంటూ మూర్ఛపోయాడు శ్రీరాముడు.

—రావి-ఎస్- అవధాని

చంద్రకాంతలు

పొద్దు గుంకిపోగానే
వికసిస్తాయి ఈ పూలు
పసిపిల్లల్లా—

చంద్రుడి పైట కప్పుకొని
సూర్యుడు కనుమరుగయ్యాక
ఒక్క రాత్రే ఉంటాయి
అవి పూలు పూలలా—

తెల్లారి వొడిలి రాలిపోటానికి
సిద్ధమైన ఆ పూలే
మళ్ళీ వికసిస్తాయి
రాత్రికి —

అవును
రాత్రే వికసిస్తాయి
నరాల గుండా కన్నీరు ప్రవహిస్తుంటే
కామం బల్లి కళ్లు
చటుక్కున నోట కరుస్తాయి
ఈ పూలనే—

పాతివ్రత్యం ఇంటి ముంగిట
ముగ్గులా నిలవవలసిన ఈ పూలే
సంఘం దృష్టిలో
గోరింట ముళ్ళు
అవును
ఆకలి నీకు తెల్సా —?

అది ఎంతటి పాతాళానికి
నెట్టి వేస్తుందో—
అందుకే వికసిస్తాయి
ఈ పూలు రాత్రిపూట
వీటిని నేను
వారకాంతలనను
చంద్రకాంతలంటా—

—సుభాష్‌చంద్ర

మిస్టర్ సంపత్ ఎం.ఏ.

మాదిరెడ్డి సులోచన

జరిగిన కథ

ఆదర్శాలకూ, అవసరాలకూ జరుగుతున్న పోరాటంలో అవసరాలదే పైచేయి అని భావించక తప్పని పరిస్థితులలో చిక్కుకున్నాడు సంపత్ కుమార్. ప్రేమించిన సునీతి అపార్థం చేసుకుంది. సునీతి తండ్రి శివరాజుగారి బాకీ వెంటనే కట్టవలసి వచ్చింది. తల్లి అనారోగ్యం ఆందోళన కలిగిస్తూంది. న్యాయమార్గాన సంపాదన కోసం ప్రయత్నించి పరాజితుడవుతున్నాడు సంపత్. శివరాజుగారు పక్షవాతంతో మంచాన పడ్డారు. ఆయన కుటుంబం హఠాత్తుగా సంక్షోభానికి లోనైంది. అవసరాలకు లొంగాడు సంపత్. 'మేల్ ప్రాస్టిట్యూట్'గా తయారయేందుకు కూడా సిద్ధమై అస్తానా దగ్గర ఉద్యోగానికి చేరాడు. ఒకరోజు చాలామంది హైసొసైటీ యువతుల కోర్కె తీర్చేందుకు వారిముందు నగ్నంగా నిలబడేందుకు సిద్ధమయ్యాడు. ఆ దుస్థితినుండి సీత కాపాడింది. సంపత్ తల్లి మరణించింది. సీత అండగా నిలిచిందతనికి. సునీతికీ సంపత్ కూ మధ్య దూరం పెరిగిపోతోంది. తన మాట కాదన్నందుకు అస్తానా సంపత్ ను బెదిరించాడు. సీత సహకారంతో పెద్ద బిజినెస్ మాన్ అయ్యాడుసంపత్. సీత భర్త గుప్తాకు కంటగింపుగా వుంది సంపత్ ను చూస్తేనే. సునీతి కుటుంబం ఆర్థికంగా అస్తవ్యస్తమైన స్థితిలో పడింది. సంపత్ తెలివితేటలతో వ్యాపారాన్ని అమిత వేగంగా వృద్ధిపరచాడు. గుప్తా స్వంత ప్రయోజనాలకోసం తన వ్యాపారసంస్థను అప్రతిష్టపాలు చెయ్యడం సహించలేక అతన్ని వ్యాపార బాధ్యతల నుంచి తొలగించాడు సంపత్. గుప్త సీత దగ్గర మండిపడ్డాడు. తప్పని పరిస్థితిలో సునీతి ఇల్లు వేలం వెయ్యబడింది. సంపత్ ఆ ఇంటిని వేలంలో పాడి శివరాజుగారి పేర రాయించాడు. సునీతితో సఖ్యంగా మాట్లాడుదామని అతను చేసిన ప్రయత్నం విఫలమయింది.

"రహమాన్! సునీలమ్మ, పిల్లలు ఎటో వెడతామన్నారు. తీసుకువెళ్ళు" అన్నాడు. అతను తల వంచి అభివాదం చేసి కారు వెనక్కు తిప్పాడు. డ్రైవర్ వెళ్ళిపోయాక టాంక్ బండ్ వైపు నడిచాడు.

"వీళ్ళంతా అదృష్టవంతులంటాను...

ఆ చుట్టుప్రక్కల వారి గురించి తను చేసిన వ్యాఖ్యానము గుర్తుకు వచ్చింది.

"ఏమో ఎవరు చూడొచ్చేరు! ఒక నాడు నువ్వూ వారి జాబితాలో చేరిపో వచ్చు." సునీతి అందమైన నవ్వు కళ్ళ ముందు కదిలినట్టయింది. ఇద్దరూ ఆశలతో కోటలు కట్టారు.

"పరిస్థితి ఎప్పటికిలాగే ఉంటుందా? నువ్వు ఐ.ఏ.ఎస్. పరీక్ష పాసయి ఉద్యోగంలో చేరితే, నేను ఎమ్మెస్సీ చేస్తే ఇద్దరం సంపాదించుకుంటాం. ఇల్లు కట్టుకోవటం సమస్యా."

ఆ సునీతి పూర్తిగా మారిపోయింది. తను ఏం చేస్తే ఆమెను పొందగలడు! సీత నాగరికతా ప్రపంచమంతా గాలించి తెచ్చిన అమ్మాయిలలో ఒక్కరూ నచ్చలేదు. తను సునీతిని తప్ప తన జీవితంలోకి ఎవరిని ఆహ్వానించలేదు. పౌరుషంగా ఏదో అన్నా, తనకు మాత్రం ఆమె క్షమిస్తుందన్న నమ్మకం లేదు. ఆమె అపార్థాలు తొలగిపోతాయన్న ఆశ అంతకంటే లేదు. ఏం చేయాలో అర్థం కాలేదు. లక్ష్మికి ట్యూషన్ పెట్టించమన్నాడు. సునీతి ఊరికేనే చెబుతానని అందట. అన్ని ద్వారాలు మూసుకుపోయాయి.

"నమస్తే సంపత్ సాబ్!"

ఉలిక్కిపడి చూచాడు. అతడిని ఎప్పుడూ చూచినట్టు గుర్తులేదు.

"నమస్తే!" అన్నాడు తన తడబాటు కప్పిపుచ్చుకుంటూ.

"మొన్న వాణిజ్య సంఘ హాలులో మీ ఉపన్యాసం విన్నాను. చాలా బాగుంది. చిన్నరకము దోపిడి అయితే దొంగ, కాస్త పెద్ద తరహా దోపిడి అయితే వ్యాపారము, పెద్ద తరహా దోపిడి అయితే రాజకీయమని .. సింప్లీ మార్వలెస్ ."

అతను అంటుండగానే మరో అయిదారు గురు గుమికూడారు. అందరూ అతని ఉదారతను కొనియాడేవారే. ఆ వాతావరణం ఇబ్బందిగా, భరించలేనట్టు, ఊపిరి ఆడనట్టు అనిపించింది. పేరు వచ్చినా కష్టమే. బయట తిరగటం నిర్బంధింపబడుతుందేమో. అందరూ వెంట రాగా, హోటల్ వరకు వచ్చాడు. అతనితో ఇంకా మాట్లాడాలని, అతన్ని వదలలేక వదలలేక వెళ్ళిపోయారు వారంతా. మరో బ్యాచ్ హోటల్ లాంజ్‌లో ఎదురుచూస్తున్నారు. వారిని చూడనట్టే లిఫ్ట్‌వైపు వెళ్ళాడు.

"సర్ మీకోసం!" బాబు ఏదో చెప్పబోయాడు.

"బాబూ ప్లీజ్! నేను బాగా అలసిపోయాను. రేపు రమ్మను" అని లిఫ్ట్ వాడివంక చూచాడు. అతను బటన్ నొక్కాడు. పైకి వెళ్ళాడు, అలా వెడుతుంటే. సునీతి ఒకప్పుడన్న మాటలు గుర్తుకు వచ్చాయి.

"నువ్వు ఇంతయి, అంతయి పైకి పోతే నిన్ను చూచి అందరూ గర్వపడే

రోజు వస్తుంది. అందరూ నీ చుట్టు తిరుగుతారు." అందరూ చుట్టు తిరుగుతున్నారు గాని గర్వపడేవారే లేరు!" జవాబులేని ప్రశ్న.

"సాబ్!..." లిఫ్ట్‌వాడు చూచాడు.

"ఓ .." దబ్బున బయటికి వచ్చి, అయిదు రూపాయల నోటు అతని చేతిలో పెట్టి గదిలోకి వెళ్ళాడు. అతను బెల్ కొట్టక పూర్వమే ఇద్దరు సర్వర్లు వచ్చారు. చేతులు కట్టుకుని ఏమి ఆజ్ఞ అన్నట్టు నిలబడ్డారు. "ఒక గ్లాస్ జ్యూస్ చాలు" అన్నాడు. అలసటగా మంచానికి చేరబడి. పది నిమిషాల తరువాత బాబు అడుగుల చప్పుడు వినిపించింది.

29

హాల్లో అస్తానా, శర్మ, లింగయ్య, నాయుడు, మరి కొంతమంది కూర్చుని ఉన్నారు. సంపత్‌ను చూస్తూనే అందరూ లేచారు.

"సారీ మై డియర్ ఫ్రెండ్స్! మిమ్మల్ని డిసప్పాయింట్ చేసినట్టున్నాను." చిరునవ్వుతో అందరికి కరచాలనం చేశాడు. అందరూ రెండు కండ్లనే వెయ్యి కండ్లుగా మార్చి అతని వంక చూచారు ఆశ్చర్యంగా అపనమ్మకంగా. "బాబూ!" అతని పిలుపుకు అర్థం గ్రహించిన బాబు అందరి వంక చూచాడు.

"హాట్, కోల్డా?"

"ఏం వద్దు బాబుగారూ! సంపత్‌గారి ముఖం చూస్తేనే కడుపు నిండిపోయింది" నాయుడు బొజ్జ నిమురుకున్నాడు.

"ఎక్కడ చూచినా మీ పేరే బ్రదర్!" లింగయ్య నాలుక తడుపుకున్నాడు.

"కమాల్ చేసినావు సంపత్ భయి!" అస్తానా ... ఏదో అనబోయాడు.

"జరిగింది పోనివ్వండి. కమ్ టు ద పాయింట్," సంపత్ బొమ్మలు ముడిచాడు.

"అదే . అదే. నాకు పర్సనల్‌గా మాట్లాడే అవకాశం కావాలి." నాయుడు అడిగాడు.

"రండి .. " సంపత్ తన గదిలోకి దారితీశాడు. మిగిలినవారు కంగారుగా చూచారు.

"మీరు కూర్చోండి. అందరితో మాట్లాడే ఏర్పాటు నేను చేస్తానుగా...." బాబు అందరికి సర్దిచెప్పి, వాళ్ళు కూర్చున్నాక కాఫీ తీసి ఇచ్చాడు.

గదిలోకి వెళ్ళగానే సంపత్ ఎ.సి. ఆన్ చేశాడు. నాయుడికి ఇష్టమైన డ్రింక్ తీసి కలిపాడు.

"గుడ్! మా దారికి వచ్చావన్న మాట." నవ్వి అది తీసుకున్నాడు. సంపత్ నవ్వుకున్నాడు.

"చెప్పండి విషయమేమిటో?"


"నా విషయమంతా వినాలంటే ఒక్క రోజు చాలదు సంపత్. నీ సమయము వృథా చేయాలని కాదు. క్లుప్తంగా చెప్పాలంటే నా వ్యాపారమంతా మేడి పండ సామెతలా ఉంది" అన్నాడు.

"ఏదయినా ఆర్థిక సహాయమా?"

"అది కాదు. నీవు ఇప్పుడు ప్రపంచమంతటా పేరు తెచ్చుకున్న వ్యాపారవేత్తవు. నీ సమర్థత చూడకపోయినా ప్రతిరోజూ వింటూనే ఉన్నాను."

"నాయుడుగారూ! ప్రత్యేకంగా పని

నాది కాదు-ఆకలిది!



గట్టుకుని నా సమర్థతను పొగడనక్కర్లేదు. అసలు విషయం చెప్పండి."

"అదే ఈ వ్యాపారమంతా పార్టనర్ షిప్‌లో చేద్దామని. నీకున్న పేరునుబట్టి ప్రభుత్వమిచ్చే కంట్రాక్టులు కూడా తేలికగా దొరుకుతాయి."

"సారీ మిస్టర్ నాయుడు! వియ్యమయినా, కయ్యమయినా సాటివారితో చెయ్యమన్నారు ."

"సంపత్ దేవిరిస్తున్నానని నన్ను తక్కువగా అంచనా వెయ్యకు. నా డబ్బు "

"వివరాలు అక్కరలేదు. అభిప్రాయాలే కలువవు. గుడిని, గుడిలో లింగాన్ని మింగుదామని భావించేవారు మీరు. ప్రసాదం జోలికి వెళ్ళేవాడిని నేను. మన దారులు సమాంతర రేఖల వంటివి."

"సంపత్! నాకు నీతులు చెబుతున్నావా! గుడిని, లింగాన్ని మింగనిదే ఇంత తక్కువ సమయములో ఇంత సంపాదించావా?" రోషంగా అడిగాడు.

"మిస్టర్ నాయుడూ! వ్యాపారానికి వచ్చావా? నన్ను బ్లాక్ మెయిల్ చేయటానికా?"

"నువ్వు నీతిని గురించి చెబితే "

"మిస్టర్ నాయుడూ! నీతి ఉందో లేదో నాకు తెలుసు. నా విషయం అనవసరం! నీ విషయంలో నాకు నమ్మకం లేదు. అర్థమయిందా?" కోపంగా అరిచాడు.

"నా అంతట నేనే వచ్చానని చుల

కనా!"

"అర్హులనుకుంటే నేనే వెడతాను" ఇక మాట్లాడేది లేదన్నట్టు లేచాడు సంపత్.

"పాముతో చెలగాటం ఆడుతున్నావు."

"ముంగిస స్వభావమున్నవాడిని "

"ఓహో, ఆ సీత " ఏదో వెటకారంగా అనబోయాడు.

"ఆమె పేరెత్తే అర్హత కూడా లేదు. మిస్టర్ నాయుడూ మీ పని కాలేదని అమాయకులను ఎరగా వాడటం అన్యాయము" సంపత్ అరిచాడు.

"ఆల్ రైట్ సీ యూ!" లేచాడు అతను. సీ యూ అనటంలో నీ పని పడతాను అన్నట్టు వినిపించింది. అతను బయటికి వెళ్ళిపోగానే ఫ్రిజ్ తీసి గ్లాసు నీళ్ళు గడ గడ త్రాగేశాడు. అతను రుమాలుతో ముఖం తుడుచుకుంటుండగానే అస్తానా లోపలికి వచ్చాడు. అతను సంపత్‌ను కౌగిలించుకుందామన్న ఉత్సాహముతో చేతులు బార్లా చాపుకుని వచ్చాడు. సంపత్ అది గ్రహించి, ముడుచుకున్నట్టు కుర్చీలో కూలబడిపోయాడు.

"కూర్చోండి అస్తానాగారూ!" ఎదుటి కుర్చీ చూపాడు. అతను ఆశాభంగము చెందినట్టు చూచి, కూర్చున్నాడు.

"మీ పని చాలా ఇరుకులో ఉంది కదూ! అనుక్షణము పోలీసుల దృష్టి నుండి తప్పించుకోవటం కష్టంగా ఉంది కదూ? నాలాంటివాడి అండ ఉంటే పోలీసుల కన్ను కప్పటం తేలిక కదూ!"

"ఆఁ మనసులోని మాట జెప్పినవు సంపత్ భయి. వ్హా! వ్హా! అతను ముఖం ఇంత చేసుకుని పొగడసాగేడు.

"నన్ను మీ పార్ట్నర్‌గా చేర్చుకుందామనేనా మీరు వచ్చింది?"

"గ్రహించేశావు "

"దయచేసి వెళ్ళిపొండి. మీ ఆఫీసుకు బోర్డు తగిలించిన పద్ధతిలో మీరు ప్రొడ్యూసర్ అయి, ప్రయోజనాత్మకమయిన సినిమాలు తియ్యండి. ఒక లక్ష కాదు అయిదారు లక్షల పెట్టుబడి పెడతాను."

"అదికాదు సంపత్ "

"ఏది కాదు. స్త్రీల ఒళ్ళమ్మి విసుగెత్తిన మీలాంటివారు అది పాత పద్ధతి అని పురుషుల వెంటపడ్డారు. మేల్ ప్రాస్టిట్యూషన్ కొన్ని దేశాలలోనే ఉందనుకుంటే మనదేశములో ప్రారంభించిన పుణ్యము నీకు దక్కుతుందనుకున్నావా?" వెటకారంగా అడిగాడు.

"సంపత్! నీ కిష్టంలేదు బలవంతం చేశానా!''

"పరిస్థితులు బలవంతము చేయిస్తున్నాయి. అవి ఆసరాగా తీసుకుంటున్నారు. వెళ్ళండి ప్లీజ్ " సంపత్ ముఖం విప్పుకున్నాడు. అతనికి ఒక్కసారి మిసెస్ వర్మ, తదితరులు, కర్టెన్స్ అమర్చి పడకగది, తన అసహాయ స్థితి గుర్తుకు వచ్చాయి. అతని ముఖం ఎఱ్ఱగా కందగడ్డలా మారటం చూచి అస్తానా మాట్లాడే ధైర్యంలేక వెళ్ళిపోయాడు. అతను అలాగే కూర్చుండిపోయాడు.



ప్రతిభవున్నా అందుకు తగ్గ అవకాశాలు లభించని తార చంద్రకళ. సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో తయారవుతున్న 'ఒక దీపం వెలిగిం... ని చిత్రంలోది.

"గుడ్‌మార్నింగ్ సంపత్...."

"గుడ్‌మార్నింగ్ లింగయ్యా. కూర్చో బ్రదర్."

అతను కూర్చున్నాడు.

"సంపత్, నన్ను అర్థం చేసుకో. నువ్వు మా కంపెనికి ఉద్యోగానికి వచ్చినప్పుడు నేను చాలా స్వార్థపరుడిలా ప్రవర్తించాను. అంతకంటే మార్గం కనిపించలేదు."


"మీ ప్రవర్తనకు సంజాయిషీ అడగటం లేదు."

"అడగకపోయినా చెప్పవలసిన బాధ్యత నాకున్నది. అప్పుడప్పుడే ఉద్యోగములో చేరాను. నీవు ఏ రూపంలో కంపనీలో ప్రవేశించినా ఆరు నెలలో అధికారులు నీ అర్హతలు గుర్తిస్తారని భయపడ్డాను. అదేం మనసులో పెట్టుకోకు" ప్రాధేయపూర్వకంగా అడిగాడు.

"ఇంత స్పష్టంగా మీ గురించి చెబుతున్నప్పుడు, మీపై కోపం పెట్టుకోవలసిన అవసరం లేదు. మీరొచ్చిన పని...."

"సంపత్! అలా పొడిగా మాట్లాడకు. నాకు జీవిత రహస్యము తెలిసి వచ్చింది. ఒకరిని అణగద్రొక్కి బ్రతుకాలనుకునే వాడు ఎన్నడూ బాగుపడడు. నా విషయమే

నేరం నాది కాదు–ఆకలిది!



మాడు, విద్యార్థికులు వస్తే నాకు ప్రమాద మని ఆలోచించానే తప్ప అసమర్థుల జీవితాలు నీటిమీది బుడగలని గ్రహించలేదు. నా ఉద్యోగం ఊడింది. అప్పుడే నీ దగ్గరకు వచ్చి మనస్ఫూర్తిగా క్షమార్పణ కోరుకుందామనుకున్నాను." అతను ఆగాడు. అతని బాధనంతా ఒకేసారి చెప్పి వేయాలన్నంత ఆదుర్దా కనిపిస్తుందా ముఖంలో.

"లింగయ్యా! కాఫీ తీసుకుందాము ఉండు" అతను కాఫీ తెప్పించాడు. ఇద్దరూ కాఫీ త్రాగారు.


"నాకు ఎంత ప్రయత్నించినా ఉద్యోగం దొరకటం దుర్లభం అనిపించింది. ప్రతిసారి సిఫార్సు యెవడు చేస్తాడు! అందుకే స్వంతంగా ఓ ఇండస్ట్రీ పెడదామనిపించింది. 'భాభా ఇండస్ట్రీస్' అని ప్రారంభించాను. చిన్న యెత్తున ప్రారంభించి, చక్కగా మేనేజ్ చేసుకోవాలనుకున్నాను. అందరూ నన్ను ఆకాశానికి యెత్తి పెద్ద ఎత్తున ప్రారంభించాలని, తమ సహాయ సహకారాలుంటాయని ప్రోత్సహించారు. నమ్మాను, కాని జీవితం నేర్పిన పాఠాలను గుర్తుంచుకుని అవినీతి, కల్తీ జోలికి పోవద్దనుకున్నాను. అది వారికి నచ్చలేదు."

"మన దేశానికి పట్టిన దుర్గతే అది. మనిషి అవినీతి పరుడుగా, అబద్ధాలకోరుగా బ్రతుకుతాడుగాని, నిజాయితీగా బ్రతుకాలంటే కత్తిమీద సాము."

"ఎక్జాక్ట్‌లీ ట్రూ సంపత్! ఇంత కష్టపడి గవర్నమెంటు ఇచ్చే లోన్ కోసము వేయికళ్ళతో ఎదురు చూస్తున్నాను. పిడుగులాంటి వార్త వచ్చింది. నా కెమికల్స్ వారు అనుకున్న మార్క్‌కు చేరలేదట.

నేనేం చేయను! వడ్డీలకు తెచ్చిన డబ్బు రెండు లక్షలు బ్లాక్ అయింది."

నేరం నాది కాదు-ఆకలిది!



"నన్నేం చేయమంటావు? కన్‌సర్న్ ఆఫీసర్‌కు చెప్పి లోన్ రిలీజ్ చేయించేదా?"

"ఇక 'భాభా ఇండస్ట్రీ' నీదే. నీ సామర్థ్యంతో దాన్ని పైకి తీసుకురా. నాకు జీతం ఇచ్చినా చాలు."

సంపత్ అతనివంక చూచాడు. ఆ కళ్ళు నిజాయితీగానే కనిపించాయి. రెండు నిముషాలు ఆలోచించాడు. మెల్లిగా లేచి అటు ఇటు రెండుసార్లు పచార్లు చేశాడు.

అతని ఆలోచనకు అంతరాయం కల్గించకూడదని లింగం కూడా మాట్లాడ లేదు.

అయిదు నిమిషాల తరువాత అతను ఫోన్ దగ్గరకు వెళ్ళి ఏదో నంబరు చెప్పి కనెక్షన్ ఇవ్వమన్నాడు. వెంటనే కనెక్షన్ వచ్చింది. ఇవతలివారు అవతలివారిని గురించి గ్రహించకూడదని అతి జాగ్రత్తగా పిలిచాడు.

"నేను సంపత్‌ను. అమ్మగార్ని పిలువు. హల్లో బాగున్నాను. విషయాలు వచ్చి చెబుతాను " క్లుప్తంగా 'భాభా ఇండస్ట్రీ' గురించి చెప్పాడు.

"తీసుకోనా? నాకేం అడ్డిషనల్ బర్డన్ కాదనుకో. అలాగే మంచిది మంచిది." పెట్టేశాడు.

"ఓ.కె. లింగయ్యా! సాయంత్రం ఒకసారి వచ్చి సైటు చూస్తాను. ఆ తరువాత ఏం చేద్దామన్న విషయం ఆలోచిద్దాం."

"థాంక్యూ థాంక్యూ సంపత్" అతని కంఠం పూడుకుపోయింది.

"వెళ్లు. నిశ్చింతగా పని చూచుకో."

"సంపత్, ఒక్కసారి మా ఇంటికి రా. అమ్మానాన్న సంతోషిస్తారు. చనువు తీసుకుంటున్నానా?"

నానికి అంటూవస్తే, భోజనముచేసి వెనక్కి రావటం కాదు కదా! కాసేపు కబుర్లు చెప్పుకోవాలి. మళ్ళీ వచ్చినప్పుడు చూద్దాం"

అతని మాట పూర్తికాక పూర్వమే బాబు తలుపు తీసుకుని వచ్చాడు.

"పదింటికి వజీర్ సుల్తానా టొబాకో వారితో అపాయింట్‌మెంటుంది సర్"

"సారీ...వస్తాను సంపత్." లింగయ్య లేచి కరచాలనము చేసి వెళ్ళిపోయాడు.

"ఒరేయ్ బాబూ! ఈ సర్ ఏమిట్రా?"

"సారూ! అందునా?"

"నీ తలకాయ. సంపత్ అను"

"అందరి ముందెలా పిలువనండీ కాదు యెలా పిలువనురా?"

"నోటితో." అన్నాడు భుజం చరిచి.

"నాకు నోరు రాదు. ఈ విషయములో నీ సలహా విననుగాక వినను." అన్నాడు కచ్చితంగా.

"ఏమిటి కధ లక్ష్మితో చాలా తిరుగుతున్నావట"

"నేనా! యెప్పుడూ లేదే సినిమాకంటే అంటే" తడబడిపోయాడు.

"ఒరేయ్! అంతగా తల క్రిందులు అవ్వాల్సిన పనేముందిరా! తప్పని నేను అనటం లేదు. చాటు మాటు వ్యవహారాలు యెందుకు? హాయిగా లక్ష్మిని పెళ్ళి చేసుకో."

"నా కంటే పదేళ్ళు చిన్నదిరా"

"ప్రేమించేటప్పుడు ఆలోచించ లేదుట్రా! అమ్మాయికిష్టమయితే అడ్డు చెప్పేవారెవరు? నేను వెళ్ళి గంగన్నతో మాట్లాడనా?"

అన్నట్టు శర్మను పిలువనా?"

"ఏమిటట!"

"అతను తన కంపనీ అమ్ముకుంటాడట. అంత డబ్బిచ్చి కొనుక్కునే శక్తి నీకే ఉందట."

"ఏం కంపనీ?"

"బిస్కట్లదనుకుంటాను."

"వెధవ బ్రతుకు. పసిపిల్లల నోటి దగ్గర కూడు పాడు చేస్తున్న వీళ్ళను నిలువునా పాతర వేసినా పరవాలేదు."

"నిజమేగాని ఇందులో గుప్తాగారికి భాగం ఉందని వినికిడి. అతని రికమండేషన్ రావచ్చు"

"రాని వచ్చినప్పటి మాట ఇప్పుడు మాకు కంపనీలు తీసుకునే ఉద్దేశం లేదని పంపించి వెయ్యి" అతనిమాటపూర్తి కాకముందే ఫోన్ మ్రోగింది. తీశాడు సంపత్.


"హల్లో సంపత్ హియర్! గుప్తాగారా? ఆ(ఆ(నిజమే. వచ్చారు. ఇంకా మాట్లాడలేదు. చూస్తాను అదేమిటో తెలియకుండా చేస్తాననే స్వభావము నాదికాదు. అవును కాదు నేను క్షుణ్ణంగా పరిశీలించాకే చెబుతాను, ఉంటాను" ఫోన్ పెట్టేశాడు.

"గుప్తాగారేనా?"

"అవును. ఇతనే మనుకుంటాడు! సాయం చేసి తీరాలంటాడేం?"

"సీతగారి భర్తగా హక్కును పొందాలనుకుంటున్నాడేమో."

"ఏమయినా అనుకోని, అతని మాట వినటం మట్టుకు కల్ల. అతడిని పంపించి



హీరో కృష్ణ సమర్పిస్తున్న కొత్త చిత్రం 'రామ రాజ్యంలో రక్తపాతం' విడుదలకు సిద్ధమవు తోంది. ఇక్కడి చిత్రంలో కృష్ణ, విజయనిర్మల, పేకేటి శివరాం ఉన్నారు.

వెయ్యి. సాయంత్రము నేను యెలాగు వెళ్ళి 'భాభా ఇండస్ట్రీ' చూస్తాను. ఈ లోపల కాస్త లింగయ్య సంగతి తేల్చు" అన్నాడు.

"అలాగే." బాబు తలుపు తీసుకుని వెళ్ళిపోయాడు. సంపత్ బెల్ నొక్కాడు. అయిదు నిమిషాల తరువాత బేరర్ వచ్చాడు.

"ఒక కప్పు స్ట్రాంగ్ కాఫీ" అన్నాడు. అతను వినయంగా తలూపి వెళ్ళి పోయాడు.

"మే అయి కమిన్ సర్?"

"కమాన్ "

తలుపు తీసుకుని మేనేజర్ వచ్చాడు. సంపత్ కుర్చీ చూపాడు.

"మీకు అన్నీ సక్రమంగా అందు తున్నాయా? ఏదయినా పొరపాటు...." చేతులు నులుముకున్నాడు.

"అంతా బావుంది. మీరేం కంగారు పడవద్దు." చిరునవ్వుతో జవాబిచ్చాడు.

"సాయంత్రం హోటల్ ఆవరణలో జరిగే పాటకచ్చేరికి మీరే చీఫ్ గెస్ట్. ఒక సారి గుర్తు చేద్దామని "

"గుర్తుంది యెనిమిదింటికి కదా "

కాఫీ వచ్చింది ఇద్దరూ తీసుకున్నారు.

సంపత్‌కు లింగయ్య రాక సదుద్దేశము తోనే అని అర్థం అయిపోయింది. తను 'భాభా ఇండస్ట్రీ'కి వెళ్ళి చూచింది, బాబు తెచ్చిన వార్తలను జోడించి, ఓ నిర్ణయా నికి వచ్చాడు. స్నానముచేసి, చాలా రోజుల తరువాత పంచె లాల్చి కట్టుకుని, హాల్లోకి వెళ్ళాడు. ఎందరో లేచి నమ

స్కరించారు. మరెందరో మర్యాదలు చేశారు. అతని దృష్టి మాత్రం ఆర్కెస్ట్రా మధ్యలో కూర్చున్న స్త్రీమూర్తిపై నిల చింది. యాభై సంవత్సరాల వయసులో, గెడ కర్రలా ఉన్న ఆ మూర్తిలో తల్లి కనిపించింది. ఆమెనే చూస్తూన్నాడు.

ఆమె ఆలాపించిన రాగాలు, శృతి ఏమీ అర్థం కాలేదు.

అలాగే చూస్తున్నాడు. పాట కచ్చేరి ముగిసింది.

"సంపత్‌గారూ! చాలా ధన్యవాదాలు. మీరు మధ్యలో వెళ్ళిపోతే అందరూ వెళ్ళి పోయేవారు. శ్రోతలుంటేనే పాడేవారికి ప్రోత్సాహము లభిస్తుంది" మేనేజరు వచ్చి వినయంగా చెప్పాడు.

"నే నున్నందుకు కాదు.ఆమె కంఠము లోని మధురత ఆకట్టుకుంది" అన్నాడు లేస్తూ.

"మీరెలా అన్నా సరే. డైనింగ్ హాల్లో డిన్నర్ ఏర్పాటు చేసాము. రండి" అన్నాడు - అతని వెనకాలే నడి చాడు. గాయకురాలు, తల్లీ కనిపిస్తూనే ఉన్నారు

"మేనేజరుగారూ! ఆ గాయకురాలుతో ఒక్కసారి మాట్లాడాలి" అన్నాడు.

"మీ గదికి పిలుచుకు వస్తానండీ" అన్నాడు.

భోజనాల తరువాత అతను గదికి వచ్చేసరికి అక్కడామె ఒదిగి కూర్చుంది. సంపత్‌ను చూచి లేవబోయింది.

"పరవాలేదు కూర్చోండమ్మా" తన ఆదరణ అంతా అమ్మా అన్న పిలుపుతో కలబోశాడు. ఆమె కూర్చున్నది.

"మీరు చాలా బలహీనంగా ఉన్నారు. పాట కచ్చేరీలు చేయటం అంత మంచిది కాదేమో."

"ఏం చేయను బాబుగారూ! పరిస్థితులు అలా వచ్చాయి. ఆయన చెయ్యని నేరా నికి జైలుపాలయ్యాడు. అబ్బాయికి యింకో సంవత్సరము చదువు ఉంది. అమ్మాయి వివాహము కావాలి" మాట్లాడ టానికి దమ్ము లేనట్టుంది.

"అమ్మా! ఇకమీదట అబ్బాయి చదువు, అమ్మాయి పెళ్ళి విషయము నేను చూచుకుంటాను. మీరు విశ్రాంతి తీసు కొండి కొన్నాళ్ళు."

"బాబూ!" ఆమె రోషంగా లేచింది. ఆ కళ్ళల్లో బిక్షమిస్తావా అన్న భావం కని పించింది. సంపత్ చటుక్కున లేచి ఆమె భుజాలు పట్టి కూర్చోబెట్టాడు.

"అమ్మా! నన్ను అర్థం చేసుకోండి. మీకు తేరగా ఇవ్వను. అప్పుగానే ఇస్తాను. ఈ స్థితిలో మీరు కచ్చేరీలు చేసి ఆరోగ్యము కోల్పోవటం మీ పిల్లలకెంత నష్టమో ఆలోచించారా?"

"బాబుగారూ!" ఆమె కాస్త తగ్గింది.


"సంపత్ అనండి చాలమ్మా.ఎందుకో మీ రూపులో, మీ పాటలో అమ్మ కని పిస్తుంది" అతని స్వరం జీరబోయింది.

"బాబూ .ఆ తల్లి అదృష్టవంతు రాలు "

"అహర్నిశలు నాకోసం శ్రమించి, నా ఉన్నతిని చూడకుండానే మరణించడం అదృష్టమంటారా అమ్మా?"

"అవును బాబూ! బాహ్యంగా లేక పోయినా, ఆ తల్లి మీ హృదయములో

నేరం నాదికాదు-ఆకలిది!



ఉంది. నేను నిన్ను అపార్థం చేసుకుంటే క్షమించుబాబూ సంపత్."

ఇద్దరూ మాటలు రానట్టు కూర్చుండి పోయారు.

30

సీతకు ఇప్పుడు పిల్లల ధ్యాస తప్ప మరే పని లేదు. హాయిగా, నిశ్చింతగా ఉంటుంది. ఏమాత్రం సమయం దొరికినా చదువుతూ గడుపుతుంది. కబీర్ దోహే చదువుతుంది. 'ఎంత చక్కని భావన' అనుకుని వాటి క్రింద ఎర్ర గీతతో గీసింది.

సావన్ పూజే హరిమిలేతో
మై పూజూం పహాడ్!

రాతిని పూజించి, దేవుడిని పొందితే, అది నిజమే అయితే తను కొండనే పూజించటానికి సిద్ధంగా ఉన్నాడు. ఎంత ఉదాత్తమైన భావన. ఇదే గనక ఆధునికులు చదివితే సభలో దేవుడిని నిందించి, చాటున పూజించేవారు ఏమంటారో.

ఇన్ దోనోన్సే చకీ బలీ
పీస్ కాయే సంసార్!

ఈ రెంటికంటే విసుర్రాయి నయము. జీవితంలోని కష్టసుఖాలకు ప్రతీకగా కనిపిస్తుంది అంటాడు. తేలికగా అర్థం చేసుకోవాలంటే, రాయి కొండ పనికి మాలినవే. ఇది విసురటానికయినా పనికి వస్తుంది అనిపిస్తుంది. తన్మయత్వముతో రెండోసారి అనుకుంది.

"సీతా!"

"ఓ నువ్వా? భయ్యా రా" అన్నది లేచి కూర్చుని. తెల్లని మిల్లు చీరలో కూడా అందంగానే ఉంది.

"సీతా! సంపత్ విషయములో ఇక

"ఏం జరిగింది భయ్యా?"

అతను విసురుగా కుర్చీ లాక్కుని కూర్చున్నాడు. శర్మ విషయము చెప్పాడు.

"అతను ఒకప్పుడు నాకెంతో సాయం చేశాడు. ఇప్పుడు కాదంటే ఎలా?"

"నేను అడిగి చూస్తాన్లే!" అన్నది. ఆ మాట అతనికి తృప్తి నివ్వలేదు.

"ఈ మధ్య అతను మన మాటలు వింటున్నాడా? నాకేం నమ్మకంలేదు."

"నాకుంది. అతనితో మాట్లాడి శర్మ విషయము చెబితే చాలుగా?" అన్నది.

"ఆఁ చాలు. ప్రతి పనికి వెధవ దేవిరింపు యెక్కువయింది. వాడి సెక్రెటరీ ఓ పుండాకోర్! అందరి జీవితాలు ఆరా తీస్తాడు" తన మనసులోని అక్కసు వెళ్ళకక్కాడు.

"వీలయినంత త్వరగా అతనితో మన లావాదేవీలు తెగతెంపులు చేస్తాను భయ్యా. అతనికి, మనకు శాంతి!"

"నువ్వు వేరుగా ఉందామన్నప్పుడే గ్రహించాను డియర్,- అతని ప్రవర్తన నీకు బాధాకరంగానే ఉందని "

"ఇప్పుడు అవన్నీ యెందుకు? భోజనము చేద్దాము పద" ఆమె లేచింది. ఆమె అహంకారము, అనురాగము, అభిమానము ఏ ఒక్కటి సంపత్ జీవితానికి అడ్డు రాకూడదని భావించే ఆమె తమ పాత ఇంటికి వచ్చేసింది. ఎవరు ఏమనుకున్నా పట్టించుకోవటం లేదు. గుప్తాతో కూడా వెటకారంగా, పౌరుషంగా మాట్లాడటం తగ్గించింది.

సంపత్ కూడా ఆఫీసు, ఇల్లు కలిపి గారిల్లుందని బాబు. రంగారావు హెచ్చరించినా పట్టించుకోలేదు. అది అద్దెకిచ్చారు రంగారావు దంపతులు.

సీత భోజనము కాగానే సంపత్‌కు ఫోన్ చేసింది.

"నేను బాబును మాట్లాడుతున్నానండి. సంపత్ ఫ్రాన్స్ వెళ్ళాడు. ఫోటోగ్రఫీలో ఉపయోగించే కెమికల్ తీసుకు వెళ్ళాడు. ఈ రోజు రావాలి" అన్నాడు.

"రాగానే నాకు ఫోన్ చేయమను . పోని అతను బిజీగా ఉంటే నువ్వే చెయ్యి" అని ఫోన్ పెట్టేసింది. ఆ రోజంతా అతని ఫోన్‌కాల్ కోసం చూస్తూ కూర్చుంది మర్నాడు పది గంటలకు బాబు ఫోన్ చేశాడు. ఉదయము ఫ్లైట్‌లో సంపత్ వచ్చాడని. ఆమె త్వరగా బట్టలు మార్చుకుని సంపత్ ఇంటికి బయలు దేరింది. క్రింద ఆఫీసు గదులున్నాయి. పైన ఇల్లుంది. సంపత్ గది ముందున్న వరండాలో కూర్చుని తలయినా యెత్తక టక టక టైప్ చేస్తున్నాడు బాబు.

"హల్లో!" సీత పిలిచింది.

అతను టైప్ చెయ్యటం ఆపి, ఒళ్లు విరుచుకుని, లేచి నమస్కరించాడు.

"ఇంత పిసినారితనము పనికిరాదు బాబూ! ఓ టైపిస్ట్‌ను పెట్టుకోకూడదు?"

"టైపిస్ట కమ్ పి. ఏ.గా ఉండటానికి తగిన వ్యక్తికోసం చూస్తున్నానండి. వారములో నాల్గుసార్లు నేను వైజాగో, మద్రాసో పోవాలి. ఈ రోజే పేపర్‌కు అడ్వర్టైజ్‌మెంటు ఇచ్చాను" అన్నాడు వినయంగా.



"గుడ్‌, ఏడీ మీ బాస్?"

"పైనున్నారు. ఒంటిగంటవరకు యెవరిని చూడనన్నారు" అన్నాడు. సీత చిన్నగా నవ్వి పైకి వెళ్ళింది. బట్టలయినా మార్చకుండా మంచంలో పడుకున్నాడు. పనివారు నిశ్శబ్దంగా తమ పనులు చేసుకుంటున్నారు ఈ మధ్య సంపత్‌ను పరీక్షగా చూస్తుంది అతను నవ్వుతున్నా ఏదో పోగొట్టుకున్నట్టు, దేనికోసమో అన్వేషిస్తున్నట్టు ఉంటాడు. ఒకొకసారి యెదుట మనుషులున్న సంగతి మరిచిపోయి శూన్యంలోకి చూచినట్టు ఏ భావము వ్యక్తం కాని చూపులు చూస్తాడు. అలాంటప్పుడు అతడిని పసిపిల్లాడి కంటే అపురూపంగా హృదయములో పొదువుకోవాలనిపిస్తుంది. అతడు పడుకున్న తీరు చూస్తే ఒక్కసారి వెళ్ళి, కుదిపి 'నీ బాధ ఏమిటో చెప్పు?' అనాలనిపించింది ఒంటరితనమే అయితే అతనికి పిల్ల నివ్వటానికి యెందరో సిద్ధంగా ఉన్నారు.

మెల్లగా వెళ్ళి దక్షిణంవైపు ఉన్న కిటికీ తీసింది. చల్లనిగాలి గదంతా వ్యాపించింది. సంపత్ కళ్ళమీదినుండి చేయి తీశాడు.

"ఓ నువ్వేనా సీతా?"

"ఇంకెవర్నయినా ఎక్స్‌పెక్ట్ చేస్తున్నావా?"

"లేదు" లేచి కూర్చున్నాడు. సీత అతని ఎదురుగా కూర్చుంది

"ఒక గంట ఆగి నేనే వద్దామనుకుంటున్నాను."

"ఎందుకో! నన్ను మరిచిపోయావనుకుంటున్నాను." అన్నది నవ్వుతూ. అతను లేచి సూట్‌కేసు తీసి ఆమెకు డార్క్

గ్రీన్ ఊలుచీర, పిల్లల బట్టలు, గుప్త షర్ట్, బొమ్మలు ఇచ్చాడు.

"ఆ నేవీ బ్లూపై చిన్న పువ్వులున్నది ఏమిటి?" చనువుగా లాగింది. అదీ చీరే.

"ఇదెవరికి?"

"ఆఁ....అదా....నీకు కాదు....కాదు. ఒక స్నేహితుని భార్యకోసం." అన్నాడు. అది ఎవరూ చూడటం ఇష్టంలేనట్టు, తీసి కాగితంలో. చుట్టి మళ్ళీ అడుగునపెట్టాడు. తన హృదయంలోనున్న అనురాగ సుధ లాగే అదీ మిగిలిన బట్టల క్రింద అణగి పోయింది. సీత తను వచ్చిన విషయం అడకలేకపోయింది. సంపత్‌ను పూర్తిగా అర్థం చేసుకున్నానని భ్రమపడింది. కాని సూది మొన అంత కూడా అర్థం చేసుకో లేదు. అతను అనుభవించగల్గిన ఐశ్వర్య ముండి కూడా, ఒక అభాగ్యుడిలా బాధ పడతాడు. ఎందుకు?

"సీతా! నేను స్నానం చేసి వస్తాను." అతను టవల్ తీసుకుని వెళ్ళిపోయాడు. సీత సాలోచనగా కాసేపు కణతలు రాసు కుంది. ఆ తరువాత మెల్లగా ఫోన్ ఎత్తింది.

"మిసెస్ అయ్యంగారేనా! బాగున్నాం. అంతా మీ దయ. సాయంత్రం నేను ఒక విచిత్రమైన వ్యక్తిని తీసుకువస్తాను. కాస్త కల్యాణిని తయారుగా ఉండమను. నో. నో. ఇది రిక్వెస్ట్ మాత్రమే. థాంక్యూ. వచ్చాక మాట్లాడుతాను." ఫోన్ పెట్టే సింది. కల్యాణి సంపత్ మనసు రంజింప జేయగలదన్న నమ్మకం ఉంది. వెళ్ళి వంటవాడిని కేకవేసి కాఫీ తెమ్మని చెప్పింది.

పదిహేను నిమిషాల తరువాత తెల్లని మల్లెపువ్వులాంటి బట్టలు వేసుకుని వచ్చాడు సంపత్. చికాకు, అలసట మాయం అయినా, ఏదో గంభీరత అతని ముఖంలో కనిపిస్తోంది. నవ్వుతున్నా ఆ నవ్వులో జీవం లేదు. సీత పరీక్షగా చూచింది.

"ఏమిటలా కొత్తగా చూస్తున్నావు?" త్రాగుతున్న కాఫీ బల్లమీద పెట్టి అడిగాడు.

"నీకు నేను తల్లినయితే ఎంత బావుం డును."

"ఇప్పుడు తల్లికంటే ఏం తక్కువ సీతా!" అతని కంఠం ఆర్ద్రమైంది.

"అబ్బో! మాటలతో బోల్తా కొట్టిం చడం చాల్లే. మనం ఒక చోటికి వెళ్లాలి. త్వరగా తయారు అవ్వాలి."

"నేను తయారుగానే ఉన్నాను." అన్నాడు.

"నేను ఇంటికి వెళ్ళి పిల్లలను తీసు కుని వస్తాను. నువ్వు నేరుగా అయ్యంగార్ ఇంటికి వచ్చేసేయ్."

చెపుతూనే ఆమె చకచక క్రిందికి వచ్చింది. కార్లో ఇల్లు చేరేవరకు గుప్త హాల్లో పచార్లు చేస్తున్నాడు. అతను అశాంతిగా తిరుగుతున్నాడు.

"ఏమంటాడు నీ సంపత్?"

నిదానంగా భర్తను చూచింది. బీబిని పిలచి పిల్లలను తయారుచేయమని చెప్పి కూర్చొంది.

"నేను అడిగింది వినిపించిందా?" అరిచాడు.

"వినిపించింది. నేనేం చెవిటిదాన్ని కాదు. అతను మూడ్స్‌లో లేదు. నేను



'పొరుగింటి పుల్లకూర'లో మమత, రామకృష్ణ.

అడుగలేదు."

"వాహ్వా!" రెండుసార్లు చప్పట్లు కొట్టాడు. "అతని మూడ్స్ చూచి మాట్లాడుతున్నావన్నమాట. చాలా ఎదిగిపోయావు."

"వెటకారాలు, వేళాకోళాలు ఎందుకు భయ్యా! నీ పని సానుకూలపడితే చాలుగా." ఇక ఒక్క మాట వినలేనట్టు వెళ్ళిపోయింది.

అయ్యంగార్ దంపతులు సీతకు ఎదురు వచ్చారు. చిరునవ్వుతో నమస్కరించింది.

"అమ్మా? ఈ దీపం నువ్వు పెట్టిందిదా. ఆనాడె కళ్యాణి ఫీజు కట్టివుండకపోతే.."

"చూడండి మిసెస్ అయ్యంగార్, నేను పొగడ్తలు వినటానికి రాలేదు. కళ్యాణి కళానైపుణ్యం కాసేపు మైమరిచి చూడాలని వచ్చాను." అంది వారు చూపిన సోఫాలో కూర్చుంటూ. అయిదారేళ్ళ క్రితం ఒక అందమైన పదమూడేళ్ళ అమ్మాయి డాలిని ఎత్తుకోవటానికి వచ్చింది. రెండు రోజులు గడిచేసరికి ఆ అమ్మాయి సంగతి తెలిసింది. డాన్స్ నేర్చుకుంటూ, ఆర్థిక ఇబ్బందులవలన మానేసిందట. ముద్దుగా, బొద్దుగా ఉన్న కళ్యాణి ఒక అయ్యంగార్ కుటుంబానికి చెందిన వ్యక్తి అని తెలుసుకుని, వెంటనే అమ్మాయిని నృత్యశిఖరంలో చేర్పించింది. అక్కడి వారి నైపుణ్యం అయితేనేం,

కళ్యాణి ఉత్సాహమైతేనేం రెండేళ్ల తిరిగే సరికి మెరుపుతీగలా తయారయింది. ఆమె ఎంత పెద్ద కళాకారిణి అయినా సీతని స్మరించని రోజు ఉండదు. కొందరు సహాయం పొంది వెంటనే మరిచిపోతారు. "నాలో నిగూఢమైన నాట్యకళ ఉంది కాబట్టి పైకి వచ్చాను. ఎల్లమ్మనో, మల్లమ్మనో రమ్మనండి చూద్దాం." అనే వారు లేకపోలేదు. కళ్యాణి ఆ కోవకు చెందినది కాదు. అందుకే సీతకు ప్రత్యేక మైన అభిమానం.

వారేకాక గౌరవ కుటుంబాలకు చెందిన కొందరు వ్యక్తులు వచ్చారు. కళ్యాణి నృత్యం ప్రారంభించక పూర్వమే, తన గౌరవము తెలుపటానికి అన్నట్టు వచ్చి, సీత పాదాలకు నమస్కరించింది. ఆమె అభినయానికి అందరూ ముగ్ధులయ్యారు. 'భామాకలాపం' చక్కగా చేసింది. మొదటి నృత్యం ముగించి ఆగింది కళ్యాణి. సీత ఇటు తిరిగింది.

"సంపత్ ఎలా ఉంది నాట్యం?" అడిగి నాలుక కరుచుకుంది. అతను సోఫా వెనక్కు చేరబడి హాయిగా నిదురబోతు న్నాడు. సీతకు చికాకు కలిగింది. లేపి చడామడా చీవాట్లు వేద్దాం అనుకుంది కాని, ప్రక్కనున్నవారు ఆసక్తిగా చూస్తున్నారు. బాగోదని ఊరుకుంది. డాన్స్ పూర్తి అయ్యాక, అయ్యంగార్ దంపతులిచ్చిన ఉపహారం తీసుకున్నారు.

"నాట్య మెలా ఉంది?" బయటికి వచ్చాక సీత అడిగింది.

"చాలా బావుంది." అన్నాడు.

"అబద్ధాలు కూడా నేర్చావన్నమాట."

పకపక నవ్వింది సీత.

"ఏం నీకు బాగా లేదా?" కార్లో కూర్చుంటూ అడిగాడు.

"అసలు నువ్వు చూచావా?"

అతను జవాబు చెప్పక కారు స్టార్ట్ చేశాడు. సీత మాట్లాడలేదు. అతని మన సులో ఉన్న దిగులేమిటో కనుక్కోవాలని ఎంతో ప్రయత్నం చేసింది. నాట్యాలకు తీసుకువెళ్ళింది, పాట కచ్చేరీలకు, పార్టీ లకు, విందులకు, వినోదాలకు, ఒక చోటని కాదు, ఆనందం దొరుకుతుందని భావించిన ప్రతి చోటుకు తీసుకువెళ్ళింది. ముడుచుకుపోయాడే తప్ప ఆనందంగా కనిపించలేదు.

"సంపత్!" డైరెక్ట్‌గానే అడిగేయ దలిచింది.

"ఏమిటి?" చదువుతున్న బిజినెస్ జర్నల్ ప్రక్కకు పెట్టి అడిగాడు.

"నాపై నీకెలాంటి అభిప్రాయ ముంది?"


"ఏం? కొత్తగా ఏదైనా అనుమానం వచ్చిందా?"

"కాదు. నువ్వు నానుండి ఏదో దాస్తు న్నావ్. నా కష్టసుఖాలు మనసు విప్పి నీతో చెప్పాను. ఒక్కనాడయినా నువ్వు నీకేం కావాలో చెప్పావా?"

"సీతా! నేను కాస్త మందకొడిని కాబట్టి నువ్వు నోరు విప్పి చెప్పాల్సిన అవసరం ఏర్పడింది. నువ్వు తెలివైన దానవు. నాకు కావలసినవి అడక్కుండానే అమరేలా చేస్తున్నావు." అతను నవ్వాడు.

"ఇదిగో, చాలించు చమ్చాగిరి" విసు క్కుంది. ఇంతలో ఫోన్ మ్రోగటంతో

నేరం నాదికాదు-ఆకలిది!



వెళ్ళి రిసీవ్ చేసుకున్నాడు.

"హల్లో సంపత్ హియర్! ఎవరూ లింగమా! గుడ్. నాకు తెలుసు బ్రదర్! సిన్సియర్ ఎఫర్ట్ ఎప్పుడూ ఫేలవదు. మన ప్రొడక్షన్ మనకే చాలదు. పై దేశాలకేం పంపుతాం. సరే. నీకంత కోర్కెగా ఉంటే అలాగే పంపు. నాదేముంది బ్రదర్. నో. నీ సిన్సియారిటి. బై." ఫోన్ పెట్టేశాడు.

"లింగం ఫోన్ చేశాడు సీతా! మన కెమికల్ అప్రూవ్ అయిందట, బయటి దేశాలనుండి కూడా ఆఫర్ వస్తుందట "

"మొత్తానికి మీ లింగాన్ని గట్టెక్కించావు."

"శర్మను యెక్కించలేదని కోపంగా ఉంది కదూ?"

"పెద్దవారెప్పుడూ పెద్దవారుగా ఉండరు కదా " సీత స్పష్టంగా చెప్పలేక పోయింది సంపత్ లేచాడు.

"అర్జంటుగా ఒక చోటికెళ్లాలి పద."

"ఏమిటంత తొందర!"

"తొందరే " హడావుడిగా కారు తీశాడు. నీలోఫర్ ఆస్పత్రి ముందాగింది కారు. దిగి అతడిని అనుసరించింది. అతడు ఆమెను పిల్లల వార్డ్‌కు తీసుకు వెళ్లాడు, మొత్తం ఒక బడి పిల్లలు వార్డ్ నిండుగా ఉన్నారు.


"వీళ్ళు యెవరు?"

"శర్మగారిచ్చిన బిస్కట్లు తిని చావ బోతూ బ్రతికిన పసికందులు సీతా."

"వీళ్ళంతా!"

"డిస్టిట్యూట్ చిల్డ్రెన్!" నర్స్ జవాబు.

"వాళ్ళ హాస్టలుకు ఉపహారపుకోటాలో బిస్కట్లు చవక ధరలో అందిస్తానని, కక్తీసరకులిచ్చాడు. గుమస్తాతో లాలూచి పడి బయట పడకుండా జాగ్రత్తపడ్డాడు. ఈ అమాయకుల ప్రాణాలు తీసే అధికారం అతనికి ఉందా?"



మనం గూడా అలా భుజాలమీద చేతులు వేసుకుని నడవడానికి కుదరదు ప్రమీలా!!!

సీతకు అతని మాటలు వినిపించటం లేదు. డిహైడ్రేషన్ వల్ల తోట కూర కాడల్లా వేళ్లాడిన పిల్లలకు గ్లుకోజు ఇస్తు న్నారు. వారి స్థానములో డాలి, టిల్లును ఊహించుకుని నిలువెల్లా వణికిపోయింది. అసలే అంగ వైకల్యము కలవారు. వికా రంగా కనిపించారు.

"సంపత్ పద " కళ్ళు మూసు కుని అతని చేయి పట్టుకుంది.

"ఏమయింది సర్!" నర్స్ ఆదుర్దాగా ముందుకు వచ్చింది.

"నథింగ్! షిఈజ్ అప్‌సెట్,"ఆమెను అలా నడిపించుకుంటూ కారు వరకు తీసుకు వచ్చాడు. ఆమెను కార్లో కూర్చుండ బెట్టాడు.

"సీతా! సీతా!"

"నా తల తిరిగి పోతుంది సంపత్."

అతను త్వరగా డ్రయివర్ సీట్లో కూర్చుని కార్ స్టార్ట్ చేశాడు. తెచ్చి కామత్ ముందాపి, ఒక గోల్డ్‌స్పాట్ తెచ్చి, ఇచ్చాడు. అప్పటికె అతన్ని గుర్తించారు కొందరు. ఆమె కోల్డ్ డ్రింక్ త్రాగి కోలుకున్నది.

"ఒక్కసారి ఒక్కసారి శర్మ లాంటివారు ఆ అభాగ్యులను చూస్తే బావుండును సంపత్" అన్నది.

అతను, సీసా పంపించి వచ్చి కూర్చు న్నాడు మెల్లగా కారు సాగింది.

"వందసార్లు చూచినా వారికేం బాధ లేదు. ఈ డబ్బు సంపాదించటం కూడా ఓ వ్యసనమే సీతా. వారికి మంచి, చెడు తెలియవు" అన్నాడు.

"నాకింకా వారి ముఖాలు కళ్ళముందు న్నట్టే ఉన్నాయి."

"ఆ మాట శర్మతో, గుప్తతో అను, ఏమంటారో విను. అంగవిహీనులు చస్తే ఏం అంటారు" అన్నాడు.

"సంపత్! వాళ్ళకు మన తరపున ఏదయినా చూడు " స్పష్టంగా చెప్ప లేక పోయింది.

"ఆ విషయములో నీ సలహా, సంప్ర దింపులు లేకుండానే, వారికి సహాయం చేస్తున్నాను. క్షమించు సీతా."

"క్షమించటమా! అభినందించ వలసిన విషయము" అన్నది.

"అమ్మ పేరుమీదుగా వారికి బర్సరీ ఇప్పిస్తున్నాను. అప్పుడప్పుడు వెళ్ళి వారి యోగ క్షేమాలు కనుక్కుంటాను."

"చాలా మంచిపని " ఆ తరువాత సంభాషణ ముందుకు సాగలేదు. ఇద్దరూ ఇంటిదారి పట్టారు.

(సశేషం)

నరము - శిక్ష

ఆఫీసు వదలగానే రోజూలా శివరావు సిటీ బస్ కోసం పరుగులు తియ్యలేదు. నిదానంగా నడవటం ప్రారంభించాడు. ఎంచేతనంటే నెలాఖరు రోజులు. జేబులో రూపాయిలో సగం మాత్రమే వుంది. జీతాలు పల్కరించడానికి ఇంకా రెండు రోజులు వ్యవధి వుంది. ముప్ఫయి పైసలు సిటీ బస్‌కి ఇవ్వడం పెద్ద త్యాగంగా కనిపించింది. ఏదయినా అత్యవసర ఖర్చుకి మాత్రమే వినియోగించాలని గట్టిగా నిశ్చయించుకున్నాడు.

రెండు కిలో మీటర్ల దూరం భయపెడుతూంది. పగలల్లా శ్రమ పడటంవల్ల నడవటం ఇంకా శ్రమగావుంది. 'ఈవినింగ్ వాక్' యొక్క వుపయోగాలను కొత్తగా గుర్తు తెచ్చుకుని, ఆరోగ్యానికి నడక ఎంత మంచిదోనని ఓదార్చుకున్నాడు శివరావు.

"నడుస్తున్నారేం?" నలుగురైదుగురు పల్కరించారు.

దరిద్రాన్ని దాచేసుకుని మందహాసం చేసి తయారుగా వున్న అబద్ధాలను వల్లించసాగాడు. వెల్‌కం హోటలు రావడంతో మూడు వంతుల ప్రయాణం పూర్తయింది. నడకలో నిస్త్రాణ బయలుదేరింది టిఫిన్ చెయ్యాలని మనస్సు పీకింది చిల్లు జేబు ఫక్కున నవ్వింది ఇంటికి వెళ్ళగానే సుభద్ర కాఫీ ఎలాగూ ఇస్తుంది వృధా ఖర్చు అనుకుంటూ కోరికలని జయించి చివరకు ముందుకు నడిచాడు.

ఇంటికి రాగానే వీధి గుమ్మంలోనే ఆగిపోయాడు. లోపలనుంచి బిగ్గరగా నవ్వులు వినవస్తున్నాయి. స్నేహితులు కారు. అతిధి దేముళ్ళు వచ్చారేమోనని గుండె ఝల్లుమంది. గాలిపటం ఎగరవేస్తున్న శేషుని పిలిచాడు. వాడు వచ్చేలోపుగా.

"ఏమిట్రా ఆగిపోయావ్."


జలపాతం మామయ్యని చూడగానే వులిక్కిపడ్డాడు. బెదురుగా అడుగువేసి హీనంగా నవ్వి "ఎప్పుడొచ్చావ్" అని కుర్చీలో కూలబడ్డాడు.

"ఏమిట్రా అలా ఎండిపోయావ్ . మంచి టానిక్కులు పుచ్చుకోకూడదూ?" జలపాతం దగ్గరగా కూర్చుని కబుర్లు చెబుతున్నాడు.

పదిమైళ్ళు పరుగెత్తిన నీర్సం ఆవరించింది. సుభద్ర మంచి నీళ్ళు తెచ్చిఇచ్చింది. శివరావుకి కాఫీ లేదని అర్థమై పోయింది. అంతకంటే ముఖ్య విషయం బియ్యం కూడ లేవని ప్రొద్దుట భార్య చెప్పడం గుర్తు వచ్చింది. ఈ పరిస్థితిలో బంధువు రావడం పిడుగు పడినట్లయింది.

జలపాతానికి అరవై వుంటాయి కోర్టు పక్షి. డబ్బున్నవాడే కాని పిసినారి. శివరావు లాంటి చూరపు చుట్టాలని గేలవేసి పట్టుకుంటాడు.

జలపాతం కోర్టుల గురించి అనర్గళంగా వుపన్యాసం యిస్తున్నాడు. శివరావు విసుగ్గా వింటున్నాడు. చుట్టం



ముందు దరిద్రాన్ని రుజువు చేసుకోడానికి మధ్య తరగతి మన స్తత్వం అడ్డువస్తోంది. ఎవర్నయినా చేబదులు అడిగే దశ కూడ దాటిపోయింది. ఆ ముచ్చట మూడవ వారంలో ముగిసింది.

సుభద్ర ఏం చేస్తోందోనని వంటింటి లోకి నడిచాడు. సుభద్ర దిగాలుగా నిల బడివుంది గుమ్మంలో. చుట్టు ప్రక్కల ప్రయత్నించి విఫలమయినట్లు ఆమె ముఖం చెబుతోంది. ఆమెని పల్కరించ డం వృథా అనిపించింది.

గదిలోకి వెళ్లాడు. హేంగర్ ని చూశా మనస్సులో భయంకరమైన వూహ! శివరావు చలించిపోయాడు. నిబ్బ రంగా ముందుకు నడిచాడు.

సరుకులు తెచ్చి ఇచ్చాడు.

"అప్పుచేశారా?" సుభద్ర అడిగింది.

శివరావు మాట్లాడలేదు. భోజనాలు ముగించాకా జలపాతం వుపన్యాసాలు వింటూ నిద్రపోయాడు. శివరావు లేచేసరికి జలపాతం ప్రయాణమయి దగ్గరకివచ్చి "అబ్బాయ్. డబ్బు తక్కువస్తోంది రా?" అన్నాడు అనుమానంగా.

"సరిగ్గా చూశావా?"

"ఆ సాయంత్రం రాగానే లెక్క పెట్టాను రెండు వందల ఇరవై ఉండాలి. రెండువందలే వున్నాయి." నిర్మొఖ మాటంగా చెప్పాడు.

శివరావు మాట్లాడలేదు. తిరిగి జలపా తం "నేను డబ్బు లెక్కపెడుతూంటే శేషుగాడు చూశాడ్రా.... ఒకవేళవాడు..." అన్నాడు.

శివరావు కొడుకుని పిలిచాడు. పధ్నాలు గేళ్ళు వాడికి. తొమ్మిది చదువుతున్నాడు. "తాతయ్య డబ్బు తీశావా?" అడిగాడు.

లేదన్నాడు. శివరావు అసహనంగా బెత్తం అందుకున్నాడు. ఎన్ని కొట్టినా అదే సమాధానం. సుభద్ర అడ్డు వచ్చి లాక్కు పోయింది.

"నేను పంపిస్తాలేమావయ్యా. ఎం. ఓ చేస్తా" శివరావు హామీతో జలపాతం కది లాడు. సుభద్ర శేషుని బడికి పంపి "ఎందుకు కొట్టారు వాడ్ని?" అడిగింది.

"నా దొంగతనం చెప్పలేక" శివరావు కళ్ళు మూసుకున్నాడు.

—చెల్లూరి సీతారాజేశ్వరరావు



'మాంగల్యానికి మరోముడి'లో జయప్రద.

చిత్రంలోని పోరాట దృశ్యాలన్నీ రాజస్థాన్ లోని జైపూర్ ప్రాంతాన చిత్రీకరించబడుతాయి. అక్టోబరు మాసాంతానికి చిత్రీకరణ పూర్తి చేయాలని నిర్మాతల సంకల్పం. యీ మల్టీస్టారర్, మామత్, మైథలాజికల్ చిత్రానికి దర్శకుడు కె. కామేశ్వరరావు. నిర్మాణ సంస్థ మాధవీ పద్మాలయా కంబైన్స్.

అభిరుచికి దర్పణం

నిర్మాత క్రాంతి కుమార్ ఉత్తమాభిరుచికి సంకేతంగా నిలుస్తాడు. కళా, వ్యాపారమూ కలిసి పయనించవలసిన చిత్ర నిర్మాణ యుగంలో కేవలం వ్యాపార దృష్టితో చిత్రాలలో ప్రవేశపెట్టే 'సెక్స్‌ప్రొవోకింగ్' దృశ్యాలూ, సహజత్వం లేక సందర్భోచితమూ గాకుండా కన్పించే పోరాట దృశ్యాలూ లాంటి చెడు 'సమిధలు' వేయకుండా ఆ యుగాన్ని స్వచ్ఛంగా చేసే ప్రయత్నం చేసిన నిర్మాత ఈయన 'శారద' చిత్రం ఆంధ్ర దేశాన్ని అలరించింది. ఆంధ్రదేశం అంతగా ఆదరించకపోయినా 'ఊర్వశి' మంచి చిత్రమే అయింది. ఇప్పుడు క్రాంతికుమార్ నిర్మించిన జ్యోతి చిత్రం ఎన్నో ప్రత్యేకతలు సంతరించుకొంది. జ్యోతి ఒక రకంగా 'లోబడ్జెట్' చిత్రమే. చిత్రమంతా సెట్స్ లేకుండా, చిత్ర నిర్మాణం జరిగిన హైదరాబాద్ నగరంలోని కొన్ని భవనాలలో చిత్రీకరించబడింది. కేవలం చిత్రీకరణే గాక చక్కని రీతిలో చిత్రీకరించబడ్డ ఈ చిత్రం రూపొందడంలో దర్శకుడు కె. రాఘవేంద్రరావు కృషి ప్రస్ఫుటమై కన్పిస్తోంది. కథానాయకిగా జయసుధ అత్యంత సమర్థవంతంగా తన పాత్రను పోషిం



'రాజా వెడలె'లో సత్యనారాయణ, జయసుధ.

చింది. ఇవన్నీ కలిసిన 'జ్యోతి' చిత్రాన్ని, జ్యోతిలాంటి మంచి చిత్రాన్ని కాదను కొనేంత అవివేకులం కాదన్నారు ఆంధ్ర ప్రేక్షకులు. అందుకే జ్యోతివిజయవంతమై అటువంటి మరెన్నో చిత్రాల నిర్మాణం వైపుకు మార్గం చూపిస్తూంది.

సృజనా కంబైన్స్ చిత్రం

సృజనా కంబైన్స్ పతాకం క్రింద నిర్మించబడే 'తొలిరేయి గడిచింది' చిత్రం పూర్తిగా ఔట్‌డోర్లో, సెట్స్ ప్రమేయం లేకుండా నెల్లూరు ప్రాంతాన చిత్రీకరించ బడబోతోంది. కె. యస్. రామిరెడ్డి దర్శ కత్వంలో యం. గోపాలకృష్ణారెడి నిర్మించే యీ చిత్రంలో మురళీమోహన్, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, మాడా, మోహన్‌బాబు, జయచిత్ర, విజయలలిత, రమాప్రభ ముఖ్య పాత్ర లలో కన్పిస్తారు. వినోద ప్రదానమైన ఈ చిత్రానికి రచన: గణేశ్‌పాత్రో; సంగీ తం: సత్యం; ఈ చిత్ర నిర్మాణానికి అవుట్‌డోర్‌కి బయలుదేరే ముందు పత్రికా ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేసి చిత్ర వివరాలు అందించడంతో బాటు ఈ చిత్రా నికి గాను రికార్డు చేయబడిన మూడు పాటలు వినిపించారు ఈ సంస్థవారు.

స్టూడియో ప్రారంభంతో బాటు కొత్త చిత్రాలు ప్రారంభం!

జూన్ ఏడు పందొమ్మిది వందల డెభైయారు హైదరాబాదు నగరంలోని గోల్కొండ చౌరాస్తా దగ్గర పద్మశ్రీ


ఎన్.టి.రామారావు నిర్మించిన 'రామకృష్ణా సినీ స్టూడియోస్' ప్రారంభించబడుతున్న శుభదినం. తెలుగు చిత్ర పరిశ్రమ తెలుగు రాజధానికి తరలడానికి వేస్తున్న మరో ముందడుగు.


పద్మశ్రీ ఎన్. టి. రామారావు గురించి ఇప్పుడు మా పాఠకులకు వివరించ బూనడం సాహసమే అవుతుంది. నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా ఆయన తెలుగు ప్రేక్షకుల హృదయాలు దోచుకొన్నాడు. కృష్ణ పాత్రలో నటించి కృష్ణుడంటే రామారావు రూపమే గుర్తొచ్చేంతగా ఆ పాత్రకు న్యాయం చేకూర్చినవాడు.

తెలుగు సంస్కృతి, భాష, సాంప్రదాయం, వీటిపట్ల అపారమైన గౌరవాభిమానాలు గల ఎన్. టి. రామారావు 'క్రమ శిక్షణ' అన్న పదాన్ని మరింతగా గౌరవిస్తారు.

తెలుగు చలన చిత్ర పరిశ్రమలో కీలకమైన వ్యక్తులుగా గుర్తించబడ్డ ఎన్. టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు లలో అక్కినేని హైదరాబాదులో నిర్మించిన 'అన్నపూర్ణా స్టూడియోస్' ప్రారంభించబడి అక్కడ నిర్మించబడిన సెక్రటరీ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి మీకు తెలుసు. ఇప్పుడు 'రామకృష్ణా సినీ స్టూడియోస్' ప్రారంభం కావడంతో ఇన్నేళ్ళుగా సమ ఉజ్జీలుగా నిలుస్తూ వచ్చిన యీ మహానటు లిద్దరూ ఆంధ్రప్రదేశ్ కి చలన చిత్ర పరిశ్రమ తర

'సిరిసిరి మువ్వ'లో జయప్రద, చంద్రమోహన్.





'మహాత్ముడు'లో అక్కినేని నాగేశ్వరరావు, జి. వరలక్ష్మి.

లింపుకు జరుగుతున్న కృషిలో కూడా కీలకమైన పాత్ర వహిస్తున్న సమవుజ్జీలుగా నిలబడుతున్నారు.

'రామకృష్ణా సినీ స్టూడియోస్' ప్రారంభం జరిగిన రోజునే ఎన్. టి. రామారావు దర్శకత్వం వహిస్తూ నిర్మిస్తున్న 'దాన వీర శూర కర్ణ' 'చాణక్య చంద్రగుప్త' చిత్రాల ప్రారంభం కూడా జరుగుతోంది. రామకృష్ణా సినీ స్టూడియోస్‌లో నిర్మించబడుతున్న చిత్రాలివి. చాలాకాలం తర్వాత నందమూరి, అక్కినేని కలిసి నటిస్తున్న చిత్రం 'చాణక్య చంద్రగుప్త'.

'రామకృష్ణా సినీ స్టూడియోస్' ప్రారంభోత్సవ సందర్భంలో ఆ స్టూడియో ఎన్నో ఉత్తమ చిత్రాల నిర్మాణానికి వేదిక కావాలని కోరుకొంటూ, నటరత్న ఎన్. టి. రామారావుకు హృదయపూర్వక శుభాకాంక్షలందిస్తోంది జ్యోతి.

'కృష్ణ' కొత్త చిత్రం

నటుడు కృష్ణ సమర్పిస్తున్న నూతన చిత్రం 'రామరాజ్యంలో రక్తపాతం' చిత్రీకరణ పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధమౌతోంది. కృష్ణ ద్విపాత్రాభినయం గల ఈ చిత్రంలో విజయనిర్మల, లత. కృష్ణలకు జోడీలుగా నటిస్తున్నారు. కధ, దర్శకత్వం పి. సాంబశివరావు.

రాఘవ చిత్రం

'తాత-మనవడు' చిత్రం ద్వారా సంచలన దర్శకుడు దాసరి నారాయణరావును దర్శకుడిగా పరిచయం చేసిన కె. రాఘవ ఇప్పుడు వైవిధ్యమున్న కధకు చిత్ర

రూపంగా నిర్మిస్తున్న 'తూర్పు-పడమర' పూర్తి అయింది. దాసరి నారాయణరావు దర్శకుడుగా నిర్మించబడ్డ ఈ చిత్రంలో సత్యనారాయణ, శ్రీవిద్య, నరశింహ రాజులతో పాటు మరో కీలకమైన పాత్రలో 'మాధవి' అన్న నూతన నటి పరిచయమౌతోంది.

కొత్త గెటప్‌లో హీరో శోభన్

శోభన్‌బాబు 'రాజువెడలె' చిత్ర నాయకుడిగా ఆసక్తి కరమైన, ఆకర్షణీయమైన కొత్తరకం 'వేషధారణ'లో కన్పిస్తాడు. వినోదాన్నందిస్తూ, దుర్మార్గులను శిక్షిస్తూ సాగే యీ పాత్రను శోభన్‌బాబు సమర్థవంతంగా పోషించాడు. శోభన్‌కు జోడీగా జయసుధ, శోభన్ దోస్తుగా కన్పించే రాజబాబు, నటిస్తున్న ఈ చిత్రంలో సత్యనారాయణ, రావుగోపాలరావు, ప్రభాకర రెడ్డి, మురళీమోహన్ నటిస్తున్నారు. శోభన్ చెల్లెలి పాత్రలో అందాల నటి జయప్రద కన్పిస్తుంది. తాతినేని రామారావు దర్శకత్వంలో శ్రీ లక్ష్మి ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రానికి నిర్మాత ఎ. పూర్ణచంద్రరావు.

రంజిత్ కుమార్ సమర్పణ

రంజిత్‌కుమార్ తెలుగు ప్రేక్షకులకు సమర్పిస్తున్న 'మనవూరికథ' వర్ణచిత్రం జూన్ 12 విడుదలవుతుంది (ఇది చదివే సరికి మీరు చిత్రం చూసి వుండొచ్చు కూడా) గ్రామీణ జీవితం కథాంశంగాగల ఈ చిత్రాన్ని ప్రఖ్యాత రచయిత పాలగుమ్మి పద్మరాజు నవల నల్లరేగడి ఆధారంగా నిర్మించారు. కె. హేమాంబరధర రావు దర్శకత్వంలో తయారైన ఈ చిత్రంలో కృష్ణ, సత్యనారాయణ, జయప్రద, రోజారమణి ముఖ్య పాత్రలలో కన్పిస్తారు.

'మహాత్ముడు'

మహాత్ముడుగా పిలువదగ్గ మంచి వ్యక్తి పాత్రలో అక్కినేని నాగేశ్వర రావు కన్పించే మహాత్ముడు రంగుల చిత్రం ఆగష్టులో విడుదలయేందుకు సిద్ధమౌతోంది. రాజేశ్వరి చిత్ర పతాకం క్రింద దర్శక నిర్మాత యం. ఎస్. గోపీనాథ్ రూపొందించిన చిత్రమిది.

జూన్ 18 మూర్ఖులొస్తున్నారు!


పెద్దోడు, చిన్నోడు, బుల్లోడుగా పిలవబడే ముగ్గురు మూర్ఖులు ఆంధ్ర ప్రేక్షకుల ముందుకు జూన్ 18 న వస్తున్నారు. లావణ్య పిక్చర్స్ వారు తయారు చేసిన ఈ ముగ్గురు మూర్ఖుల పాత్రలలోనూ తెరమీద కన్పించేవారు నాగభూషణం, సత్యనారాయణ, రాజబాబు. గుమ్మడి, ప్రభాకరరెడ్డి, కె. వి. చలం, దేవిక, రోజారమణి, రమాప్రభ మొదలగు వారు నటించిన యీ చిత్రానికి దర్శకుడు కె. హేమాంబరధరరావు. నిర్మాత, కథకుడు. మహేష్.

బాలబాలికల ముత్యాలముగ్గు

హైదరాబాద్ బాలానంద సంఘ సభ్యులు మద్రాసు విచ్చేసిన సందర్భంగా, బాలానంద సంఘ నిర్వాహకులు రేడియో అన్నయ్య (న్యాపతి రాఘవరావు) కోరిక మేరకు ముత్యాలముగ్గు నటీ నటులకు బాలానంద సంఘ సభ్యులు కలుసుకొనే అవకాశం కల్పిస్తూ, ముత్యాలముగ్గు మూడువందల రెండవరోజు ఉత్సవం మద్రాసులో మే 21 న జరిగింది. రేడియో అన్నయ్య అక్కయ్యలు మాట్లాడిన ఆనాటి సభలో ముత్యాలముగ్గు తారలందరూ కూడా మాట్లాడారు. నిర్మాత ఎమ్వీఎల్ వందన సమర్పణ చేశారు.

తెలుగుతెరకు

రంగనాథ్



ఎరా ఎత్తెంతంటే 'సిక్స్‌ఫీట్' అంటాడు రంగనాథ్ వెంటనే. ఆరడుగులకు సమెత్తు అటూ ఇటూ కాని ఈ నటుడు టుడనిపించుకోవడానికి ముందు రైల్వే కెట్ కలెక్టరనిపించుకొన్నాడు. అంతకుముందు తిరుపతిలో ఓ కాలేజీలో స్టూడెంటు ననిపించుకొన్నాడు. దర్శకుడు రిబాబు 'చందన' చిత్రం ద్వారా తెలుగు తెరకు పరిచయం కాబడ్డ ఈ నటుడు అప్పుడే ఆరున్నొక్క చిత్రాల వయసు వాడయ్యాడు ప్రేక్షకులవద్ద. విడుదలకు సిద్ధంగా వున్నవీ, నిర్మాణంలో వున్నవీ మరో డజను చిత్రాలున్నాయి. రాజమండ్రిలో టికెట్ కలెక్టర్‌గా వుంటూనే 'వీణాపాణీ ఆర్ట్ థియేటర్స్' సంస్థను నిర్వహించి నాటకాలు ప్రదర్శించాడీ నటుడు. "సినిమాల్లో నటించాలన్న కోరిక వున్నా అందుకోసం ప్రత్యేకంగా ప్రయత్నించే రిస్క్ తీసుకోలేకపోయాను. రాజమండ్రివారే అయిన గిరిబాబుగారు పరిచయంగావడం ఆయన చిత్రంలో కథానాయకుడి వేషం ఇవ్వడంతో నా కోరిక తీర్చుకొనే అవకాశం లభించింది. భగవంతుడి దయవల్ల నటుడిగా నిలదొక్కుకొన్నాను." తన సినీరంగ ప్రవేశాన్నిలా వివరిస్తూ "ముఖ్యంగా నటుడు కావాలన్న నా కోరికకు బలం చేకూర్చింది మా అమ్మగారు జానకీదేవి. కన్నాంబగారికి మిత్రురాలైన ఆమె అప్పట్లో సినిమాలలో ప్లేబాక్ పాడేందుకు ప్రయత్నించారు కూడా" అన్నాడు రంగనాథ్. మరో రకంగా పాప్యులర్ అయే అవకాశం వదిలి చిత్రనటుడిగా పాప్యులర్ అవడం జరిగింది రంగనాథ్ విషయంలో. టెన్నిస్ ఆటకు రైల్వేలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం అది. ఒక పాత్ర నటించేందుకు ఇంటిదగ్గర ప్రత్యేకంగా రిహార్సల్స్ వేసుకోకుండా, వీలైనంతవరకూ నిజజీవితంలో రకరకాల వ్యక్తులకు పరిశీలిస్తూ, నటుడిగా తను చేయవలసిన కృషికి ఆ పరిశీలన ద్వారాబలం పొందుతున్నానన్నాడీ నటుడు. "నటుడిగా ఎంతో చేయాలి. చేయాలన్న తపన ఉంది. ఉత్సాహం ఉంది. కృషి చేస్తాను. ఆయా అవకాశాలకోసం ఎదురు చూస్తాను. ఆపైన దైవానుగ్రహం ఎప్పుడూ కోరుకొంటాను" నటుడిగా మీ ఫ్యూచర్ ఎలా ఊహించుకొంటున్నారన్న ప్రశ్నకు రంగనాథ్ సమాధానం ఇది. రంగనాథ్ ఇచ్చిన సమాధానానికి మా రెస్పాన్స్ 'గుడ్‌లక్' అని చెప్పడం.

జ్యోతి

కొత్త పుస్తకాలు

భ్రమర

(రచన: షీలాశివరామ్, నవోదయా పబ్లిషర్స్, విజయవాడ 520 002 వెల: రు. 5.50)

ఉత్కంఠ కలిగిస్తూ కథనడపడం నవలారచనలో ఓ ముఖ్యభాగం. సందర్భం లేకుండా 'సస్పెన్స్' చొప్పించడంగాక, పాఠకుడు నమ్మవలసిన విధంగా సంఘటనలను మలచగలగాలి. భ్రమర నవలలో కథానాయికి భ్రమరకథ 'సాఫీ'గా చెప్పుతూ హఠాత్తుగా ఓ 'ముడి' వేసింది రచయిత్రి.

దిక్కులేని భ్రమరను భ్రమర పని చేస్తున్న ఇంటి యజమాని రాణీ అమ్మగారు ఆశ్చర్యకరంగా ఒక గౌరవప్రదమైన అతిథిగా చూడటం ప్రారంభిస్తుంది. పట్టణంనుంచి వచ్చి రాణీ అమ్మగారి కూతురు విశాలాక్షమ్మ భ్రమరను క్రింద నడవనివ్వనంతగా ఆదరిస్తుంది. కథలోని ఇతర పాత్రలతోపాటు, పాఠకులకూ ఎదురైన ఈ రహస్యపు 'ముడి'ని మృదువుగా సులభంగా విప్పుకుంటూ రచయిత్రి నవల నడిపిన తీరు ప్రశంసనీయం. భ్రమర చక్కని చిన్న నవల.

ప్రేమకు ఊహించరానంత ఆదర్శపు విలువలనిచ్చి ప్రేమఫలించని ఇద్దరు ఆదర్శ ప్రేమికుల కథ గలిగి, కొంత అసహజమనిపించినా, అందంగా చెప్పిన మరో నవలిక 'నిరీక్షణ'కూడా ఈ పుస్తకంలో ఉంది.

జ్యోతి

సీతకథ

(రచన: అంగర వెంకట కృష్ణార
నవోదయా పబ్లిషర్స్, విజయవా
వెల: రు. 4.50)

'తాసీల్దారు'గా పనిచేసినా న్యాయ
నుడయిన పాపానికి బదిలీ శిక్షను తర
అనుభవిస్తూ హఠాత్తుగా మంచం
చితికి పోతున్న సంసారాన్ని చూస్తూ
హాయంగా కన్నీరు పెట్టుకొంటున్న
తండ్రికి పెద్దకూతుకు సీత.

'బెదిరి మీదికొస్తూన్న వాడికొవ
ఎద్దు'లాంటి సంసార భారాన్ని
జడిసి పారిపోక నిలబడి పోరాటం స
చిన సీతకధే యీ 'సీతకథ' నవల.
హస్తుడయిన రచయిత చేతిలో, ఊహ
తేల్చివేసే ప్రపంచంలోనికి గాక, స
త్వానికి దూరంగా జరుగక, సాఫీగా న
నవల ఇది.

ప్రచురణకర్తలు నవలగురించి చె
క్రింది మాటలతో ఈ సమీక్షక
పూర్తిగా ఏకీభవిస్తున్నాడు.

" 'సీత' అనే మాట ఆంధ్రదేశం
మధ్యతరగతి కుటుంబంలో పుట్టి బ్ర
తెరువు పేర, మానావమానాల
కుటుంబభారం తమ భుజాలపై
ఆడబడుచులందరికీ 'సింబల్'. ఇం
కుళ్ళు విలనీ, ప్రేమ 'హనీ' బంగ
జోరు ఏమీ లేవు. ఉన్నదేదో అది జీ
మాత్రమే."

బాగున్న ఈ నవలలో బాగోనిది
కాని బోధపడని ఓ వాక్యం ఈ సమీ

కనిపించింది.

'అలాగే వస్తానమ్మా, సీతమ్మా, నాకు
లా పనుంది. ఈ పనివాళ్ళు కన్ను
పైతే కిస్కా ఇస్తారు. వస్తా....'
ుంటుంది తరిణమ్మ పేరుగల ఓ పాత్ర
చోట. వెంటనే రచయిత ఇచ్చిన వివ
ంలో "తరిణమ్మ పుట్టింటారు బరం
ం. అందుచేత ఆవిడ 'నన్ను' అనవల
దగ్గర 'నాకు' అంటుంది" అనివుంది.
క్రింది వాక్యంలో ఇచ్చిన వివరణకు
సరమయిన 'నన్ను' 'నాకు' పదాల
హజప్రయోగంగా ఏదీ పై వాక్యంలో
ుంచలేదు. —'భవాని'

లలకు పుస్తకం

ారతదేశంలో హాకీ'

మన జాతీయ క్రీడ హాకీ. అయినా
దేశంలో క్రికెట్ చేసుకున్న 'అదృ
హాకీ చేసుకోలేక పోయింది. పత్రి
రేడియో, ఈ రోజున టెలివిజన్
ట్‌కి ఎంతో ప్రచారం ఇస్తున్నాయి.
సంవత్సరం కౌలాలంపూర్‌లో
డవ వరల్డ్ కప్ పోటీ భారతదేశం
న తర్వాత హాకీకిగూడా చెప్పుకోదగ్గ
ారం లభించడం ప్రారంభమయింది.
హాకీ చరిత్ర, హాకీలో భారతదేశం
ంచిన విజయాలు అందరూ తెలుసుకో
సిన అవసరం వుంది. ఇందుకు సంబం
ిన గ్రంథం చక్కగా చదువుకోదగ్గది
న్నటిదాకా వెలువడలేదు. 1972లో
ందు సన్యాల్ వ్రాసిన 'హాకీ ఇన్
డియా'ను నేషనల్ బుక్‌ట్రస్ట్‌వారు
ా బాల పుస్తకాలయం కొరకు
రించారు.

ఈ పుస్తకాన్ని మూడు సంవత్సరాల
ృత తెలుగులో వెలువరించారు. అనువాదకుడు శ్రీ జి.వి. కృష్ణారావు.

హాకీ పుట్టుపూర్వోత్తరాలు, ప్రపంచ క్రీడగా హాకీ, భారతదేశంలో హాకీ, ఒలంపిక్ క్రీడలలో హాకీ, అంతర్జాతీయ పోటీలు, దేశస్థాయి టోర్నమెంట్లు ఈ గ్రంథంలో వివిధ ప్రకరణాలు. హాకీ పరిణామ దశ, హాకీలో భారతదేశపు పురోగమనం, హాకీలో వివిధ దేశాల స్థాయి తెలుసుకోడానికి ఈ గ్రంథం చక్కగా ఉపకరిస్తుంది.

సరళంగా సాగిన అనువాదంలో చిన్న చిన్న తప్పులు లేకపోలేదు. 'స్టిక్'ని అనవసరంగా 'కర్ర' అని అనువదించారు. 'ఇంత పెద్ద స్కోర్'కి బదులు 'ఇంతపెద్ద గోలులు' అన్నారు. 'రెండు జట్లు'కి బదులు 'ఇరు వాగులు' అని ఉపయోగించారు. 'గోల్ ఏవరేజి'ని 'గోల్ సరాసరి' అంటే బాగుండేది. కాని 'గోల్ సగటు' అన్నారు అనువాదకుడు. 'భారతాధిక్యానికి రెండవసారి వ్యాహతి కలగింది' వంటి వాక్యాలు పిల్లలు అర్థం చేసుకోలేరు.

ఈ సంవత్సరం మాంట్రియల్‌లో ఒలంపిక్ పోటీలు జరగబోతున్నాయి. భారతదేశం హాకీలో విజయం సాధించాలని అందరూ కోరుకుంటున్నారు. ఒలంపిక్ సంవత్సరంలో మన జాతీయ క్రీడ గురించి తెలుసుకోడానికి అందరూ ఈ పుస్తకం చదవాలి.

భారతదేశంలో హాకీ: రచన—శరదిందు సన్యాల్. అనువాదం—జి.వి. కృష్ణారావు. ప్రచురణ — నేషనల్ బుక్ ట్రస్ట్. పంపిణీదారులు—ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్సు, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాదు. వెల—రూ. 1-50. —ప్రసాద్



కొత్తగా మెరుగు పర్చబడిన డెట్ బిళ్ళ, బజార్లో దొరికే
డిటర్జెంట్ ఉతికే బిళ్ళల కంటే ఎంతో మేలైనది.

మురికిని వదిల్చే శక్తికీ, నురుగు నివ్వడంలోనూ సువాసనలు
చిందించడంలోనూ దీనికి మరేదీ సాటికా లేదు.

వాడి చూడండి! తేడా ఏమిటో మీరే తెలుసుకోండి!
నిజమే, సుప్రీమ్ డెట్ బిళ్ళే
'తళతళలాడే' తెలుపు యిచ్చేది!

దివ్యమైన తెలుపు,
డెట్ యొక్క తెలుపు

Sh 1o DM 7A/76 Tel

ఉత్తరాలు

జ్యోతి పుస్తకము నేను చదవడం ఇదే మొదటిసారి. నన్ను ఎంతో ఆకర్షించింది. ఇందులో కధలు, కార్టూన్లు చాలా బాగున్నవి. ముఖ్యంగా నవలానుబంధం చిన్న పుస్తకం ఎంతో ఆకర్షణీయంగా చక్కగా వున్నది.

—యస్. జోగారావు, బూర్గంపహాడ్.

ఈ నెల నవలానుబంధంలో 'యలమంచిలి ఝాన్సీలక్ష్మి' గారి కలం నుంచి విరచితమైన 'ప్రియబాంధవి' (నవల) మొదటి నుండి, చివరి వరకు ఆసక్తి దాయకంగా చదివాను. సుమధురమైన సంభాషణలతో, చక్కని శైలితో అపూర్వంగా సాగిందీ నవల చివరి వరకు. ఇక కధల విషయానికి వస్తే మీరు ప్రచురించే ప్రతీ కధలో వైవిధ్యముంటుంది. అందుకే జ్యోతంటే నాకెంతో ఇష్టం.

—వి. జె. స్వామి, జగదల్‌పూర్.

"దొంగల్నట్టుకోడం" కధ చిక్కని హాస్యాన్ని చిందించింది. తురగా జానకీ రాణిగారి "వానరాత్రి" కవిత పదముల ప్రవాహశింపులో హొయలు పోవుచు సాహితీతైర్థికుల నెల్లరిని అలరించినది. కోడూరి కౌసల్యాదేవిగారి "సత్యం శివం సుందరం" సీరియల్, ఊహించని మలుపులతో ఉర్రూతలూగిస్తూ న

—వి. మార్క్ రిజరెక్టర్, కాకినాడ.

జూన్ నెల జ్యోతిలో ఝాన్సీలక్ష్మి గారి నవల "ప్రియబాంధవి" చదువుతున్నంతసేపూ, చాలా బాధగా ఫీలయ్యాను. ఒక సమస్య లేకుండా సమన్వయం కుదరని సంభాషణలతో, అసహజ సంఘటనలతో అవాస్తవికంగా వట్టి ఊహాకల్పితమైన ఇలాటి నవలను మీరెలా ప్రచురణకు స్వీకరించారో అర్ధంకాకుండా ఉంది. కేవలం ఆ పరిధి నుండే వచ్చే నవలలుకాక, ఈనాటి సామాజిక పరిస్థితులను వివరించేదిగాను, సమాజానికి కాస్తయినా ఉపయోగపడేదిగా ఉండే నవలలను స్వీకరించమని నా మనవి.

—మంజు, హైదరాబాద్.

శశిధర్‌గారి"ఓ సీటుకథ" (మినీ) కథ ఈ సంచికకు హైలైట్. నవలానుబంధం 'ప్రియబాంధవి'అట్టవెనుక పేజీలో 'జడ్జి' గారి మేనల్లుడు 'వేణుగోపాల్'ను పరిచయంచేస్తూ,అతన్ని 'కృష్ణగా' మార్చేశారేమిటి???

—ఓ.ఎస్.ఎస్. ప్రసాద్, విజయవాడ.

(జడ్జిగారి మేనల్లుడి పేరు పొరపాటున కృష్ణగా రాయబడింది నవలా పరిచయ వాక్యాలలో. ఆ పొరపాటుకు చింతిస్తున్నాము. మనలో మాటగా ఓ చిన్న సమర్ధన వేణుగోపాలుడు కృష్ణుడేగా మరి!

—ఎడిటర్)

Edited and Published by V. Leelavathy Raghavaiah 40/1, Moosasait Street, Madras-600 017 and Printed D. Hanumantha Rao, at Kranti Press, 12, Francis Joseph Street, Madras-600 001.



శ్రీలక్ష్మీ ప్రొడక్షన్స్
రాజువెడలె
ఈస్ట్మన్ కలర్